

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
రాయలసీమ
వ్యాయామ కళాశాల
22-28, ఆగస్టు, '
రూ. 2-50

ఫారెక్స్®
మొట్టమొదటి ఎంపిక!



ఎందుకంటే క్రొత్త మేలుపర్చబడిన ఫారెక్స్® మొదటు మొదటు ఘన ఆహారాలకు మారే పాపాయికి సహాయకరంగా అత్యావశ్యక పదార్థాల సమ్మేళనం.

ప్రొటీన్లు మరియు క్రొవ్వు పదార్థాల సరియైన కలయిక.

ఫారెక్స్. పాపాయి బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికై ప్రొటీన్లతో సమృద్ధమైనది. పాపాయి యొక్క సున్నిత జీర్ణశక్తికి అనువుగా సరియైన పాళ్లలో క్రొవ్వు పదార్థంతో ప్రత్యేకంగా రూపొందించబడినది.


పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచడానికి తగినంత ఐరన్.

నాల్గవ నెలప్పటికి పాపాయి యొక్క ఐరన్ నిల్వ తరిగిపోతుంది. పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచి రోగాలను ఎదుర్కొడానికి సహాయకరంగా తగినంత ఐరన్ కల్గినది ఫారెక్స్.

కాల్షియం-ఫాస్ఫరస్‌ల ఆదర్శవంతమైన నిష్పత్తి.

దిన-దినమూ, పాపాయి పళ్లు, ఎముకలు బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికి, ప్రత్యేకంగా రూపొందించబడిన ఫారెక్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్‌లు ఆదర్శవంతమైన 2:1 నిష్పత్తిలో కలవు.


మరి మీరు పాపాయికి పెట్టే ప్రతి చెంచాడు పోషణ తత్వ-యుక్త ఫారెక్స్ మరింత రుచికరం. కలపడానికి మరింత సులభం.



పాలు చేర్చ అవసరం లేదు. కేవలం నీటితో కలిపి పట్టండి.

క్రొత్త మేలు పర్చబడిన
ఫారెక్స్®

CLARION/B/GX/13/244 TEL



ఉదయం
గ్రంథాలయం పథకంలో

శ్రీవారు ఆఫీసుకు వెళ్ళినా
పిల్లలు స్కూలుకి వెళ్ళినా
ఇదివరకయితే మీకు పరమ బోరు
కాలం మరీ నత్తనడక నడిచేది—
'ఉదయం వీక్లీ' దానితో బాటు బోనస్‌గా
ఓ నవల...సంవత్సరం అయ్యేసరికి
ఇంట్లోనే మీకో స్వంత గ్రంథాలయం తయారు!
ఇంక తీరుబడే ఉండదు మీకు.
పైగా పుస్తకాల కోసం ప్రక్కింటి సీతమ్మగారినీ—
ఎదురింటి రాధనీ బ్రతిమాలక్కర్లేదు కూడా.

వినాయక చవితి సంచికతో ప్రారంభం

ఉదయం వీక్లీ

మీరు చెల్లించే వెలకన్నా పొందే విలువ మిన్న!

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

5-11 సెప్టెంబర్,1986 సంచిక

వినాయక చవితి

ప్రత్యేక సంచిక!

ప్రఖ్యాత రచయిత్రి

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

పూర్తి నవలిక

వెర్రి తల్లి - కడుపు తీపి

★

సుప్రసిద్ధ రచయితల కథలు

★

ప్రత్యేక సినిమా వ్యాసాలు, శీర్షికలు

★

ప్రత్యేక కార్టూన్‌లు, వ్యాసాలు, గేయాలు

★

బొమ్మల సీరియల్

సీక్రెట్ ఏజంట్ విక్రమ్

మరో కొత్త సాహసగాథ

★

మామూలు శీర్షికలన్నిటితో ఎక్కువ పేజీలతో ఎంతో ఆకర్షణీయంగా వెలువడుతుంది!

వెంటనే మీ కాపీకోసం ఏజంట్‌ని సంప్రదించండి

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

22-28 ఆగస్టు, 1986

శ్రీ అక్షయ నామ సం శ్రావణ బ తదియ

సంపుటము 78 : సంచిక 50

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు 2-50
పోస్టులో 6నెలల చందా	రు 71 50
పోస్టులో 12నెలల చందా	రు 143 00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

నటి "సుమలత"

(ఫోటో ఎ రవిచంద్ర)

ముఖచిత్రం

సరికొత్త 'టైటిల్'తో అందంగా వచ్చేసిన "ఆంధ్ర సచిత్ర వార"పత్రిక చాలా బాగుంది.

జూలూరు మల్లికార్జునరావు,
పద్మ, జయప్రద,
మైలవరం

★ ★ ★

18-24.7 86 ఈ వారం ముఖచిత్రం గెటప్ నిండుగా ఉండి ఆకర్షణీయంగా ఉంది ...

కంచుమర్తి వెంకటేశ్వరరావు,
కమలాపురం

సీరియల్స్

జీవితం చేజారిందా సరియల్ చాల ఇంటరెస్టింగ్‌గా ఉంటున్నది. రావినూతల సువర్ణాకన్నన్ గారి కరిగిన శిల మొదట్లోనే మమ్మల్ని ఆకట్టుకుంది. మరల పత్రిక ఎప్పుడు వస్తుందా అని స్వాతి వానకు ముత్యపు చిప్పవలె ఎదురు చూస్తున్నాము.

కస్తూరి అలివేలు మంగా పద్మావతి,
చిట్టివలస

★ ★ ★

4-10 జూలై '86 'చిరంజీవి' ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగున్నది. క్రొత్తగా వచ్చిన "కరిగిన శిల సరియల్ చాలా బాగున్నది.

సుతారం వీరాంజనేయులు, ఒంగోలు

★ ★ ★

హృదయాన్ని ద్రవింప జేసే సన్నివేశాలతో అద్భుతాసక్తిని కల్పించే రావి నూతల సువర్ణాకన్నన్ గారి "కరిగిన శిల" సరియల్ ఒక కమనీయ కావ్యంలా ఉంది. రచయిత్రికి అభినందనాలు.

ఆకెళ్ళ సుబ్బారావు, కందికుప్ప

★ ★ ★

మా అభిమాన 'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో మీరు ప్రచురించుచున్న సీరియల్ "జీవితం చేజారిందా" చాల రసవత్తరంగా వుంది. సీత పరిస్థితి చాల దయనీయంగా వుంది. ప్రభాకర్ అహంభావం సీత సున్నిత



మనస్తత్వం వీటి మధ్య జరిగే ఘర్షణను బాగా చిత్రిస్తున్నారు. యింత - మంచి సీరియల్ అందిస్తున్న "కాకాని కమల" గారికి మా ధన్యవాదాలు.

సరోజ, "అండ్ సిస్టర్స్", "అమ్మపాలె"

★ ★ ★

"జీవితం చేజారిందా?" సిరియల్ రచనా శైలి, హావభావాల కథనం అపూర్వంగా ఉంది. సర్పయాగం సిరియల్ స్వీట్‌గా నీట్‌గా ఉండి అనిర్వచనీయంగా ఉంది.

ఎమ్ త్రివేణి, స్వప్నసుధ,
కాచిగూడ

కథలు

నటి జయచిత్ర ముఖచిత్రంతో వెలువడిన 18-24, జూలై ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా వుంది

భార్యాభర్తల మధ్య అందమయిన అనుభూతుల్ని జీవితాంతం పదిలపరుచుకోవాలి. కాని, తన భర్త నూర్పుం ప్రవర్తనతో విసిగిపోయిన విమల, అతని పట్ల తాను తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం."విసర్జనం" కథలో రచయిత పాలడుగు వెంకటేశ్వరరావు చక్కగా వివరించారు

జిట్టా రమణమోహన్, కడప

కథ – వ్యాసం

11–17 జూలై 86 సంచికలోని 'డా. ముక్తేవిభారతి' గారి "మరో బానిస కథ బావుంది. ఈ కథ ఎందరి జీవితాలనో అద్దంలో చూపెట్టింది కామిశెట్టి శ్రీనివాసులు గారి 'బంగారు శిఖరాలు' వ్యాసం మాకు తెలియని ఎన్నో విషయాలను తెలియ జేసింది. ఈ వ్యాసాన్ని రచించిన శ్రీనివాసులు గార్కి, ప్రచురించిన మీకు నా కృతజ్ఞతలు.

కొండమూరి శ్యామ, గుత్తెనదివి

న్యూఢిల్లీ లేఖ


మీ వారపత్రిక అంటే నాకు ఎంతో ఇష్టం. మీ సంచికకు మాయని మచ్చ లాంటిది దుబాషి గారి న్యూఢిల్లీ లేఖ దుబాషి అనడం కంటే దుర్భాషి అనడం సమంజసము. ఆయన రాతలు చాలా వరకు చెత్త. బుట్టలలోకి పోతాయి. ప్రపంచ చరిత్రలో, శాశ్వత స్థానము సంపాదించుకుని అన్ని దేశాధి నేతల చేత గౌరవింప బడి, ప్రపంచ చరిత్రలో ఉత్తమోత్తమ పురుషుడు, దేశభక్తుడు, మేధావి, జాతి పితకు అత్యంత ఆప్తుడు, ప్రజానీకానికి ఆరాధ్య దైవము. బహుముఖ గ్రంధకర్త, నవ భారత నిర్మాత అయిన శ్రీ జవహర్‌లాల్‌ను గురించి ఆయన వ్రాసిన వ్రాతలు ఆయన సంకుచితత్వాన్ని తెలియ జేస్తున్నవి. మాలో విద్యావంతులలో ఆ శీర్షిక చదివిన వెంటనే వెగటు, బాధ, రచయిత యొక్క కుసంస్కారము, మీ యొక్క విచక్షణా రాహిత్యము వెల్లడైనవి. నెహ్రూను గురించి వేల కొద్ది రచనలు అన్ని భాషలలోనూ ఉన్నవి. దేశ దేశాలలో నెహ్రూ స్మారక చిహ్నాలు, ఉద్గ్రంధాలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. న్యూఢిల్లీ లేఖ మరో వ్యక్తి చేత రాయించండి లేక పోతే ఒక ఉద్యమం ప్రారంభిస్తాము

ఎ. రామారావు, కాకినాడ

హైదరాబాద్ నోట్‌బుక్

ఈవారం (11–17 జూలై) సంచికలో 'హైదరాబాద్ నోట్‌బుక్' శీర్షికలో నవోదయ పాఠశాలల గురించి శ్రీ తిరుమల రామచంద్ర వ్రాసిన విషయాలు ఎంతో ఆలోచింప తగినవిగా వున్నాయి. నవోదయ పాఠశాలలు దేశంలో సమైక్యతను పోగొట్టి, అనైక్య భావాన్ని ఎలా పెంపు చేయగలవో చక్కగా వివరించారు ఈ వ్యాసంలో. మన వాళ్ళు అన్ని విషయాలకంటే 'జాతీయ సమైక్యత'కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతూనే 'భాష' పేరుతో చీలికలు తీసుకు రావడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. విద్యా విధానం మన దేశసమైక్యతకు, పటిష్టతకు పునాదులు వేసేదిగా వుండాలికాని మనలో చీలికలు తెచ్చేవిగా వుండటం హర్షణీయం కాదు. మనమంతా భారతీయులం అనే పవిత్ర భావానికి "భాష" ఎన్నడూ అడ్డుగోడగా నిలవరాదు. హిందీ, ఇంగ్లీషులతో పాటు ప్రాంతీయ భాషలకు కూడా సముచిత స్థానం కలిగించటం ఎంతైనా అవసరం.

–పక్కలంక రామారావు, మానేపల్లి □



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుభాషి

భయమే ఒప్పందాలకి మూలకారణం!

అకాలీలతో ఒప్పందంపై సంతకాలు చేసి రాజీవ్ ప్రభుత్వం దాదాపుగా పంజాబ్‌ని వదులుకున్నది. ఇప్పుడు అది మళ్లీ అలాంటి ఒప్పందాన్నే మిజోరంకి చెందిన తిరుగుబాటు నాయకుడు లాల్‌డెంగాతో కుదుర్చుకోటంతో దేశంలోని మరొక భాగాన్ని వారికి రాసి ఇచ్చినట్లే అయింది. ఏ రకంగా చూసినా అది సరైన ఒప్పందం కాదు. కాని సమయంలో, కాని వ్యక్తితో జరిగిన సరైనది కాని ఒప్పందం అది. పంజాబ్ ఒప్పందం వల్ల కలిగిన దుష్పరిణామాల కన్నా దీనివల్ల ఏర్పడే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.

ఆ ఒప్పందాన్ని పరిశీలిద్దాము. అది ఒక రాజకీయ పక్షంతో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం. లాల్‌డెంగా అలా అనుకోకపోయినా మిజోరం భారతదేశంలో ఒక భాగమే. మిజోరంలో కూడా భారత ప్రభుత్వమే ఉన్నది. అలాగే భారత ప్రధానే మిజోరంకి కూడా ప్రధానమంత్రి. ఒక ప్రభుత్వం ఎప్పుడైనా ఇతర ప్రభుత్వాలతో ఒప్పందాలని చేసుకుంటుంది. అంతే కానీ రాజకీయ పక్షాలతో, అవి దేశంలోని కొన్ని భాగాలని సైనికంగా అదుపు చేస్తున్నప్పుడు తప్ప, ఒప్పందాలని కుదుర్చుకోదు. లాల్‌డెంగాతో ఒప్పందం కుదుర్చుకోవటం వల్ల మిజోరం ఆయన స్వాధీనంలో ఉన్నట్లు రాజీవ్ ప్రభుత్వం అంగీకరించినట్లే అవుతుంది.

ఆ ఒప్పందం విషయం అది. మనం ఇక దానిని ఎటువంటి వ్యక్తితో కుదుర్చుకోవటం జరిగిందో చూద్దాం. లాల్‌డెంగా భారతీయుడు కాదు. ఎందుకంటే ఆయన తమ పాస్‌పోర్ట్‌ని చాలా కాలం కిందటే వదులుకున్నాడు. భారత పౌరసత్వాన్ని ఆయన ఇంకా తిరిగి పొందలేదు. ఆ ఒప్పందం ఒక విదేశీయునితో జరిగినటువంటిది. అది మరి చెడ్డది. ఈ విదేశీయుడు గత 20 ఏళ్ళుగా భారతదేశం మీద ఒక యుద్ధం లాంటిది చేస్తూనే ఉన్నాడు. అందుకు మనతో ఒకప్పుడు యుద్ధానికి దిగిన చైనా వంటి దేశాలు సహాయం చేస్తున్నాయి. అంటే దాని అర్థం మిజోరంని తన అధీనంలోకి తెచ్చుకోవటంలో లాల్‌డెంగా విజయాన్ని సాధించినట్లు కాదు. అతని చేతి కింద రెండు లేక మూడు వేల మంది ఉండి ఉండవచ్చు. కానీ ఏ కారణం చేతనో మన సైన్యం వాళ్లని అణచలేకపోతున్నది. ఇప్పుడు రాజీవ్ ప్రభుత్వం చెయ్యమన్న చోటల్లా సంతకం చేసింది.

లాల్‌డెంగా తీవ్రవాది కన్నా తక్కువేమీ కాదు. పంజాబ్‌లో అమాయకులని చంపుతున్న తీవ్రవాదుల కంటే ఆయనేమీ తీసిపోలేదు. పంజాబ్‌లో తీవ్రవాదులు చేస్తున్నదే ఈయన ఎప్పటి నుంచో చేస్తున్నాడు. విదేశాల నుంచి ఆయుధాలని సంపాదించాడు, తన మూకల కోసం డబ్బు పోగు చేసాడు. మన పోలీసులని, సైనికులని చంపాడు. మిజోరంలో స్థిరపడిన వందలాది భారతీయులని ఊచకోత కోసాడు. గత 20 ఏళ్ళుగా అన్ని రకాలైన దారుణాలనీ చేయిస్తున్నాడు. దానికి బహుమతిగా ఆయనకి ఇప్పుడు ఒక ఒప్పందం లభించింది. ఆ ఒప్పందంలో ప్రభుత్వం పెట్టుమన్న చోటల్లా సంతకం పెట్టి ఆయన అనుచరులకి పునరావాసాన్ని కల్పించటంతో సహా ఆయన ప్రతి కోరికనీ అంగీకరించింది. అంటే ఆయన పార్టీ ఆమోదం, అనుమతి లేకుండా కేంద్ర ప్రభుత్వం మిజోరంలో ఏమీ చెయ్యదన్న హామీ ఇచ్చింది. సూక్ష్మంగా చెప్పాలంటే పంజాబ్‌లో తీవ్రవాదులు కోరుతున్నది కూడా అదే. మిజోరం ఒప్పందం వెనుక ఉన్న అర్జున్‌సింగ్ కూడా వారి కోరికలని ఆమోదించటంలో వింత ఏమీ లేదు.

ఎందుకనేది ప్రశ్న. రాజీవ్, ఆయన బృందం దేశ సమగ్రతపై నిరంతరం జరుగుతున్న దాడులకి ఎందుకు భయపడుతున్నారు? ఆనంద్‌పూర్ తీర్మానం పేరెత్తే వాళ్లతో తమ పార్టీ ఎటువంటి సంప్రదింపులూ జరపదని రాజీవ్‌గాంధీ ఒకప్పుడు అన్నారు. కానీ సంవత్సరం తిరగకుండానే వాళ్ళు అడిగిన ప్రతి కోరికనీ అంగీకరిస్తూ వారితోనే ఒప్పందం చేసుకున్నారు. ఇప్పుడు ఆయన తీవ్రవాదులతో చర్చలు జరపబోమని అంటున్నారు. గతం అన్నది మార్గదర్శకం అయినట్లయితే ఈ మిజోరం ఒప్పందం మీద సిరా తడి ఆరకముందే ఆయన వారితో సంప్రదింపులు జరుపుతారు. వారితో మాత్రమే కాదు మన సరిహద్దులని నెమ్మది నెమ్మదిగా కబళిస్తూ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పుడూ తమకి చెందినదిగానే ఉన్నదనే చైనా వారితో, కాశ్మీర్‌పై పాకిస్తాన్‌తో కూడా సంప్రదింపులు జరుపుతారు. అంతేకాక మన భూభాగంపై ఏదో ఒక విధంగా తమకి హక్కు ఉన్నదనే ప్రతివారితోనూ ఆయన చర్చలు సాగిస్తారు. అన్నిటినీ మించి రాజీవ్‌గాంధీ కూడా ఒక నెహ్రూగారే కదా. ఆయన కూడా చైనా వారితో పోట్లాడే ధైర్యం లేక మన భూభాగంలో కొంత వారికి వదలి వేసారు.

పరిస్థితులని ఎదుర్కొని పోట్లాడటానికి రాజీవ్ బృందం నిరాకరించటం కంటే మరింత భయపెడుతున్న కారణం మరొకటి అయి ఉండవచ్చు. పంజాబ్‌లో లేక మిజోరంలో, ఇంకా చెప్పాలంటే కాశ్మీర్‌లో కూడా స్థానిక పార్టీలు, లేక వర్గాలతో పొత్తు పెట్టుకుంటే తప్ప తమకి భవిష్యత్తు లేదన్న నిర్ణయానికి వచ్చింది అధికార పార్టీ. అందుకే వాటితో ఒప్పందాలు చేసుకోటానికి అది సిద్ధంగా ఉన్నది. ఆ రాష్ట్రాలలో బలమైన పార్టీలు లేదా వర్గాలు తమ క్రింద ఉండే భాగస్వామిగా కాంగ్రెసుని అంగీకరిస్తే చాలు వాటితో ఒప్పందాలు చేసుకోటానికి తయారుగా ఉన్నది. తోక కుక్కని ఆడించినట్లు ఉన్నది ఇది. ఎన్నాళ్ళు ఉంటుందో తెలియదు కానీ హిందీ మాట్లాడే ప్రాంతాల్లో ఇంకా ఆ పార్టీ ఏలుబడిని సాగిస్తూ ఉన్నది కాబట్టి అక్కడ తప్ప మిగతా చోట్ల కాంగ్రెసు ఆశలు వదలుకున్నది. గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సాలలో తప్ప మిగిలిన చాలా చోట్ల కాంగ్రెసు ఓడిపోయింది. త్వరలోనే ఆ మూడు రాష్ట్రాలలో కూడా పరాజయాన్ని చవిచూడటానికి సిద్ధంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం లాగా గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సాలలో బలమైన స్థానిక పక్షం ఏదీ లేదు. అలా ఉండి ఉంటే ఎప్పుడో కాంగ్రెసు ఆ రాష్ట్రాలలో ఓడిపోయి ఉండేది. మహారాష్ట్రలో పవార్ ఉన్నా ఆయన పొరుగు వారితో గిల్లికజ్జాలు పెట్టుకోవటంలోనే ఆనందాన్ని పొందుతున్నారు కానీ ఢిల్లీ పీఠం జోలికి వెళ్లటం లేదు. గుజరాత్, ఒరిస్సాలలో సరైన నాయకత్వం లేక ప్రతిపక్షం డీలా పడిపోయింది. కానీ బరోడా, అహమ్మదాబాద్‌లలో మరికొన్ని అల్లర్లు, భువనేశ్వర్‌లో స్త్రీ సంబంధమైన వ్యవహారాలు ఇంకా కొన్ని జరిగితే పరిస్థితులు మరో రకంగా పరిణమిస్తాయి.

అందుకే ఈ ఒప్పందాలన్నీ ఆత్మరక్షణ చర్యల వంటివి. శత్రు భయం కలిగినప్పుడు సైన్యంలో దళాధిపతులు చేసినట్లే ఉన్నాయి రాజీవ్ బృందం చేస్తున్న పనులు. అందుకే వాళ్ల వెన్నులో చలిని కాచుకోటానికి అసహ్యకరమైన ఇలాంటి చిన్న చిన్న ఒప్పందాలపై సంతకాలు చెయ్యటానికి సిద్ధమవుతున్నారు. □

సీరియల్

కరిగినశిల

రాపినూతల సువర్ణకన్నన్



(గత సంచిక తరువాయి)

అది గోదావరి తీరాన వున్న ఒక పల్లెటూరు. సంవత్సరం పొడుగునా పచ్చగా, సస్యశ్యామలంగా వుండే ఆ వూరికి మధ్యగా గోదావరి పాయ ఒకటి ప్రవహిస్తూంటుంది.

ఎటు చూసినా కొబ్బరి, మామిడి తోటలు, పనస, జీడి మామిడి తోటలు ఏ కాలంలో అవి మోయలేనన్ని ఫలాలతో తలలూపుతూ.... ఆహ్వానిస్తూంటాయి.

ఆ వూళ్లో మకుటం లేని మహారాజు చక్రపాణిగారు. ఆయన వీధిలో నడుస్తూంటే చక్రవర్తి కోరి పాదయాత్ర చేస్తున్నట్టుగా వుండేది.

ఆ వూరి ప్రజలకి ఆయనో దేవుడు. కనుచూపు మేరలో వున్న తోటలు, పొలాలు అన్నీ ఆయనవే! వాటిన్నమ్ముకుని ఎన్నో కుటుంబాలు హాయిగా బతుకుతున్నాయి. ఒక్క మాటతో చెప్పాలంటే ఆ ప్రాంతాలకాయన ధర్మరాజు.

చాలా కాలం తర్వాత ఆయన తండ్రయ్యాడు. లేక లేక కలిగిన ఆ బిడ్డకి శ్రీనివాస చక్రవర్తి అని పేరు పెట్టుకుని 'శీను' అని పిల్చుకునే వారు.

శీను పుట్టిన మూడు సంవత్సరాలకి చక్రపాణిగారికి మరో కొడుకు కలిగాడు. అయితే.. దురదృష్టవశాత్తూ పురిటి దినాలు పూర్తి కాకుండానే ఆయన భార్య కన్ను మూసింది.

తెలిసీ తెలియని వయసులో తల్లిని కోల్పోయిన శీను తల్లి కోసం అల్లాడిపోయాడు.

సింహంలా వుండే చక్రపాణిగారు కృంగిపోయారు. కలకల్లాడుతుండే ఆ ఇల్లు శ్మశానంలా తయారైంది. పసివాడు... ఏడుస్తున్నా గమనించేవారు కాదు చక్రవర్తిగారు. మూడేళ్ళ శీను మాత్రం బాబుని ఓదార్చాలని ప్రయత్నించేవాడు. వంటావిడ రాజమ్మే వారిని తల్లిలా చూసుకునేది. అలాంటి సమయంలో ఓ రోజు హటాత్తుగా హార్ట్ టాక్‌తో కన్ను మూశారు చక్రపాణిగారు.

ఆ ఇంటి మీద మరో పిడుగు పడింది.

ఆ పసి వాళ్ళిద్దరూ మరి దిక్కులేనివారయ్యారు. వారి వుప్పు తిన్న విశ్వాసంతో రాజమ్మ మరింత జాగ్రత్తగా చూడసాగింది వాళ్ళిద్దర్నీ.

ఆ వూళ్లోనే వుండే రాజారావుగారు చక్రపాణిగారికి ప్రాణస్నేహితులు. స్నేహితుడు పోవడంతో పిల్లలిద్దరి వ్యవహారాలూ తనే నెత్తిన వేసుకున్నాడు.

పసి వాడికి 'కృష్ణ' అని పేరు పెట్టి "చిన్నా" అని ముద్దుగా పిల్చుకునేవారంతా.

కాల రథం ఇనుప చక్రాల కింద రోజులు, నెలలు, సంవత్సరాలు నలిగిపోతున్నాయి.

తమ్ముడికి తల్లిదండ్రులు లేని లోటు తెలియనంతగా పెంచాడు శీను.

శీను ఎమ్.ఎ. పాసయ్యాడు. కృష్ణ ఇంజనీరింగ్ చదువుతున్నాడు.

తనకన్నా మూడేళ్ళు మాత్రమే చిన్నవాడైనా, తమ్ముణ్ణి కొడుకులా చూసుకుంటూ అతని తోడిదే లోకం అన్నట్టుండే వాడు శీను.

ఆ ఏటితో చిన్నా చదువు అయిపోతుంది. శీను అంద చందాలు, ఆస్తిపాస్తులు, గుణ గణాలు తెలిసిన చాలా మంది అతనికి పిల్లనివ్వడానికి తహతహలాడారు. అయితే తమ్ముడి వివాహం స్థిరపరిచాక కానీ తన వివాహం మాట తలపెట్టనని అనడంతో నిరాశపడిపోయారు.

రాజారావుగారమ్మాయి స్వప్నని చిన్నాకి ఇవ్వాలని ఆయన వుద్దేశం. ఒకటి రెండుసార్లు శీను దగ్గర ఆ ప్రసక్తి తెచ్చాడు కూడా.

పసితనంలో ఆదుకున్న ఆయన కోరికని కాదనదల్చుకోలేదు శీను. చూచాయగా తమ్ముడితో చెప్పాడు. "ముందు చదువు పూర్తి కావాలి! తరవాత నీ పెళ్ళవాలి... ఆ తరవాత నా సంగతి" అంటూ గట్టిగా చెప్పేశాడు చిన్న.

కొంత కాలం గడిచిపోయింది.

చిన్నా చదువు పూర్తయింది.

ఆ రోజు శీను పొలంలోంచి వచ్చేసరికి పట్నం నించి చిన్న, చిన్నాతో పాటు అతని ఫ్రెండ్ రఘు వచ్చి వున్నారు.

రఘుని పరిచయం చేసి-

"అన్నయ్యా! రఘుకి తోటలూ అవీ అంటే చాలా ఇష్టం... మన తోటలు చూపిద్దామని తీసుకొచ్చాను" అన్నాడు చిన్నా వుత్సాహంగా.

శీను చాలా సంతోషించాడు. ఏ ఏ తోటలు చూపించాలో చెప్పి... కనీసం ఓ పది రోజులైనా వుండాలని కోరి లోపలికెళ్ళిపోయాడు.

"పిన్నీ, సుజాతా ఏరీ!" అన్నగారితో లోపలికొస్తూ అన్నాడు చిన్న.

"అలా కరణంగారింటికి పేరంటానికెళ్లారు... మీరు కాఫీ తాగుతూండండి. వచ్చేస్తారు" అన్నాడు శీను.

పినతల్లి జానకమ్మ, ఆమె కూతురు సుజాత ఏదో పొలాల పన్న మీద నాలుగు రోజుల క్రిందటే ఆ వూరొచ్చారు.

కాఫీలు తాగి అలా తోటలకేసి బయల్దేరారు స్నేహితులిద్దరూ.

* * * * *

"అన్నయ్యా! ఎవరో వచ్చారట?" ఛంగున గెంతుతూ వచ్చింది సుజాత.

జరిగిన కథ- 8: రమణ తను సరయు నుంచి దూరంగా పారిపోవాలనుకుంటున్నట్లు ఆమెతో చెప్పి వెళ్తాడు. తనని అవమానించిన రమణని తిరిగి అవమానించాలని అతని రాకకై ఎదురు చూస్తూ ఉంటుంది సరయు. రమణ రాత్రి వర్షంలో వస్తాడు. ఒకర్నొకరు ద్వేషించుకుంటూనే వాళ్ళిద్దరూ చేరువయ్యారు. రమణ సారీ చెప్పి వర్షంలోనే వెళ్ళి పోయాడు. ప్రభాకర్ మోహన్రావుతో కలిసి ఆడిన నాటకంతో శ్యామల సౌమ్యురాలిగా మారిపోయింది. రమణ దగ్గర నుంచి సరయుకి ఉత్తరం వచ్చింది.

''అవునమ్మా!... నిన్ను చూడ్డానికో పెళ్ళికొడుకొచ్చాడు'' నవ్వుతూ అన్నాడు శీను

సుజాత చంపలు ఎర్రబడ్డాయి.

''ఛీ! ఫో!'' అంటూలో పలికి పరిగెత్తింది.

''ఎవర్రా?'' కుతూహలంగా అడిగింది జానకమ్మ.

శీను చెప్పాడు.

జానకమ్మ భారంగా నిట్టూర్చి-

''ఏమిటో రా శీనూ! దీనికి తండ్రివైపు వాళ్ళు ఎందరున్నా మీ బాబాయి పోయాక అందరూ శత్రువుల్లా చూస్తున్నారు నేనా ఆడదాన్ని దాని పెళ్ళి అది ఏం చెయ్యగలను. ఆ భారం కూడా మీ మీద పెట్టడం ఇష్టం లేదు!... ఏమిటో నేను బతికుండగా దీని పెళ్ళి చెయ్యగలనో లేదో'' నిరసంగా అంది

''ఇదో పిన్నీ, సుజి గురించి నువ్వేం బెంగపడకు. దానికి మంచి మొగుణ్ని చూసే బాధ్యత నాది!''

జానకమ్మ కళ్ళు తళుక్కుమన్నాయి.

తిరిగి తిరిగి రాత్రి తొమ్మిది దాటుతూండగా వచ్చారు చిన్నా, రఘు.

పిన్నికి, సుజాతకి రఘుని పరిచయం చేశాడు చిన్న. రఘుకి సుజాత రూపం, ప్రవర్తన, మాట తీరు ఎంతగానో నచ్చాయి. అతని రూపు రేఖలు సుజాత కన్నె మనసును కలవరపెట్టింది.

చదువుకున్నవాడు, మంచివాడు, ముఖ్యంగా తమ కులం వాడూ అయిన రఘుని చూస్తుంటే జానకమ్మ మనసులో కూడా ఆశ అంకురించింది

పది రోజులు పది క్షణాల్లా గడిచిపోయ్యాయి. ఈ పది రోజుల్లోనూ రఘు అందరి మనసుల్లోనూ ఆత్మీయుడిగా నిల్చిపోయాడు.

ఈ కాలంలో రఘు, సుజాత మనసులు పూర్తిగా చదివేశాడు శీను. సమయం చూసి ఈ విషయాన్ని రఘు దగ్గర కదపాలి'' అనుకుంటుండగానే రఘు తండ్రి దగ్గర్నించి టెలిగ్రాం వచ్చింది అర్జెంట్‌గా రమ్మని

అతను వెళ్ళాక సుజాతని అతడు చేసుకునే విషయం మీద శీను తమ్ముడితోనూ, పిన్నితోనూ, సుజాతతోనూ మాట్లాడాడు.

తరవాత వీలు చూసుకుని రఘు తండ్రితో మాట్లాడతానన్నాడు శీను

*   *   *   *   *

కాలం వేగంగా పరుగులు తీస్తోంది.

అమాయకంగా, ఆత్మీయంగా కనిపించే పల్లెటూళ్ళు పట్నాలని మించిపోతున్నాయి

ముఖ్యంగా ఆ పల్లె మరీ మారిపోయింది.

ఇప్పుడక్కడ దొరకని వస్తువు లేదు. గుండు సూది దగ్గర్నించి ఫ్రిజ్ దాకా క్షణాల మీద తెచ్చుకోవచ్చు డబ్బు వుండాలేగాని!

వీధికో డాక్టరువెలిశాడు మెడికల్ షాప్స్ వున్నాయి. సినిమా హాల్సు వచ్చాయి

మునుపు ఎడ్ల బళ్ళు వుండే చోట ఇప్పుడు మారుతి కార్లున్నాయి. తోలు బొమ్మలు చూపించే మండపంలో రికార్డ్ డాన్సులు చూపిస్తున్నారు. శివాలయానికెదురుగా ఓ క్లబ్ వెలిసింది పళ్ళు బుట్టలు అమ్మే చోట సారాబుడ్లు చోటు చేసుకున్నాయి పూర్వం పునుగులమ్మే చోట ఓ పెద్ద హోటల్ ప్రత్యక్షమైంది.

ముఖ్యంగా జనంలో అసూయా, ద్వేషాలు విషక్రిముల్లా వ్యాపించిపోయాయి.

ఆలయ పూజార్లు నోరులేని ఆ దేవుళ్ళని ఆరుగంటలకే నిద్రపుచ్చేసి అదే ఆలయ మండపంలోనే చతుర్ముఖ పారాయణం చేస్తున్నా అడిగే నాథుడు లేడు.

పొకలదాకా తాగి అర్చన చేస్తూ పడిపోయిన ఆచార్లుగార్ని వూరడించి, జ్వర తీవ్రతతో పడిపోయాడని తలుపులు మూయించే ధర్మకర్తలు పెరిగిపోయారు.

అలాంటి సమాజంలో ఇమడనూలేక, సమాజాన్ని కాదని తొలగిపోనూ లేక కాలం గడుపుకొస్తున్నాడు శీను

అలాంటి సమయంలో అన్నదమ్ములిద్దరికి వుద్యోగాలొచ్చాయి పొలం, తోటలూ కౌలుకిచ్చేసి, ఇల్లు రాజారావుగారికి అప్పజెప్పి రాజమ్మగార్ని తీసుకుని ఉద్యోగపు వూరు వెళ్ళిపోయాడు శీను



కరిగిన శిల

తమ్ముడి వుద్యోగం చేసే వూరికి తరచూ వెళ్ళి చూసి వస్తూండేవాడు రఘు సుజాతల గురించి తనే మాట్లాడుతాననీ త్వరలో పెళ్ళి చేసేద్దామనీ వుత్తరాలు రాస్తూండేవాడు చిన్న కొన్నాళ్ళ తర్వాత తన ఆఫీసులోనే రఘుక్కూడా వుద్యోగం వచ్చిందని తమ్ముడు రాసినప్పుడు చాలా సంతోషించాడు శీను

కాలం గడుస్తున్నకొద్దీ ఆడపిల్లల తండ్రుల ఒత్తిడి ఎక్కువైపోయింది

ఇంక తామిద్దరూ పెళ్ళి చేసుకోవచ్చు అనుకున్నాడు శీను అయితే పెళ్ళి విషయం తమ్ముడితో మాట్లాడ్డానికి కుదరలేదు

కారణం ఇటీవల అతనికి ఆఫీసు పని వొత్తిడివల్ల తమ్ముడి దగ్గరికి వెళ్ళడం కుదరలేదు అతనూ రాలేదు వారానికో వుత్తరం మాత్రం రాస్తున్నాడు చిన్న

ఆరునెలలు గడిచిపోయాయి చిన్నని చూసి బెంగ అనిపించింది శీనుకి ఓసారి తమ్ముణ్ణి చూసినట్టూ వుంటుందనీ రాజారావుగారమ్మాయి సంగతి ఖాయం చేసినట్టూ వుంటుందని ఆఫీసుకి రెండు రోజులు శలవుపెట్టి తమ్ముడి దగ్గరికి బయల్దేరాడు

ముందుగా లెటర్ రాయడం మూలంగా చిన్న ఇంట్లోనే వున్నాడు

తమ్ముణ్ణి చూసిన శీను నిర్ఘాంతపోయాడు

తను వచ్చినందుకు చిన్నా మునుపటిలా ఆనందించడంలేదని గ్రహించాడతను

అదేవిట్రా చిన్నా? అలా అయిపోయావ్? ఒంట్లో బాగా లేదా? అన్నాడు ఆత్రుతగా దగ్గరికొస్తూ

ఏం లేదన్నయా రా! బలవంతంగా నవ్వాడు చిన్నా అయితే అతను నమ్మలేదు ఎన్నో రకాలుగా బుజ్జగించి అడిగాడు తమ్ముణ్ణి ఎంత లాలించి అడిగినా-

ఏంలేదు అన్నమాట తప్ప మరొకటి రాలేదు చిన్నా నోట్నుంచి

చిన్నా ఏదైనా ప్రేమలో పడ్డాడా? అనిపించింది శీనుకి మధ్యాహ్నం హోటల్లో భోంచేస్తున్నప్పుడు స్వప్న విషయం కదిపాడు

అతను ఆశించినట్టు తమ్ముడి మొహం వెలగలేదు పైగా మరింత వాడిపోయింది

నేను ఇప్పట్లో పెళ్ళి చేసుకోనన్నయ్యా! తలవంచుకుని అన్నాడు చిన్న

తృళ్ళిపడ్డాడు శీను

అదేవిటి స్వప్నంటే నీకు ఇష్టంలేదా? అన్నాడు ఆశ్చర్యంగా

ఇష్టలేదని కాదు

మరి ఎవర్నయినా ప్రేమించావా? చెప్పరా చిన్నా, నీ ఆనందంకన్నా నాక్కావల్సిందేవుంది! నేను మెల్లగా రాజారావు అంకుల్కి నచ్చచెప్తాను అనునయంగా అన్నాడు శీను

చ! ఛ! అలాంటిదేం లేదు! కంగారుగా అన్నాడు చిన్నా

నిజమేనా? అనుమానంగా అన్నాడు శీను

నీ మీదొట్టు

అయితే ఏవిటి అభ్యంతరం?

ఎందుకో నాకు పెళ్ళిమీద ధ్యాస లేదు?

"భలేవాడివే అదంతా నేను చూసుకుంటానుగానీ నువ్వు రెడీగా వుండు " తేలిగ్గా అన్నాడు శీను

"అన్నయ్యా!" కంగారుగా అన్నాడు చిన్న

"ఇంకేం మాట్లాడద్దు!" గంభీరంగా అన్నాడు శీను

బారంగా నిట్టూర్చాడు చిన్నా

ఆ మర్నాడు శీను వెళ్తానంటే తల వూపి వూరుకున్న తమ్ముణ్ణి చూసి-

"వీడు ఎందుకో మారిపోయాడు " మరోసారి అనుకున్నాడు శీను

ఎప్పుడొచ్చినా తనని, పసివాడిలా "మరో రెండు రోజులుండన్నయ్యా" అని బతిమాలే తమ్ముడు మాట వరసక్కూడా వుండమనకపోవడంతో ఆలోచనలో పడిపోయాడు శీను

* * * * *

శీను పల్లెకి చేరుకునేసరికి దాదాపు దీపాలు పెడుతున్నారు అతన్ని చూసి చాలా మంది వచ్చారు కుశల ప్రశ్నలు వేస్తూ ఒకడు రాజారావుగారింటికెళ్ళి తాళాలు తెచ్చాడు!" మాకు పప్పన్నాలు ఎప్పుడు బాబూ పెట్టేది?" ఓ రైతు అడిగాడు చనువుగా

'త్వరలోనే!" చిన్నగా నవ్వాడు శీను అతను స్వప్న సంగతి మాట్లాడదామనే ఆ వూరొచ్చాడు

అందరూ వెళ్ళాక కాస్సేపు రెస్టు తీసుకుని రాజారావుగారింటికెళ్దామనుకున్నాడు అయితే మరో పది నిమిషాలకల్లా ఆయనే వచ్చేశాడు

"రండి మావయ్యా!" లేచి ఆహ్వానించాడు శీను

'కులాసానా?' అన్నాడాయన కూర్చుంటూ

ఆ! మీరెలా వున్నారు?' నవ్వుతూ అన్నాడు శీను ఆయన క్షణం మాట్లాడలేదు ఎందుకో కొత్తగా కనిపించాడు శీనుకాయన

కూతురి పెళ్ళి విషయం వింటే ఎంత హేపీగా ఫీలవుతాడో వూహించిన శీను "మావయ్యా! ఇంక మీదే ఆలస్యం!' అన్నాడు ఉత్సాహంగా

' దేన్ని గురించి శీనూ?' గంభీరంగా అన్నాడాయన శీను తెల్లబోయాడు అసలు ఆయనే అడుగుతాడనుకున్నాడతను

' అదే స్వప్న, చిన్నాల పెళ్ళి గురించి వాడి దగ్గరికెళ్ళొచ్చాను వాడికి నా ఇష్టమే తన ఇష్టం! గర్వంగా నవ్వాడు శీను అయితే అతనూహించినట్టు ఆనందంతో వుక్కిరిబిక్కిరి కాలేదు రాజారావుగారు మౌనంగా వుండిపోయాడు

ఆయన వైఖరికి మరి తెల్లబోయాడు శీను

"ఏవిటి మావయ్యా అలా వున్నారు?" అన్నాడు ఆందోళనగా

' నీకెలా చెప్పాలో అర్థం కావడం లేదు శీనూ! ఆయన గొంతు ఎందుకో వణికింది

చెప్పండి మావయ్యా! ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగాడు శీను

'స్వప్న పెళ్ళి ఇప్పుడు చెయ్యదల్చుకో లేదు శీనూ! గంభీరంగా అన్నాడాయన

కొయ్యబారిపోయాడు శీను

"మీరనేది '

అవును శీనూ! నువ్వు మరోలా అనుకోకు

మొన్నటి వరకు అన్నిసార్లు అడిగి శీను గొంతు తీక్షణంగా వుంది

నిజమే అడిగాను కాని

' ఊఁ! కాని ?

ఇప్పుడు నా నిర్ణయాన్ని మార్చుకున్నాను

నా అంతట నేనుగా అడిగానన్న చులకన భావమా? ఆవేశంగా అన్నాడు శీను

కాస్త ఆవేశాన్ని తగ్గించుకో శీనూ నేను ఆడపిల్ల తండ్రిని నా బిడ్డ సుఖపడాలని కోరుకోవడం తప్పా? ' అన్నాడాయన మెల్లగా

' అంటే స్వప్న మా ఇంటి కోడలైతే సుఖపడదని మీ వుద్దేశమా?" సీరియస్గా అన్నాడు శీను

"సుఖ పడంది మీ ఇంటి కోడలైతే కాదు

'మరి? '

"చిన్నా భార్య అయితే! '

మావయ్యా! '

అవును శీనూ! చిన్నాకి నా కూతుర్నిచ్చి చేస్తే దాని జీవితం చేజేతులా నాశనం చేసినవాణ్నవుతాను! బాధగా అన్నాడు రాజారావు

'మావయ్యా! కోపంగా లేచాడు శీను అతని ఎడకళ్ళు బిగుసుకున్నాయి కళ్ళు ఎర్రబడ్డాయి

"అవును శీనూ! నీకే ఓ కూతురుంటే చూస్తూ చూస్తూ ఓ తాగుబోతుకిచ్చి చేస్తావా?"

"తాగుబోతా! ఎవరు? ' కళ్ళు చిట్లించి అడిగాడు శీను

"ఇంకెవరు చిన్నానే?" జాలిగా చూశాడాయన

"మావయ్యా!" అరిచాడు శీను అతను. తనని అంటే సహిస్తాడేమోగాని తమ్ముడిని పల్లెత్తు మాటంటే సహించడు

"ఆవేశపడకు శీనూ! చిన్నా అంటే నాకూ అభిమానమే అతణ్ణి అల్లుడిగా చేసుకోవాలని ఎన్నో కలలు కన్నాను కాని "

కాని కాని ఇప్పుడేమైంది?" ఆవేశంగా అన్నాడు శీను

రాజారావు అతన్ని చల్లబరిచి కూర్చోబెట్టాడు

'శీనూ' నేను అబద్ధం చెప్పనని నీకు నమ్మకం వుందా? గంభీరంగా అన్నాడు రాజారావు

"ఉంది!" అన్నట్టు తలూపాడు శీను

"చిన్నా వట్టి తాగుబోతైపోయాడు!"

"మావయ్యా!" అతని గొంతు కంపించింది

"అవును శీనూ! ఎప్పుడూ మత్తులోనే వుంటున్నాట్ట ఆఫీసుక్కూడా వెళ్ళడం లేదట! నిన్ననే ఈ సంగతి నాకు తెలిసింది నీ దగ్గరికొచ్చి చెప్దామనుకుంటుండగానే దైవికంగా నువ్వొచ్చావ్! ఇప్పటికైనా మించిపోయింది లేదు నీ మాటంటే చిన్నాకి వేదం వెంటనే వెళ్ళి అతను పూర్తిగా వూబిలోకి దిగిపోకముందే రక్షించుకో పెళ్ళికేం తొందర బతికి బావుంటే మెల్లగా చేసుకోవచ్చు!" అనునయంగా అన్నారు రాజారావుగారు

కుప్ప కూలిపోయాడు శీను

అతనికి తను వెళ్ళినప్పుడు తమ్ముడి ప్రవర్తన గుర్తొచ్చింది

"సారీ మావయ్యా! నేను తొందరపడ్డాను అంటూ రాజారావుగారికి క్షమార్పణలు చెప్పుకున్నాడు శీను

"వెంటనే వెళ్ళు! వెళ్ళి చిన్నా సంగతి చూడు! అన్నారు రాజారావుగారు

* * * * *

శీను వెళ్ళేసరికి చిన్నా ఇంట్లో లేడు ఇంటి వారి పాపనడిగి తాళం చెవి తీసుకున్నాడు డూప్లికేట్ తాళం చెవి వాళ్ళ దగ్గరే వుంటుంది ఆలోచిస్తూ మెల్లగా లోపలకు అడుగు పెట్టాడు శీను

ఆ గది చూస్తూ నిశ్చేష్టుడైపోయాడు గదంతా సిగరెట్ పీకలతోనూ పాత పేపర్లతోనూ, దుమ్మూ ధూళీ నిండి చండాలంగా వుంది మంచం మీద పరుపు సగం కిందికి వేలాడుతోంది బెడ్‌షీట్ నల్లగా అలుగ్గుడ్డలా వుంది

నీట్‌నెస్ అంటే. పడి కొట్టుకునే చిన్నా గదేనా ఇది? సిగరెట్ పొగన్నా సిగరెట్ కాల్చే వాళ్ళన్నా అసహ్యించుకునే చిన్నా కాల్చినవేనా ఈ సిగరెట్లన్నీ?" అతనికి వెన్నులోంచి వణుకులాంటిది బయల్దేరింది అలా స్వాధీనం తప్పుతున్న అవయవాలతో నిస్త్రాణగా కూలబడిపోయాడు శీను

అలా ఎంతసేపున్నాడో చిన్నా వచ్చి తలుపు తట్టేదాకా అలాగే వుండిపోయాడు

చిన్నా వచ్చేసరికి పది గంటలు దాటిపోయింది

హటాత్తుగా గదిలో అన్నగార్ని చూసి బిత్తరపోయాడతను "నువ్వు నువ్వెప్పుడొచ్చావన్నయ్యా? ' అన్నాడు తడబడుతూ

నువ్విలా వెళ్ళగానే వచ్చాను " తమ్ముడి మొహంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు శీను

'వస్తున్నట్టు వుత్తరం రాయకపోయావా?' నవ్వుని బలవంతాన పెదవుల మీదికి తెచ్చుకుంటూ అన్నాడు చిన్న

"ఏం ముందు జాగ్రత్తలేమైనా తీసుకునేవాడివా? ' కఠినంగా అన్నాడు శీను

చిన్నా మాట్లాడలేదు నిల్చోలేనట్టు మంచం మీద కూలబడిపోయాడు

చిన్నా తూలి పోతున్నాడని, మాటలు ముద్దగా వస్తున్నాయని, కళ్ళు కాంతిని కోల్పోయాయనీ గమనించాడు శీను అయితే అతని దగ్గర ఎలాంటి లిక్కర్ వాసనా లేదు

తెచ్చి పెట్టుకున్న గాంభీర్యమంతా పోయి శరీరాన్ని అదుపులో వుంచుకోలేక దయనీయంగా చూస్తున్న తమ్ముణ్ణి చూస్తుంటే శీనుకి దుఃఖం ముంచుకొచ్చింది మెల్లగా లేచి అతని దగ్గరగా వస్తూ-

చిన్నా' అన్నాడు గద్గద స్వరంతో

చిన్నా ఓ సారి తలెత్తి అతనికేసి చూసి మళ్ళీ తల దించేసుకున్నాడు

నిమ్మపండు చాయతో ఒత్తయిన జుట్టుతో ఆజానుబాహువులా వుండి పదిమందినీ ఆకర్షించేలా వుండే చిన్నా పాలిపోయిన ముఖంతో, నిర్జీవమైన చూపులతో ఏదో తప్పు చేసినట్టు తల దించుకున్న అతన్ని పట్టుకుని-

చిన్నా' ఏమైందిరా నీకు? అన్నాడు శీను ఏడుపు గొంతుతో

ఏం లేదన్నయ్యా! '

ఎంత మొండి వాడివిరా చిన్నా! కళ్ళలో పెట్టుకుని చూసే నా దగ్గర కూడా విషయాలు దాస్తున్నావు! ఒకటి చెప్పు! ఈ తాగుడు ఎప్పట్నించి అలవాటయింది? బాధగా అడిగాడు శీను

చిన్నా మాట్లాడలేదు

చెప్పరా చిన్నా! నీ మౌనం చూస్తుంటే నాకేదో భయంగా వుందిరా! ' వణుకుతున్న గొంతుతో అన్నాడు సీను

నా మీద ఆశ వదులుకో అన్నయ్యా! హటాత్తుగా ఏడవసాగాడు చిన్న

' చిన్నా! బిగుసుకుపోయాడు శీను

అవునన్నయ్యా! నేనింక ఎక్కువ రోజులు బతకను! నా చావు వార్త వినగానే వచ్చి నన్ను ఇంత మట్టి చేసి వెళ్ళిపో! ' ఏడుస్తూనే అన్నాడు చిన్నా

చిన్నా! ' దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు శీను

చిన్నా గంభీరంగా అయిపోయాడు కళ్ళు తుడుచుకుని-


"ఏవిటన్నయ్యా! మాటకే అలా అయిపోయావ్! రేపు జరగబోయేదదే ఇప్పట్నించే కాస్త గుండె నిబ్బరం చేసుకో! వేదాంతిలా నవ్వాడు చిన్న

'చిన్నా! నీకేమైనా మతి పోయిందేవిట్రా' అమ్మా నాన్నలు పోయి అల్లాడుతున్న నిన్ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నది మట్టి చెయ్యడానికేనా అసల నా ఎదుట అంత దారుణమైన మాట ఎలా అనగలిగావురా?" శీను మొహం కంద గడ్డలాగ అయిపోయింది

'నిన్ను బాధ పెట్టాలని నా వుద్దేశం కాదు అన్నయ్యా! నిజం చెప్పానంతే! ఈ నిజాన్ని డాక్టర్లే చెప్పేశారు " విరక్తిగా అన్నాడు చిన్నా

గడుసులోకం

—బాబు



కరిగిన శిల

"డాక్టర్లు చెప్పారా! అసలు నువ్వు డాక్టర్ల దగ్గరికి ఎందుకెళ్లావ్?" కంగారుగా అన్నాడు శీను తమ్ముడు ఏ కేన్సర్ పేరో చెప్తాడని భయంగా వుందతనికి అయితే చిన్న అదేం చెప్పలేదు పైగా పెద్దగా నవ్వేశాడు

"భలేవాడివన్నయ్యా! పుట్టి పుణ్యానికే ఎంత కంగారు పడ్డావ్!" అంటూ

"ఏవిట్రా?" అయోమయంగా చూశాడు శీను

"మరేం లేదన్నయ్యా! ఆ మధ్య టైఫాయిడ్ జ్వరం వచ్చింది సరిగ్గా మందు తీసుకోక, పత్యం చెయ్యక ఓ పట్టాన తగ్గలేదు డాక్టర్ దగ్గరికెళ్తే సరిగ్గా మందులు వాడనందుకు చివాట్లు వేసి మందులిచ్చాడు జ్వరం తగ్గింది కానీ పది రోజులకి తిరగబెట్టింది పత్యం చెయ్యలేదనీ ఇలా తిరగబెడితే చాలా ప్రమాదమనీ ఆయన అన్నారు నాకూ అలాగే అనిపించి కంగారుపడ్డాను అన్నింటికన్నా అదేవిఁటో ఈ రోగానికి తూలుడు ఒకటి వస్తున్నాను తాగినవాడిలా తూలుతూ!" పెద్దగా నవ్వాడు చిన్న

శీను నెత్తి మించి వెయ్యి టన్నుల బరువు దించినట్టయింది

"భలేవాడివే కాస్తలో ఎంత కంగారు పెట్టావ్! పద బట్టలు సర్దుకో!" అన్నాడు

ఎందుకు?" ఆశ్చర్యంగా చూశాడు చిన్న

"మన వూరెళ్ళిపోదాం'

'మన వూరా?"

"అవును మనూరెళ్తే కాస్త మంచి గాలీ తిండీ వుంటుంది త్వరగ కోలుకుంటావ్! రాజమ్మగారు కూడా నీ మీద బెంగ పడుతున్నారు నేను కొన్నాళ్ళు శలవుపెట్టి వచ్చేస్తాను!" గడగడ చెప్పేస్తున్నాడు శీను

చిన్న మాట్లాడలేదు

"లేవరా!"

"నేను రానన్నయ్యా!

"ఏం?'

' నాకు రావాలని లేదు!"

"కానీ నాకు తీసికెళ్లాలనుంది! ముందు లే!" గంభీరంగా అన్నాడు శీను

"ఉఁహుఁ! నేన్రాను!"

"ఇదిగో చిన్నా! అయిందానికీ కాందానికీ పసివాడిలా పేచీ పెట్టకు!" విసుక్కున్నాడు శీను

"అది కాదన్నయ్యా! ఇలాంటి సమయంలో డాక్టర్ల్ని మారిస్తే "

"మరేం పరవాలేదు టైఫాయిడ్‌కే చచ్చిపోతావని హడలగొట్టిన వాళ్ళూ ఓ డాక్టర్లేనా?" కోపంగా అన్నాడు శీను

'పోనీ ఇంకో డాక్టర్ దగ్గరికెళ్తాలే "

"నో! ఎట్టి పరిస్థితుల్లోనూ నిన్ను తీసికెళ్ళకుండా వెళ్ళను' మొండిగా అన్నాడు శీను

నిస్సహాయంగా చూశాడు చిన్న

"పోనీ జానకి పిన్నిని రమ్మని రాస్తాను ఆవిడ వండి పెడుతూ, మంచి చెడు చూసుకుంటుంది!" అంటూ గంట వారించి శీను చేత సరే అనిపించాడు

శీను కాస్తలో కాస్త తృప్తి పడ్డాడు

పదిహేను జాగ్రత్తలు చెప్పి వెళ్ళిపోయాడు

అన్నగారు వెళ్ళిపోగానే మంచానికి అడ్డం పడి బావురుమన్నాడు చిన్న

"తనని ప్రాణంలో ప్రాణంగా చూసుకునే అన్నని ఎంత మోసం చేశాడు తమ్ముణ్ణి ఏ తాగుడూ బానిస చేసుకోలేదని కొండంత తృప్తితో వెళ్ళిన అన్నకి ఆ తాగుడుకన్నా భయంకర శక్తి ఒకటి తనని దాసుడిగా చేసుకుందని తెలిస్తే ఏమైపోతాడు" అనుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు

దుఃఖం కాస్త తగ్గాక కాళ్ళూ చేతులూ, ముఖం కడుక్కుని జేబులోంచి రెండు మాత్రలు తీసుకుని మింగి గ్లాసెడు నీళ్ళు తాగి మంచం మీదికి ఒరిగిపోయాడు చిన్న

(ఇంకా వుంది)



సమృద్ధ పరిమళము
సరియైన ధరతో



ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.

"గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును"

జయలక్ష్మి
ంటూరు వారి
తయారీ

Imageads-2107 Tel

వ్యక్తిగతం



బెర్నార్డ్ టాపి (44) ఫ్రాన్స్‌కి చెందిన ప్రముఖ వాణిజ్య వేత్త. సంస్థలని నెలకొల్పి పెద్ద ఎత్తున డబ్బు సంపాదించటంలో ఆయనకి ఆయనే సాటి అని పేరు పొందారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని లీ అయాకొక్కా ఈయనకి ఆదర్శం. ఫ్రాన్స్‌లోని పత్రికలు ఆయన ప్రతిభని ఆకాశానికి ఎత్తేస్తున్నాయి. ఈయన నిర్వహిస్తున్న గ్రూప్ టాపీ కంపెనీ 1985 వ సంవత్సరంలో ఒక బిలియన్ డాలర్ల అమ్మకాలపై 45 మిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జించింది. ఈయన కొత్తగా సంస్థలని నెలకొల్పే వారికి సలహాలు కూడా ఇస్తూ ఉంటారు. ఎంతో మంది లాగా కాక ఆయన తన క్రింది వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. తమ కంపెనీ ఉత్పత్తులని జాతీయ టెలివిషన్‌లో ప్రచారం చెయ్యటానికి రూపొందించిన వాణిజ్య కార్యక్రమాలలో ఆయనే స్వయంగా పాల్గొంటారు. బెర్నార్డ్ టాపి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి స్వయం. కృషితో వాణిజ్య రంగంలో ఉన్నత శిఖరాలని అధిరోహించిన వ్యక్తి. ఫ్రెంచి వారంతా ఆయనని 'అద్భుత వ్యక్తి' అని అంటారు. మొదట్లో ఆయన పెట్టిన సంస్థలు. ఘోరంగా దెబ్బతిన్నా 1970 నుంచి ఆయన దశ తిరిగింది. గ్రూప్ టాపీ కంపెనీ ఇప్పుడు 28 దేశాలలో 116 ఫాక్టరీలని నడుపుతున్నది.... □



వెస్లీహాల్ 1960 ప్రాంతంలో టెస్ట్ క్రికెట్ రంగంలో ఫాస్ట్ బవులర్‌గా చరిత్ర సృష్టించిన వెస్ట్ ఇండీస్ జట్టు ఆటగాడు. ఈయన 1958 – 59 లో మొట్ట మొదట టెస్ట్ క్రికెట్‌లోకి వచ్చారు. మొదటి ఎనిమిది టెస్ట్ పోటీల లోనే ఆయన 46 వికెట్లు పడగొట్టటంతో గొప్ప బవులర్‌గా పేరు తెచ్చుకున్నారు. టెస్ట్ పోటీల నుంచి విరమించే సరికి ఆయన మొత్తం 192 వికెట్‌లని పడగొట్టారు. ఆయన విజృంభించి ఆడుతున్న దశలో ఇంగ్లాండులో పిల్లలు నిద్ర పోకుండా మారాం చేస్తుంటే వాళ్ల తల్లులు వెస్లీ హాల్ పేరు చెప్పేవారట! ఈయన బౌలింగ్ ధాటి అలా ఉండేది. ఇటీవల ఆయన డెమాక్రాటిక్ లేబర్ పార్టీ అభ్యర్థిగా సెయింట్ మైకేల్ వెస్ట్ సెంటర్ స్థానం నుంచి బార్బడోస్ శాసనసభకి ఎన్నికైనారు. బార్బడోస్ కొత్త ప్రధానమంత్రి ఈ మధ్యనే ఆయనని తమ మంత్రివర్గంలోకి తీసుకుని ఉపాధి కల్పన,

వారఫలం

22-8-1986 శుక్రవారం మొదలు 28-8-1986 గురువారం వరకు

★ **మేషం** :– రాత్రింబగళ్ళు ఆలోచించినా, శ్రమించినా వ్యాపారం పెరగటం లేదని, మంచి ఆదాయం లభించలేదని ఆవేదన పడుతారు. ప్రయోజనం? గ్రహానుకూలతలేని సమయంలో ఎవరేం చేస్తారు. అయినా శ్రమించక తప్పదు. వారాంతాన ఆదాయమందు వృద్ధి. స్త్రీలకు : వృత్తి యందు సామాన్య ఫలమే.

★ **వృషభం** :– ఏనాడో జరుగవలసిన పనులు వాయిదాలు పడి, యిప్పటికి నెరవేరనున్నవి. ఇకనైనా శ్రమించి, సత్ఫలితాలు అందుకోండి. వ్యాపారాన కష్టానికి తగిన ఫలితం లభ్యం కాగలదు. వృత్తి యందు వికాసమున్నది. రాజకీయవాదులకు ఏమాత్రం మేలుగాదు. స్త్రీలకు : విందు వినోదాలతో కాలక్షేపం.

★ **మిధునం** :– ధనాదాయమున్నది. సాధుసజ్జన గోష్ఠికి అవకాశమున్నది. ఆరోగ్యమందు పెంపు చేకూరనున్నది. ఏమయినా వయసు మిరిన వారు జాగ్రత్తపడుట, ఔషధ సేవకు దిగుట, గ్రహశాంతు లాచరించుట అవశ్యాచరణీయాలు. స్త్రీలకు : నగలు సేకరించుకొనుటకు, వృత్తి యందు వికాసం తెచ్చుకొనుటకు అనుకూలం.

★ **కర్కాటకం** :– జాయింటు వ్యాపారం చేసే వారికి గొడవలు రావచ్చు. ఎలా సర్దుకొంటారో! వృత్తి రిత్యా అనుకూలమున్నదన్న సంబరమే గాని, ఏ విధంగా అనుకూలంగాదు. ఇరుగుపొరుగు వారితో గొడవలు రాకుండా చూచుకోవాలి, అది ఈ వారంలో ముఖ్యకర్తవ్యం. స్త్రీలకు : డబ్బు విషయంగా యిబ్బంది రాకపోవటం వారఫలం.

★ **సింహం** :– విద్యా పరిశ్రమ యందు వికాసమున్నది. యత్నించిన సీట్లు లభ్యం కాగల పరిస్థితులు విద్యార్థులకు చెప్పదగిన అంశం. ఉద్యోగ రిత్యా మేలు పొందుట నిశ్చయం. కృషి లోపం రాకుండా జాగ్రత్తపడాలి. వ్యర్థ ప్రయాణాలకు అవకాశమున్నది. మానుకొనుట శ్రేయస్కరం. స్త్రీలకు : బంధు మిత్ర వర్గీయులతో కాలక్షేపం.

★ **కన్య** :– బంధువులో, మిత్రులో రానున్నారను వార్త వింటారు. ఉన్నత విద్యార్జనకు చేసే ప్రయత్నాలు కొనసాగుటకు ఆక్షేపణ లేదు. కొందరకు తలపని తలంపుగా డబ్బు చేతికందే మార్గమున్నది. ఇంట శుభం జరుగుటకు తగిన గ్రహస్థితి యున్నది. రాజకీయవాదులకు, సంఘ సేవకులకు అనుకూల వారం. స్త్రీలకు : ధనలబ్ధి, కుటుంబానందం. విందు వినోదాలలో పాల్గొనుటకు అవకాశం గలవారం.

★ **తుల** :– ఒకానొక విషయంలో అపారమైన నష్టం రావచ్చు. ఇది భారీ వ్యాపారం చేసే వారి పట్ల రుజువు కాగలదు. ఇంట సుఖశాంతులు కొరవడుతాయి. తలవని తలంపుగా బంధువులు యింటికి రానున్నారు. అధికవ్యయ సూచిత వారం. స్త్రీలకు : ఆశించిన పనులు నెరవేరవు.

★ **వృశ్చికం** :– బాగా సంకటం ఏర్పడుతుంది. రావలసిన బాకీలు వసూలు కావు. ధనవత్తిడి అధికం. ఉద్యోగస్తులకు చిక్కులధికం. పుణ్యకార్యాచరణ వాయిదా పడుతుంది. స్త్రీలకు : వృత్తి యందు ఆటంకాలు, ఆదాయమందు లోపం, అనవసరంగా ఏవో గొడవలు కొందరిని హింస పరుస్తాయి.

★ **ధనుస్సు** :– రాజకీయంగా మీకు ఎలాంటి మేలు ఈ వారమందు జరుగదు. సత్కార్యాచరణమునకు కాలం కలసిరాదు. క్రమంగా బాధ్యతల పెరుగుతాయి. విద్యార్థులకు ఆశించిన విధంగా విద్యా విధానాన మేలు జరుగదు. ఓర్మితో సంచరించిన గాని కొంతలో కొంత మేలనిపించదు. వృత్తి యందు కూడ ఆశించిన ఫలితం అందే మార్గం లేదు. స్త్రీలకు : తమకు గాని బంధువర్గానికి గాని జరుగవలసిన శుభకార్యాలు వాయిదా పడతాయి.

★ **మకరం** :– కాలం బాగున్నది. అంటే గ్రహానుకూలత గలదని భావం. వారఫలం ఆనందదాయకంగా ఉంటుంది. సుఖానికి లోపముండదు. ఉద్యోగమందు చెప్పదగిన ప్రగతికి ఆస్కారమున్నది. శుభకార్యాచరణమునకు అనుకూలం. స్త్రీలకు : వారమంతా అనుకూలం, ఆర్థికంగా మేలు.

★ **కుంభం** :– విధి విరామం ఎరుగకుండా తిరుగుతారు. ఏదో సాధించుదామని ఆశిస్తారు. వృత్తి యందు మేలు పొందుతారు. రాజకీయవాదులకు మాత్రం మేలుగాదు. ఆశించిన విధంగా అధిక విద్యార్జనకు అనుకూలత లేక, విద్యార్థులు కొందరు యిబ్బంది పడుతారు. స్త్రీలకు : లక్ష్యం నెరవేరక కష్టపడుతారు.

★ **మీనం** :– గ్రహబలం పుంజుకోలేదు. మీ రాశికి 'గురుడు' యింకా మేలు కలుగజేయుట లేదని గ్రహిస్తారు. ఎవరితో ఎలా సంచరించాలో తెలియక తికమక పడుతారు. అందవలసిన డబ్బు సమయానికి అందదు. స్త్రీలకు : గృహ మార్పులు రావచ్చు. కొందరు 'ట్రాన్స్ఫర్లు' ఆశించవచ్చు.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



హెల్-మెట్
బాపు
హెల్మెట్ పెట్టుకుంటే బోడిగుండులా కనిపిస్తుందని పెట్టుకోలేదు!
హెల్‌మెట్ వుండటం వల్ల తలకి దెబ్బ తగల్లేదు!
నీ దుంపతెగ - నీ హెల్మెట్ ఎవడూ తీసుకుపోడు తేవెయ్యా! వెళ్లి నీ సీటు దగ్గర పెట్టుకునిరా!
హెల్మెట్ తో పాటు ఇవి కూడా అవసరం అనిపించి చేయించాను!
రోడ్డుమీద నడిచేవాళ్లు కూడా హెల్మెట్ పెట్టుకోవాలని ఆంక్షలు విధిస్తే - మనకి అమ్మకాలు పెరుగుతాయి!

అక్క చెప్పిన స్టేజి!

-సర్వజిత్

రావి చెట్టు క్రింద కండక్టర్ చుట్టూ ఈగల్లా ముసిరేశారు ప్రయాణీకులు.

వాళ్ల వాళ్ల ఊళ్లకి టిక్కట్ ఇమ్మంటూ, తోసుకుంటూ, అరుచుకుంటూ కండక్టర్ మీద పడిపోతున్నారు జనం.

కసురుతూ, అరుస్తూ టిక్కట్లిస్తున్నాడు కండక్టర్.

టిక్కట్ తీసుకున్న వాళ్లు బస్సులో సీట్లు వెతుక్కుంటున్నారు.

ఇంకా టిక్కట్ తీసుకోని వాళ్లు సీట్లు మీద జేబురుమ్మాళ్లు, పుస్తకాలు, పెట్టి, బేడా పరచి రిజర్వు చేసుకుంటున్నారు.

కండక్టర్ టిక్కట్ల తతంగం ఇరవై నిముషాలకి ముగిసింది.

"ఏరా అయ్యిందా" అంటూ బడ్డీ హోటల్ నుంచి బయటి కొచ్చాడు డ్రైవరు.

"ఆ..... ఎక్కు" అన్నాడు కండక్టర్.

డ్రైవరు సీటుముందు కూర్చున్నాడు.

"ఎవరేనా టిక్కట్లు తీసుకోవాలా? టిక్కట్ లేనివాళ్లు బండి దిగండి." అని కండక్టర్ రెండు సార్లు అరిచాడు.

బస్సులో జనాన్ని లెక్కవేసుకుంటుంటే గేటు దగ్గరొక ఆమె : "కండక్టరు గారూ ఈ పిల్లకి రాజోలు వచ్చాక ఓ పాలి చెప్పండి" అన్నది.

"అలాగే టిక్కట్ తీసుకున్నావా" కండక్టర్ అడిగాడు.

"తీసుకున్నా బాబు. ఆ ఎల్ల వగ్గరే అంది. ఏ పిల్లా టిక్కట్ జాగ్రత్త" ఆ పదేళ్ల పిల్లని హెచ్చరించిందామె.

"సరే కూర్చో" అని ఆ పిల్లకి చెప్పి కండక్టర్ బస్సులో జనాన్ని లెక్కపెట్టి ఇచ్చిన టిక్కట్లకి సరిపోయిందను కున్నాక రైట్ చెప్పాడు.

"బాబూ పిల్లకి మర్చిపోక చెప్పండి ఆ స్టేజీకాడ." మళ్లీ గేటుదగ్గరామె గుర్తు చేసింది.

తలూపాడు కండక్టర్.

బస్సు బయలు దేరింది.

పల్లెటూళ్లలో అలా చిన్న పిల్లల్ని ఎక్కించడం కండక్టర్‌కి చెబితే దగ్గర స్టేజిలలో దింపడం మామూలే.

ఎర్రటి కంకర రోడ్డు మీద బస్సు పుష్పక విమానంలా వెళ్లిపోతోంది.

బస్సు వెనకాల అంతెత్తు లేచిన బూడిదలో బస్సు కనపట్టల్లేదు.

ఆ రోడ్డూ, ఆ గ్రామాలూ ఆ బస్సుల కలవాటే. ఆ బస్సులు జనాలకి అలవాటే.

మొత్తం మీద పరస్పరం సర్దుకు పోతున్నారు విధిలేక సర్కారు వారి ధర్మమా అంటూ.

ఇంతలో ఏదో స్టేజిలో బస్సు ఆగింది.

"ఇదేనాండి మా అక్క చెప్పిన స్టేజి?" చటుక్కున లేచి అడిగిందా పిల్ల. "కాదు కూర్చో". అన్నాడు కండక్టర్.

కొంత దూరం వెళ్లాక బస్సు రోడ్డు ప్రక్కగా ఆగింది.

"ఇదేనాండి మా అక్క చెప్పిన స్టేజి?" మళ్లీ కంగారుగా అడిగిందా పిల్ల.

"ఇది స్టేజి కాదు. కూర్చో" అన్నారెవరో.

ఎదురుగా మరో బస్సు వస్తుంటే ఆ బస్సుకి దారివ్వడానికి ఇది ఆగాల్సి వచ్చింది.

ఎందుకంటే అవన్నీ స్వాతంత్ర్యం రాక ముందు వేసిన రోడ్లు.

ఇలా బస్సు ఆగినప్పుడల్లా ఆ పిల్ల కంగారుగా అలా అడుగుతూనే ఉంది.

స్టేజి ఎక్కడ దాటి పోతుందో నన్న భయం ఆ పిల్లది మరి.

మొదట్లో ఎవరూ పట్టించు కోలేదు గానీ తర్వాత ఆ పిల్ల లేచి అడిగినప్పుడల్లా ప్రయాణీకులు గొల్లు మనడం మొదలెట్టారు.

చూసి చూసి కండక్టర్ ఇక భరించ లేక అన్నాడు:

"చూడు పిల్లా. మీ అక్క చెప్పిన స్టేజి వచ్చినప్పుడు నేను చెబుతాను. ఊరికే నస పెట్టక కూర్చో."

దాంతో ఆ పిల్ల బిక్క ముఖం పెట్టుకుని కూర్చుండి పోయింది.

ఏవేవో స్టేజి లొస్తున్నాయి. జనం ఎక్కుతున్నారు. దిగుతున్నారు. బస్సులోకి పాతవాళ్లు పోయి కొత్త వాళ్లొస్తున్నారు.

ఆగిన ప్రతి స్టేజిలోనూ ఆశగా చూస్తోంది ఆ పిల్ల కండక్టర్ ఏమైనా చెబుతాడేమోనని.

కండక్టర్ టిక్కట్లు ఇచ్చే హడావుడిలో ఉంటున్నాడు.

అడిగితే ఇందాకటిలా కసురుతాడేమోనని మౌనంగా ఉండిపోయిందా పిల్ల భయంతో.

బస్సులో ఒకళ్లిద్దరి కివ్వాల్సిన చిల్లర ఇచ్చేసి కేష్ బేగ్‌లో నోట్లు దొంతరగా పెట్టుకుంటున్న కండక్టర్‌కి చప్పున జ్ఞాపకం వచ్చింది ఆ పిల్ల అడిగే స్టేజి.

ఒక్కసారి ఆ పిల్లకేసి చూశాడు.


బిక్కు బిక్కుమంటూ కూర్చున్నది.

బస్సులో జనంకేసి చూశాడు.

ఎవరి గొడవలో వాళ్లున్నారు.

నిజానికి ఐదు నిముషాల క్రితమే ఆ పిల్ల అడిగే స్టేజి దాటి పోయింది.

టిక్కట్ల హడావుడిలో ఆ విషయం గుర్తుకు రానందుకు తిట్టుకున్నాడు. బస్సులో ఏ ఒక్కరూ ఆ



విశేషం?" వేళాకోళంగా అడిగింది రేణు.

"ఏం పెళ్ళో పోనిస్తూ!" విసుగుదల చూపించింది ఉష, ఈజీఛేర్‌లో కూర్చుంటూ.

ఆమె మాటలకి విస్తుపోయింది రేణు.

"ఏం? పెళ్ళి చేసుకోవా?" అడిగింది.

"చేసుకొంటాను!" అటూ యిటూ చూస్తూ అంది.

"మరి?"

"నీ సహాయం కావాలి." అని ఆగి "నీతో వుండే ఆమె లేదా?" అడిగింది నెమ్మదిగా.

"ఆమెది డే డ్యూటీ! నాది ఫస్ట్ నైట్!" చెప్పింది.

"నీ సహాయం కావాలి రేణూ! ప్లీజ్ కంటు మై రెస్క్యూ" మరోసారి అర్థించింది.

"నా సహాయమా?" ఆశ్చర్యపోయింది రేణు.

"అవును! ముమ్మాటికి నీ సహాయమే!"

"..........."

"ఈ పెళ్ళి నాకిష్టం లేదు!"

అదిరిపడింది రేణు.

"ఏం? వేళాకోళమా?" సీరియస్‌గా అడిగింది.

"లేదు రేణూ! ఇది నిజం! ఈ విషయం యిప్పటి వరకూ ఎవరికి చెప్పలేదు. అమ్మకి కూడా! నీవే నన్నీ ఆపద నుంచి కాపాడాలి! ప్లీజ్!"

చేయి పట్టుకొని బ్రతిమాలింది.

ఏం మాట్లాడాలో, ఎలా చెప్పాలో అర్థం కాక మౌనం వహించింది రేణు.

"ప్లీజ్ హెల్ప్ మీ!" ప్రాధేయపడింది.

"ఏం? ఎందుకిష్టం లేదు? మీ బావగారికి కూడా అందమూ ,ఐశ్వర్యమూ వున్నాయ్! అంతకన్నా కోటీశ్వరుడు భర్తగా కావాలా నీకు?"

"నా పరిస్థితిని అర్థం చేసుకొని వుంటే యిలాంటి ప్రశ్నలు వేయవ్ రేణూ! నేనూ, చంద్రశేఖర్ ప్రేమించుకొన్నాం! అతణ్ని బహుశః నీవు చూసి వుండవ్!"

"చంద్రశేఖర్ అంత అందగాడా?"

"పెద్ద అందగాడు కాకపోయినా కురూపి మాత్రం కాదు! అతనికి మనసిచ్చాను. అతనూ నన్ను ప్రేమిస్తున్నాడు."

ఆమె వ్యవహారం రేణుకి నచ్చలేదు.

"ఈ ప్రేమ వివాహాల మీద నాకు మంచి అభిప్రాయం లేదు ఉషా! ఈ కాలంలో యువతియువకులకి పట్టుకొన్న జాడ్యం యిది! ఎవరైనా ఎర్రగా బుర్రగా కన్పిస్తే వారి మీదకి మనసు పోతుంది. మనసు చంచలమైంది. చపలమైంది కూడా. తరచుగా కల్సుకొంటూ వుంటే అభిమానం పుట్టుకొస్తుంది. ప్రేమిస్తున్నట్టు భ్రమ కలుగుతుంది. అదో తృష్ణ! వాంఛలు చెలరేగుతాయ్! పిచ్చెక్కుతుంది. ఆలోచనా శక్తి నశిస్తుంది. తొందర పడ్డావో అగాధంలో పడినట్టే! మగవారికే బాధలూ వుండవ్! ఆడవారే ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. నీవేమీ తొందర పడలేదు కదా!"

అనుమానంగా, జాలిగా అడిగింది రేణు.

"నో నో! నేనంత అమాయకురాల్ని కాదు!"

తల అడ్డంగా వూపింది ఉష.

"అయితే పరవాలేదు! ఎంత గడుసువారైనా ఉద్రేకంలో తప్పటడుగులు వేస్తారు వుషా! నా మాట విని పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి మీ బావను చేసుకొని హాయిగా కాపురం చేసుకో! ఈ విషయం యింకెవరితోను అనకు! నీ శ్రేయస్సు కోరే స్నేహితురాలిగా నా సలహా యిదే!"

నచ్చచెప్ప బోయింది రేణు.

"ఈ సలహా యిస్తావని తెల్సు!" చీకాకు పడింది ఉష.

"నిదానంగా ఆలోచించు! నీ భావి జీవితం ఏ బాటలో నడిస్తే ఉజ్వలంగా వుంటుందో వూహించుకో! ఒక్కగా నొక్క కూతురివి! తలిదండ్రులకి ఆవేదన కలిగించకు! మనస్తాపం తెచ్చి పెట్టకు! ఆవేశపడకుండా ఆలోచించు!"

"రోజుల తరబడి ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చా! నా నిర్ణయం మారదు! నీ సహాయం కోసం వచ్చాగాని సలహాకోసం మాత్రం కాదు!"

"నా సహాయం కావాలా? ఏవిధంగా చేయగలను?" అడిగింది రేణు ఆమె ఎంచుకొన్న మార్గం తెల్సుకోవాలని.

"తప్పకుండా చేయగలవ్! ఈ విషయం నీ ద్వారా మా అత్తయ్యకి, ఆమె ద్వారా మా తల్లికి తెలియాలి!"

నిర్ఘాంత పోయింది రేణు.

"నేనూ నీలాగే పెళ్ళి కాని పిల్లనే ఉషా! ఆ కుటుంబంతో చాలా సన్నిహితంగా వుంటున్నానని నీకు తెల్సు! మీ పెళ్ళి తప్పి పోడానికి నేను కారకురాలనయ్యానన్న



అపనిందను నేను భరించలేను! అది మరో విధంగా పరిణమించొచ్చు! ఈ వ్యవహారంలో నన్నిరికించొద్దు ప్లీజ్!"

విలవిల్లాడింది రేణు.

కొన్ని నిమిషాలు మౌనంగా గడిచాయ్.

"అయితే యింట్లోంచి పారిపోవడం వక్కటే మార్గం!" అంది ఉష దృఢంగా.

ఆమె తెగింపుకి అదిరి పడింది రేణు.

"నీవింత పిరికి దాన వనుకోలేదు ఉషా! ఈ పెళ్లి నీకిష్టం లేదని మీ అమ్మగారితో ధైర్యంగా చెప్పేయ్!"

"అమ్మ మొహం చూసి చెప్పలేకుండా వున్నా!"

"కారణం?"

"బావని చేసుకొంటానని కొండంత ఆశతో వున్నారు! పెళ్లి ప్రయత్నాలు సాగి పోతున్నాయ్ కూడా!"

"అయితే అతనితో లేచి పోతానంటావా?"

"మరో మార్గం కన్పించడం లేదు!"

ఆలోచనలో పడింది రేణు. మొహానికి పట్టిన చెమటని తుడుచుకొంది ఉష. సీలింగ్ ఫాన్ స్పీడ్‌గా తిరగడం లేదని గమనించింది. లేచి స్పీడును హెచ్చించింది. రేణు ముఖ కవళికలను ఆశగా చూస్తూ ఉండి పోయింది.

"రేణు ఏమాలోచిస్తోంది? ఏదైనా ఉపాయం చెబుతుందా? అత్తయ్య దగ్గర ఆమెకు చనువెక్కువ! మాటల సందర్భంలో ఆ విషయం చెప్పొచ్చు! టైము లేదు! ఈ సాయంత్రవేఁ పనిగట్టుకొని వెళ్లి అత్తయ్యతో చెప్పమనాలి!"

ఉష ఆలోచనలు ఉషవి! కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయ్.

"ఉషా!" అంది రేణు నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

"చెప్పు రేణు!" అంది ఉష ఉద్వేగంగా.

"ఈ ప్రేమ వివాహాల మీద నాకు మంచి అభిప్రాయం లేదు ఉషా! అది నవలల్లోనూ, సినీమాల్లోనూ మాత్రవేఁ సుఖాంతం అవుతాయ్. నిజ జీవితంలో చాలా కష్టం. పెద్దలు ఆమోదించక పోతే అనేక కష్ట నష్టాలకి గురికావల్సి వస్తుంది. వేరే ఆలోచనలు పెట్టుకోక మీ బావని పెళ్లి చేసుకొని హాయిగా వుండు!"

నిట్టూర్చింది ఉష.

"మళ్లీ మొదటి కొచ్చావ్!" అంది అసహనంగా.

"నా మాట విను! వివేకంతో ఆలోచించు!"

"నో! నే చెప్పానుకదా! నీ సలహా కోసం రాలేదని!"

ఆవేశ పడుతూ లేచి నిలబడింది ఉష.

"అయితే ఏం చేయాలనుకొంటున్నావ్!" తానూ లేచి నిలబడి అడిగింది రేణు.

"నువ్ సాయం చేస్తావేమోనని కొండంతాశతో వచ్చా! ఇక నా పాట్లు నేపడతా! శేఖర్ని చేసుకొందుకే నిశ్చయించుకొన్నా!" చికాగ్గా అనేసి విసురుగా బయటకు నడిచింది ఉష.

*   *   *   *

ఆదివారాల్లోనూ, శలవు దినాల్లోనూ గోల్కొండకోట చాలా రద్దీగా వుంటుంది. కలకల్లాడుతూ వుంటుంది. మామూలు రోజుల్లో విజిటర్లు పలచగా వుంటారు. ఆరోజు బుధవారం. జనం చాలా తక్కువగా వున్నారు. ఉషా శేఖర్ లిద్దరూ కొంత వరకూ కొండెక్కి ఒక చోట నిర్జన ప్రదేశాన్ని ఎంచుకొని కూర్చున్నారు. గాలి బాగా వీస్తోంది. చెదరిన ముంగురులు ఉష మొహం మీద పడుతున్నాయ్. దగ్గరగా జరిగి ఆమె వదనాన్ని తిలకిస్తున్నాడు శేఖర్. ఉష చాలా అందంగా కన్పిస్తోంది.

"వచ్చే నెల్లో నాపెళ్లి చేద్దామనుకొంటున్నారు!"

అంది ఉష సీరియస్‌గా.

వెనక్కి జరిగి నిటారుగా కూర్చున్నాడు శేఖర్.

"ఇంతటి శుభవార్త చెప్తూ అలా ఆముదం తాగిన దానిలా మొహం పెట్టావేంటి?" అడిగాడు ఆశ్చర్యంగా.

"అబ్బ! ఆశ! నీతో కాదు! మా బావకిచ్చి చేస్తామంటున్నారు!"

షాక్ తిన్నాడు శేఖర్.

"నువ్వొప్పుకొన్నావా?"

"నా అంగీకారం అడిగేరు కనుకనా చెప్పడానికి!"

"అయితే పర్వాలేదు!" అన్నాడు తేలిగ్గా.

"అంటే?" అడిగింది అర్థంగాక.

"నిన్నడిగినప్పుడు చెప్పేయ్!"

"ఏమని?"

"అదే! శేఖర్ని తప్ప ఎవర్ని చేసుకోనని!"

"అడక్క పోతే?"

శేఖర్ గొంతులో పచ్చి వెలక్కాయ చిక్కుపడింది.

"ఇదే వచ్చింది మనవాళ్లతో! ఆ పిల్ల నచ్చిందా అని మగవాడ్నే అడుగుతారు గానీ ఆ అబ్బాయి బాగున్నాడా అని అమ్మాయిని అడగరు! తన జీవిత భాగస్వామిని ఎంచుకొనే అవకాశం ఆడదానికివ్వరు! ఆమె అంగీకారంతో ప్రమేయం లేనట్లు ప్రవర్తిస్తారు! పెళ్లి ఖాయం చేస్తారు". విసుక్కొన్నాడు.

"ఆవిషయాలన్నీ ఎందుకు? ఇప్పుడు నన్నేం చేయమంటావ్?" అడిగింది అసహ్యంగా.

"ధైర్యంగా మీ అమ్మగారితో చెప్పేయ్!" సలహా యిచ్చాడు.

"అమ్మ బాబోయ్!" భయపడింది ఉష.

"బాబుతో చెప్పాలంటే భయం గానీ అమ్మతో చెప్పడానికేం?"

"చెప్పాలనే చాలాసార్లు ప్రయత్నించాను శేఖర్! అమ్మ మొహం చూస్తుంటే ఆ విషయం ఎత్తలేకుండా వున్నా!"

"పోనీ లెటరు రాసి అందించు!"

"ఉహు! లాభం లేదు!"

"మరేం చేస్తావ్! మీ బావనే చేసుకో!" కోపగించుకొన్నాడు. ప్రియుడ్ని ప్రసన్నం చేసుకోవాలని లాలనగా అంది.

"మన వ్యవహారం మరో వ్యక్తి ద్వారా వాళ్లకి తెలియాలి శేఖర్! అలాతెల్సాక వాళ్ల ప్రవర్తన ఎలా వుంటుందో గమనించాలి! నన్ను నిగ్గదీసి అడిగితే ధైర్యం చేసి చెప్పేస్తా!" అంది.

శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆధారంగా)

నీటబుట్టిన మాత్రాన మేటి ముత్త
యమ్ము, వార్ధి సంగము గోరి యరుగదెపుడు
అలఘు సంసార జలధిని నవఘళించి
జ్ఞాని సంసార వారికై జనుట కల్ల.

పులుపు లన్నియుంగన నిమ్మ పులుపు మేటి
నీలి కాంతులలో తరుణాళి మేటి
మంచి గుణములలోన నమ్మకము మేటి
చూడ దేవుళ్ల నందర, శూలి మేటి

ఉరుతర శుభదయో కాశియందున్నగాని
ఉదధి గర్భస్థ కుహరాన నున్నగాని
ఉగ్ర వీరభద్రుని చెంత నున్నగాని
విధిని దాటంగ నేరికి వీలుగాదు.

—కనమలూరు వెంకట శివయ్య

ఆలోచనలో పడ్డాడు శేఖర్. ఒక్కక్షణం ఆగి "ఏవిటాలోచిస్తున్నావ్?" అడిగింది.

"మన వ్యవహారం వాళ్ళకి తెలియాలి! అంతేగా?" అడిగాడు సాలోచనగా.

అవునన్నట్లు తలూపింది ఉష.

* * * *

భర్త ఫోనులో చిరబుర లాడుతుంటే హాల్లోకి వచ్చింది పార్వతమ్మ. కోపంగా రిసీవర్ని క్రేడిల్ మీదకి విసిరారు రామనాధంగారు. భర్త కోప కారణం తెలీక కంగారు పడింది పార్వతమ్మ.

వెనక్కి తిరిగి భార్యను చూసి

"ఉషని పిలు!" గర్జించారు.

అంత కోపంలో భర్తను ఎన్నడూ చూడని పార్వతమ్మ భయంతో గడగడ లాడింది.

"ఇంట్లో లేదు! వాళ్ళత్తయ్య గారింటికి వెళ్ళింది!" చెప్పింది నెమ్మదిగా.

"మేనత్తింటి కెళ్ళిందా? ఆ చంద్రశేఖర్‌తో షికార్లు కొట్టడాని కెళ్ళిందా?"

భర్త మాటలకి ఆశ్చర్య పోయింది పార్వతమ్మ.

"మీ చెల్లెలు గారింటికే వెళ్ళింది!" అంది తగ్గు స్వరంలో భయంగా.

"రాస్కెల్! ఈ మాటు రానీ! కాళ్ళు విరగ్గొడ్తా! పెద్ద కుటుంబంలోని వాడుకదా! వస్తున్నాడు అని ఊరుకొన్నా! ఉష మీద ప్రేమ బాణాలు వేస్తున్నాడన్న మాట!"

పళ్ళు కొరికారు.

"ఏవిటండీ మీరు చెప్పేది? మీకెవరు చెప్పారు?" విలవిల్లాడింది పార్వతమ్మ.

"వాళ్ళమ్మ! వర్ధనమ్మట! అమలాపురం నుంచి ఫోను చేసింది! ఎంత ధైర్యం! మీ అమ్మాయీ మా అబ్బాయీ ప్రేమించుకొన్నారు. వాళ్ళ పెళ్ళి జరిపించడం మన పెద్దల బాధ్యత అని నాకు హిత బోధ చేస్తోంది. అయినా నీ కూతురుకేం బుద్ధిలేదు! ఒక వైపు పెళ్ళికి ముహూర్తం పెట్ట బోతూంటే పరాయి వాడితో ప్రేమకలాపాలా?"

నిప్పుల మీద నిలబడ్డారు రామనాధం గారు.

"ఇందులో నిజం ఎంతో అబద్ధం ఎంతో తెల్సుకోకుండా ఏవిటండి ఆ కేకలు! అందరకి వినబడ్తాయ్. ఉష రానీయండి! అన్ని విషయాలూ తెల్సుకుందాం! ఈ ఫోనులో ఏదో మోసం వుందని నా అనుమానం! ఉష నాబిడ్డ. దానికలాంటి విషయాలు తీలీవ్! ఈ సంగతి ఎవరితో నైనా అనేరు! మీకసలే ఆవేశం ఎక్కువ!" భర్తని శాంతింప జేయాలని ప్రయత్నించింది.

ఫోను దగ్గరకెళ్ళి ఏదో నంబరు డయల్ చేసారు రామనాధంగారు.

"ఎవరూ? రమా?"

"............"

"ఉష అక్కడుందా?"

భయంగా భర్త మొహంలోకి చూస్తూ వుండి పోయిందామె.

"అహ! ఏం లేదు! తొందర్లేదు!" అనేసి రిసీవర్ని పెట్టేసారు. పార్వతమ్మ మనసు తేలిక పడింది.

"మీదంతా అనుమానమేనండి! మనమ్మాయి అలాంటిది కాదు!" తన అభిప్రాయాన్ని మరోసారి తెలియ చేసింది.

రామనాధంగారు మాట్లాడలేదు.... సోఫాలో చతికిల బడి ఆలోచనలో మునిగారు.

భర్తను సముదాయించినా పార్వతమ్మకి కూతురి ప్రవర్తన ఆ క్షణంలో అనుమానంగానే తోచింది. ఆ చంద్రశేఖర్ చీటికీ మాటికీ యింటికి వస్తూ వుంటాడు. ఉషతో చాలా సేపు కబుర్లు చెప్పి వెళ్తాడు. ఇలాంటిది జరుగ కూడదనే కూతుర్ని చాలా సార్లు మందలించింది కూడా.

"పెళ్ళి కావల్సిన పిల్లవి! వాడితో కబుర్లేవిటే?" అని.

"వస్తున్నాడు! పొమ్మన గలవా? పైగా మినిష్టరు గారి బావమరది! మర్యాద కోసం, సభ్యత కోసం ఆ తర్వాత కాలక్షేపం కోసం బాతాఖానీ కొడ్తున్నా! రావద్దని ఖచ్చితంగా చెబితే రాడనుకో! అతనితో అమర్యాదగా ప్రవర్తించానని నాన్న గారికి తెలిస్తే మనిద్దర్ని తిడతారు!" అనేది.

(ఇంకాఉంది)



ఎస్. జె; తంబళ్లపల్లి

★ మనిషి సంతోషంగా బ్రతకాలంటే ఏం చెయ్యాలి?

● సంతోషమేమైనా వస్తువటయ్యా కొని తెచ్చుకుని బ్రతికెయ్యడానికి? అదొక ఫీలింగ్. అలవాటు చేసుకుంటె వంట పడుతుంది.

★ చరిత్ర అంటే ఏమిటి?

● భవిష్యత్తుకి బాటలు సూచిస్తూ వర్తమానానికి వెల్తురునిస్తూ కనబడని భూతకాలపు కథ.

రాజు, నారాయణపేట

★ నాకు రాళ్లల్లో దేవుడు కనిపించడు. ఎవరు ప్రగతి మార్గం చూపిస్తారో వారే నాకు దేవుళ్లు తెలుగుదేశం ఒక దేవాలయం అంటున్నారు రామారావుగారు.

● ఎవరి భక్తిమార్గం వారిది. మనం ఎలా కాదనగలం- సెక్యులర్ దేశంలో? మా పెద మామయ్యకి అల్లుళ్లే దేవుళ్లుగా కనిపించేవారుట. ఎందుకు మామయ్యా? అంటే- 'నా పిల్లనెప్పుడూ యింటికి పంపేవాడు కాదు. అంచేత నో గివ్వింగ్స్. నో టేకింగ్స్.' అనేవాడు!

ఎస్. పి. ఎన్. ఆర్; కోటబొమ్మాళి

★ రామలక్ష్మిగారూ, చదువు విజ్ఞానం కొరకా?ఉద్యోగం కొరకా? ప్రస్తుతం సమాజంలో దాని విలువ ఎంత?

● ఈ రోజు చదువు రెంటికీ చెడ్డ రేవది! అటు విజ్ఞానం లేదు. ఇటు ఉద్యోగం లేదు. ఇక దాని విలువ- 'దానిపై' కర్చు చేసినంతే కద!

బి. ఎల్. డి. అల్లూరు

★ బాధ్యతలు చెప్పవలసిన అత్తమామలు ఒక్కడి సంపాదన మీద జీవిస్తూ తల్లితండ్రులుగా ఆయనగారిని ఏమాత్రం సంతోష పెట్టకపోగా మానసికంగా బాధిస్తున్నారు. నేను కలుగజేసుకొంటే చిచ్చు తెచ్చిందంటారు. మరి రేపటి మా బాబు కోసం నన్నేం చెయ్యమంటారు?

● చూశారా? మీరూ 'రేపటికి బాబు కోసం' ఏం చెయ్యాలని - బాధపడుతున్నారే. కని పెంచి పెద్దచేసిన తల్లితండ్రుల మనస్తత్వం అర్థం చేసుకోలేరా?! ప్రతి తల్లీ పుట్టింట్లో కూతుళ్లకి సుఖం - అత్తింట అరళ్లు అనుకోవడం సహజం. అంత మాత్రం చేత ఆ కూతుళ్లు యింటి కోడలికివ్వవలసిన మర్యాద యివ్వకపోతే - వూరుకోకూడదు. మీరు కూడా బాధ్యత పంచుకోదలుస్తే నే భర్త బాధపడుతున్నాడని -రంగంలోకి దిగండి. ఉట్టినే హక్కు అని. బాబు కోసం అని కాదు.

ఎన్. ఎస్. బి. శ్రీకాకుళం

★ ప్రేమించుకొనే వాళ్లు ఎప్పుడూ పిరికివాళ్లు కాకూడదంటారు కదా. నేనేమో నిరుద్యోగులు కాకూడదంటాను. మీరు?

● పిరికివాళ్లు ప్రేమించరు. ఆరాధకులు గానే మిగిలిపోతారు. నిరుద్యోగి కట్నం కోసం పెళ్లికి సిద్ధపడకూడదంటాను.

సిహెచ్. ఎన్. ఆర్. సత్తెనపల్లి

★ హేతువాది అయిన ఆరుద్రగారు గడ్డం పెంచడంలో ఏదో సందేహం కల్గుతోంది.

● మీ సందేహం అనవసరం. హేతువాది గెడ్డం పెంచకూడదని ఏ శాస్త్రం చెప్తోంది?!

★ నేడు దినపత్రికలు వారపత్రికలలాగా కథలు, సీరియల్స్, బొమ్మల కథలు అన్నీ ప్రచురిస్తున్నాయి. వార్తాపత్రికలలో యిలా ప్రచురించడం ఎంతవరకు సమంజసం?

● మానిందే మందు అన్నారు. అలా అమ్మించేదే పద్ధతి అయిందీనాడు. ఎటొచ్చీ దినపత్రికల్లో కూడా బూతు సీరియల్స్, బూతు బొమ్మలు కూడా వెయ్యనంతవరకు సంతోషిద్దాం.

బి. ఐ. ఆర్. ఎమ్. రాయగడ

★ ప్రేయసి చిరునవ్వు ప్రియుని ముందు ఎంత విలువైనది?

● అమూల్యమైనదే- తెచ్చి పెట్టుకున్నది కాకుంటే!

ఎస్. జె. హెచ్. తంబళ్లపల్లి

★ దేవుడున్నాడా? లేడా?

● ఈ మీమాంస ఇప్పటిదా భాయీ; అందుకే ఉన్నాడనుకున్న వారికి వున్నాడు. లేడనుకున్న వారికి -లేడు.

★ ప్రకృతి ఎలా ఏర్పడింది?

● పరిణామక్రమంలో - జీవంలాగే అది ఎదిగి వుంటుంది!

జె. ఆర్. విజయనగరం

★ ప్రశ్నావళి రేఖా చిత్రంలాగా మీరు కూడా అంత అందంగా ఉంటారని భావిస్తాను.

● అందానికి నేను. రాగానికి నా అక్క అన్నట్లుంది. అంత సున్నితమైన బొమ్మ యిలా కొరకంచు సమాధానాలిలా యిస్తుందయ్యా. ఉండండి అసలు బొమ్మ వేయిస్తా! మంచి రోజు చూసి?!

పి. ఎస్. ఆర్. గుంటూరు

★ కష్టాలొచ్చినప్పుడు మాత్రం 'ఓ మై గాడ్' అంటూ దేవుణ్ని తల్చుకుంటారే జనం. ఎందుకు?

● మీరలా బాధపడకండి. కష్టాలే ఎక్కువగా వున్నాయి జనాలకని తిరపతి రష్ చెప్తుంది కద.

ఎన్. పి. కల్లుబాయి


★ ప్రతివారు హక్కుల కోసం సమ్మెలు, నినాదాలు చేస్తారు కదా– ఆ ప్రతి హక్కు వెనక బాధ్యత వుంటుందని - వాటి కోసం ఎవరూ నిరాహార దీక్ష కూర్చోరెందుకు?


● సమ్మె చేస్తే బాధ్యతల సంగతి యూనియన్ నాయకులు చూసుకుంటారని అనుకుంటా!

బి. ఎస్. జె. ఆర్మూరు

★ వేరే మతాల వారు పూజించినంత యిదిగా మన హిందువులు దేవుళ్లను పూజించరెందుకు?

★ మనకో దేవుడా? ఒక గుడా, సవాలక్ష? ఎవరిని ఎప్పుడని పూజించడం. మన గురువులూ అంతే ఏదో ఒక మార్గం సూచించరు. దైవం ఒకడే. యీ దినం పూజించండి - అని ఎవరు చెప్పారు?! మనకి? ఇతర మతాలు చెప్తాయి - వాళ్లకి. □




కోటయ్య అనుభవం-
సూరన్న నోటనే విందాం
కోటయ్యా సూరయ్యా ఇరుగు పొరుగు ఊళ్ళ రైతులు. ఎన్నాళ్ళనుంచో మిత్రులు. ఒకసారి అనుకోకుండా కలిశారు...
అరె, కోటయ్యా నువ్వా!
ఏరోయ్ సూరి, ఎలాగున్నావ్!
బాగానే ఉన్నాలే. నీ ఎడ్ల గురించి రామన్న చెప్పాడు. చాలా బాధైందనుకో!
ఏంజేస్తాం... దేవుడలా పెట్టాడు.
కోటయ్య ఎడ్లు మేస్తుంటాయి... ఉన్నట్టుండి చెవులు దద్దరిల్లే శబ్దం... రాళ్లూ మట్టీ దొర్లివస్తాయి. గాభరా పడ్డ కోటయ్య ఎడ్లను కాపాడుకునే ప్రయత్నంలో...
భగవంతుడా... నా ఎడ్లను కాపాడు తండ్రీ!
ఎంత గోరం! ఇపుడెట్టా గడుపుతున్నావ్ మరి!
అదృష్టం కొద్దీ న్యూ ఇండియా వాళ్లతో పశువుల భీమా చేయించుంచా. లేకుంటే మునిగిపోయుండేవాణ్ణి.
... కిందటి సంతలో రెండు కొత్తెడ్లు కూడా కొన్నా!
అబ్బో! అంత డబ్బు కూడబెట్టావా!
డబ్బెక్కడ కూడబెట్టాను! పశువుల భీమా చేయించానని చెప్పాగా!
పశువుల భీమా, పశువుల భీమా అంటున్నావు. అదేమిటీ!
పశువుల భీమా అంటే... ప్రమాదంలోనో రోగంతోనో నీ పశువులు చచ్చిపోయాయంటే న్యూ ఇండియా వాళ్లు నీ నష్టానికి డబ్బు కట్టిస్తారు.
ఉట్టినే డబ్బిచ్చేస్తారా?
ఊహుం. ఏడాదికింత అని మనం కాస్త డబ్బు కట్టాలి. మన పశువు 100 రూపాయల్లనుకో, మహా అంటే 4 రూపాయలు చాలు!
అలాగా! ఈ సంగతి నాకు తెలీదే!
ఇప్పుడు తెల్సింది కదా! నష్టాలు వచ్చినప్పుడు భీమాయే మనకు ఆధారం!
SAA/NIA/2802/TL

తిరగబడిన సిద్ధాంతం

కె.వి.వి. సత్యనారాయణ రాజు

రామారావు ఇంటికి వస్తూనే అంతెత్తున లేచాడు. "నీకసలు బుద్ధుందా? ఈ చొక్కా చూడు!" అంటూ చేయి పైకెత్తి చూపించాడు. చొక్కా చంకలో చిరిగి ఉండడం చూసి అంది అరుణ – "నేను పొద్దుట మీకిచ్చే ముందు చూసే ఇచ్చానండీ!"

"అంటే నాకు చొక్కా తొడుక్కోవడం కూడా సరిగ్గా రాదంటావా? ప్రొద్దుట శుభ్రంగా, రాయిలా ఉన్న చొక్కా, నేను దున్నపోతులా దొర్లడం వల్లే సాయంత్రానికి చిరిగిపోయిందంటావా?" భార్య వైపు చూస్తూ అన్నాడు రామారావు.

"నా ఉద్దేశ్యం అది కాదండీ! నేను సరిగ్గానే చూశాను. ఏ ధ్యాసలో ఉన్నానో కాస్తంత చిరుగు ఉండి ఉంటే అది నా కళ్ళబడలేదు."

"ఆ మాట ముందు రాదేం? నేను రెట్టించి అడిగేసరికి గుర్తొచ్చిందనుకుంటాను. ఏ నాడు సరిగ్గా మాట్లాడేవు కనుక – ఈ రోజు అడగ్గానే ఒప్పుకుంటావని నేననుకోవడానికి!" ధుమధుమ లాడుతూ వంటి మీద నుంచి చొక్కా తీసి విసిరేసి లోపలకు వెళ్ళిపోయాడు విసురుగా.

భర్త విసిరేసిన చొక్కా తీసుకొని సూది, దారం తెచ్చుకొని చిరిగిన చోట కుట్టడం ప్రారంభించింది అరుణ.

మొహం కడుక్కొని, బట్టలు మార్చుకొని ఆ గదిలోకి వచ్చిన రామారావు భార్య చేస్తోన్న పని చూసి ఉగ్రుడైపోయాడు.

"పెద్ద పనిగత్తెలా, నా అడుగులకు మడుగులొత్తే దానిలా, నేను చెప్పే ప్రతి పనీ వెంటనే చేసి చచ్చేదానిలా ఇప్పుడే మొదలు పెట్టాలా ఆ పని? మొగుడనే వాడు ఆఫీసునుంచి వచ్చాడనీ, వాడి మొహాన్న ఏమైనా పారేద్దామని ఉందా అసలు నీకు?"

భర్త అభియోగానికి నొచ్చుకొని అంది అరుణ – "అయ్యో అవేం మాటలండీ! మీరొచ్చే ముందే పకోడీలు చేసి, కాఫీ కాచి ఫ్లాస్క్‌లో పోసి ఉంచాను. తెస్తానుండండి." కుడుతున్న చొక్కాను అక్కడే కుర్చీలో వదిలేసి వంటింట్లోకి వెళ్ళింది.

ఓ చేత్తో పకోడీలూ, రెండో చేత్తో నీళ్ళ గ్లాసూ పట్టుకొని ఆ గదిలోకి రాబోయిన అరుణ, భర్త కెవ్వుమనడంతో ఆ వైపు చూసింది.

"ఛీ... ఛీ... ఓ పద్ధతి లేదు. ఎక్కడి వస్తువులక్కడ వదిలెయ్యడమే!" పిర్ర తడుముకొంటూ క్రోధంగా అన్నాడు రామారావు భార్య వైపు చూస్తూ.

అరుణ వంటింట్లోకి వెళ్ళగానే ఆ గదిలో ఉన్న కుర్చీలో చూసుకోకుండా కూర్చున్న రామారావుకు, అరుణ అదే కుర్చీలో చేస్తున్న పని ఆపేసి, వదిలేసిన చొక్కాకున్న సూది గుచ్చుకొంది. అరుణ ఏమీ మాట్లాడకుండా టేబిల్ మీద ఉంచింది పకోడీల పళ్ళెం, మంచినీళ్ళ గ్లాసూ.

"వెధవ సంత...." గొణుక్కుంటూ ప్లేట్లోని పకోడీ తీసి నోట్లో వేసుకున్నాడు. ఆకలి మీద ఉన్నాడేమో సగం ప్లేటు ఖాళీ చేసే వరకూ ఏమీ మాట్లాడలేదు.

సగం తినడం పూర్తయ్యాక, "ఎప్పటివి ఈ పకోడీలు? ఇవ్వాళే చేశావా లేకపోతే నా బాధ పడలేక ఎప్పుడో చేసినవి నా మొహాన్న తగలేశావా?" అన్నాడు రామారావు.

ఆకలి తీరే వరకూ ఏమీ మాట్లాడకుండా తిని, ఆఖరున అతడు చేసిన వ్యాఖ్యానానికి భర్తను ఏమనుకోవాలో అర్థం కాలేదామెకు.

"అవేం మాటలండీ... మీరొచ్చే ముందే చేశాను. మీరు అయిదు గంటలకు వస్తారని తెలిసి కూడా ఎప్పుడో ఎందుకు చేసి ఉంచుతానూ?"

"మరి ఇంత చల్లగా ఉన్నాయేం?" కళ్ళు చిట్లించి అన్నాడు రామారావు.

"సరేలెండి, ఇహ నుంచి మీరొచ్చాకే చేస్తాను. ఈ సారిలా జరగనివ్వను."

"ఎప్పుడూ ఉన్న ఏడుపేగా?" మంచినీళ్ళు గటగటా త్రాగి బ్రేవ్‌మని త్రేన్చాడు రామారావు.

* * * *

"ఏవండీ ఈ చీర బాగుందా?"

"ఊఁ"

"మిమ్మల్నే – నా వైపు చూసి చెప్పండి." అంది శాంతి.

తలెత్తి భార్య వైపు చూసి, "ఆఁ" అని మళ్ళీ పేపర్ చదవడంలో మునిగిపోయాడు శ్రీనివాస్.

"హుఁ.... ఇవ్వాళ పండగకదా, నేను నాల్రోజులు ఊళ్ళోని షాపులన్నీ తిరిగి షాపు వాళ్ళచేత నానా మాటలూ పడి సెలెక్ట్ చేసి కొనుక్కొచ్చిన చీర కట్టుకొని ఎలా ఉందని అడిగితే ముక్తసరిగా, ఊఁ, ఆఁ.... అంటారా? మీ కసలు నేను మీ భార్యననే లక్ష్యం ఉందా?"

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని కూలంకషంగా చర్చించి వ్రాసిన ఓ ప్రముఖుడి వ్యాసాన్ని చదువుతున్న శ్రీనివాస్‌కు భార్య మాటలు చెవిలో ఈగ రొదపెడుతున్నట్టుగా, లెక్చరర్ క్లాసులో శ్రద్ధగా విద్యార్థులకు పాఠం అర్థమయ్యేలా చెప్పే సమయంలో, ఓ ప్రబుద్ధుడు లేట్‌గా వచ్చి "మే ఐ కమిన్ సర్?" అని అవసరంలేని అనుమతికోరి అతడి ఎటెన్షన్ పాడుచేసినట్టుగా అనిపించి, చిరాగ్గా భార్య వైపు చూశాడు.

ఆమె ముక్కు పుటాలు అదురుతున్నాయి. విశాలమైన ఆ కళ్ళలో నీళ్ళు సుడులు తిరగడం లీలగా కనిపిస్తోంది. అవమానంతో ఎఱ్ఱబడ్డ ఆమె చెక్కిళ్ళు, భర్త తనను నిర్లక్ష్యం చేశాడన్న ఆమె భావనకు ప్రతిగా ఎగిసెగిసి పడుతున్న ఉచ్ఛ్వాస, నిశ్వాసాల తాలూకు అవయవాలూ ఇవన్నీ చూశాక తనకా సమయంలో పేపర్ చదివే యోగం లేదని గ్రహించి, చేతిలోని పేపర్‌ను మడిచి పక్కన పెట్టి కళ్ళజోడు సవరించుకొని, మెప్పుకోలుగా భార్య వైపు చూస్తూ అన్నాడు, "ఏవిటి అడుగుతున్నావ్? చీరకదూ? ఓహ్ సూపర్బ్ చాలా బాగుంది. నువ్వే సెలెక్ట్ చేశావ్ కదూ, చాలా బాగుందోయ్."

భర్త చేస్తోన్న పనిని ఆపించి అతడి దృష్టిని తన వైపు మరల్చుకొన్నందుకు పొంగి పోయింది శాంతి. అయినా ఆ పొంగు పైకి కనబడితే భర్త మళ్ళీ పేపర్‌లో తల దూర్చేస్తాడని ఆమెకు అనుభవపూర్వకంగా తెలుసు కనుక, ఆ పొంగును పైకి కనబడ నివ్వకుండా, "ఇప్పటి కర్థమైందన్న మాట. నేను అరగంట నుంచీ మొత్తుకొంటోన్న విషయం?" అంది నిరసనగా.

శ్రీనివాస్ ఏమీ మాట్లాడ లేదు. చాలా మితభాషి అతడు. ఆఫీస్‌లో గానీ, బయటగానీ ఎవరితోనూ అవసరానికి మించి ఒక్కమాట కూడా మాట్లాడడతడు. అతడి కప్పుడప్పుడూ అనిపిస్తోంటుంది – నిత్యమూ ఏదో విషయానికి వసపిట్టలా వాగే భార్యతో తనెంతో కాలం కాపురం చేయలేడేమోనని.

"పాయసం తెమ్మంటారా?" అంది శాంతి.

"ఊఁ" అన్నాడు శ్రీనివాస్.

వంటింట్లోకి వెళ్ళి మరుక్షణంలో తిరిగొచ్చి ఓ గ్లాసతడి చేతి కందిస్తూ – "ఇవ్వాళో కొత్త పద్ధతిలో చేశాను. ఎలా ఉందో చెప్పండి." అంది శాంతి అతడి సరసనే కూర్చుంటూ.

త్రాగడం మొదలు పెట్టిన కొద్ది నిమిషాల్లోనే అతడి మొహం చేదుగా అయింది. అదేమాట పైకి అంటే ఆమె వాక్ప్రవాహానికి అడ్డుండదని తెలిసిన వాడవడం చేత భార్య మొహంలోకి చూసి ఇబ్బందిగా

నవ్వాడు.

తమ ధోరణి తమదే తప్ప ఎదుటివారి మనసులో ఏముందో ఆలోచించడానికి ప్రయత్నించని చాలా మంది లాంటిదే అయిన శాంతి, భర్త నవ్వును తన పాకశాస్త్ర ప్రావీణ్యానికో మెరిట్ సర్టిఫికెట్‌గా భావించి –

"బాగుంది కదూ? ఇందులో సేమ్యాగానీ, సగ్గుబియ్యంకానీ వేయలేదు. జీడిపప్పు కూడా వేయలేదు. అయినా బాగుందంటే ఇది నిజంగా నా గొప్పే కదూ?" అంది.

భార్య మాటలు విన్న శ్రీనివాస్ ఉలిక్కిపడ్డాడు. సేమ్యావాడక, సగ్గుబియ్యమూ ఉపయోగించకుండా భార్య పాయసం తయారు చేసిందంటే వాటి బదులు అందులో ఏం వేసిందో అర్థం కాలేదు. పోనీ పాలైనా పోసిందా? అని అనుమానం వచ్చిందతడికి.

భర్త మనసులోని ఊహలను చదివినట్టే అంది శాంతి "ఆశ్చర్య పోతున్నారు కదూ? అందులో పాలు కూడా పొయ్యలేదు నేను."

నిజంగా ఆశ్చర్యపోయాడు శ్రీనివాస్.

అప్పుడంది శాంతి "చిక్కటి గంజిలో ఓ పాల చుక్కా, చిటికెడు పంచదారా వేసి తీసు కొచ్చాను. మీ తెలివితేటలు పరీక్షిద్దామని. మీ మొహానికి ఆ మాత్రం తెలివితేటలు ఉంటే ఇంకేం?"

భర్త చేతిలోని గ్లాసు లాక్కొని, లోపలికి వెళ్ళి మరో గ్లాసుతో తిరిగొచ్చింది శాంతి.

ఆమె మళ్ళీ తెచ్చిన గ్లాసు వైపు అనుమానంగా చూశాడు శ్రీనివాస్. శాంతి అతడి వైపు చూసి నవ్వుతూ అంది – "ఈసారి భయపడకండి. ఇది నిజంగా పాయసమే! ఇంకెప్పుడూ అలా మూగిగా కూర్చోకండి. మీరు మౌనంగా ఉంటే నేనేమేం చేస్తానో మీకు తెలియ జెప్పటందు కిది శాంపిల్ మాత్రమే."

భార్య హాస్యప్రయత్నానికి, తెలివి తేటలకు ఆమెను అభినందించకుండా ఉండలేక పోయాడు తన మనసులో. కాని అతడిలో ఉన్న డిఫెక్ట్–మనసులోని భావం పైకి చెప్పుకోలేక పోవడం. ఇపుడు నిజంగా అతడికి భార్య నభినందించాలని ఉన్నా ఆ భావాన్ని వ్యక్తం చేయలేక పోయాడు. ఎంత ప్రయత్నించి కూడా అందుకే చిరునవ్వు నవ్వాడు, అదే నా అభినందన అన్నట్టుగా.

భార్యలా చకచకా మాట్లాడాలని, చక్కగా సంభాషించాలని అతడికి ఉంది మనసులో. కాని క్రియారూపంలో పెట్టలేక పోతున్నాడతడు. భార్య డామినేషన్ వలన.

★ ★ ★ ★

"జీతం వచ్చి వారం రోజులేగా అయింది? మీ కిచ్చిన వందా అప్పుడే ఖర్చు పెట్టేశారా? అప్పుడే నా దగ్గర చేయి చాపుతున్నారూ?" భర్త మొహంలోకి చూస్తూ అంది రాజేశ్వరి.

భార్య సూటి ప్రశ్నకు తడబడ్డాడు సుధాకర్. పెళ్ళైన కొత్తలో భర్త ఆదాయం, ఇంటి ఖర్చు వివరాలేమి పట్టించుకోక పోయినా, క్రమేణా తనలా పట్టించుకోక పోవడం వల్ల, నెలాఖర్లో ఇల్లు గడవడానికి పొరుగిళ్ళ వాళ్ళను నిత్యావసర వస్తువుల కోసం దేబిరించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో, కర్తవ్యం గుర్తు తెచ్చుకొని భర్తతో ఒక ఒప్పందాన్ని చేసుకుంది రాజేశ్వరి.





భర్త జీతం రాగానే తన ఖర్చులకు వంద రూపాయలు మాత్రం ఉంచుకొని మిగిలింది భార్య చేతిలో పెడతాడు సూక్ష్మంగా చెప్పాలంటే ఇది ఆ ఒప్పందం.

వివరంగా చెప్పాలంటే తన కిచ్చిన వంద రూపాయల్లోనే సిగరెట్లూ, షికార్లూ, ఇటువంటివి సరిపెట్టుకోవాలి సుధాకర్. మిగిలిన డబ్బంతా రాజేశ్వరి అధీనంలో ఉంటుంది.

ఇల్లు నడపడం, మిగిలిన డబ్బు భవిష్యత్తు కోసం దాచడం, ఆమె పనులు. భర్తను ఈ మేరకు ఒప్పించడానికి చాలా కృషి చేసింది రాజేశ్వరి.

"అడ్డూ ఆపూ లేకుండా ఖర్చు చేస్తే, రేపు పిల్లల్ని చూసే దిక్కు ఉండదనీ, అంతగా ఖర్చు పెట్టడానికి అలవాటు పడిన మనిషి అసలు పెళ్ళే చేసుకోకుండా ఉండవలసిందనీ, పెళ్ళి చేసుకున్నాడు గనుక- ఆ తరువాత పిల్లలు పుట్టడం కూడా జరిగి పోయింది కాబట్టి, పెళ్ళానికీ, పిల్లలకూ ఏ లోటూ రాకుండా చూసుకోవడం మీ కనీస ధర్మం అని రోజూ నొప్పి పుట్టేలా ఉపన్యాసా లిచ్చి, భర్తను లొంగదీసి ఆ ఒప్పందానికి సుముఖుణ్ణి చేసింది.

సుధాకర్‌కూ వ్యసనా లేమీ లేవు సిగరెట్లు కాల్చడం తప్ప. త్రాగుడు అలవాటు లేదు. పేకాడ్డం చేతకాదు. డబ్బు లిచ్చి సుఖం కొనుక్కోవలసిన అవసరం అతడి కింతవరకూ రాలేదు రాజేశ్వరి అతడి భార్య కావడం వలన.

కానీ అతడి చేతిలో డబ్బు మంచినీళ్ళలా ఖర్చవుతుందంటే అందుకు కారణం అతడి ఫ్రెండ్స్ సర్కిల్. వాళ్ళతో కలిసి ఊళ్ళు తిరుగుతాడు, సినిమాలు చూస్తాడు, హోటెళ్ళ చుట్టూ తిరుగుతూ ఉంటాడు. అందువల్లే అతడి చేతిలో ఎంత డబ్బైనా నిలవడం లేదు.

ప్రతి నెలా అనుకుంటా డతడు – తన చేతి కొచ్చిన వంద రూపాయల్నూ నెలాఖరు వరకూ జాగ్రత్తగా వాడుకోవాలనీ. కానీ అది అనుకోవడంగానే మిగిలిపోతొం దతడికి. ఈ సారి అలాగే అయింది.

నిన్నటివరకూ జాగ్రత్తగా ఖర్చుపెట్టి సాయంత్రం ఇంటి కొచ్చేముందు స్నేహితులు బలవంతం చేస్తే హోటెల్ కెళ్ళాడు. హోటెల్ బిల్ ఎప్పుడూ అతడే ఇస్తూండడం వలన, బిల్ పే చేస్తానని ఏ స్నేహితుడూ ముందుకు రాలేదు.

ఆ తరువాత సినిమా అన్నారు. తన స్నేహితులంతా థియేటర్ ఆవరణలో చూడబోయే సినిమా తాలూకు స్టిల్స్ చూస్తోంటే, టికెట్స్ తీయడం అతడికి తప్పలేదు.

సినిమా అయ్యాక, "ఇప్పు డిళ్ళ కెళ్ళి పెళ్ళాలనేం ఇబ్బంది పెడతాంలే గురూ." అని అంతా మళ్ళీ ఓ హోటెల్‌లోకి దూరారు.

అతడికి త్రాగడం అలవాటు లేకపోయినా, అతడి మిత్రుల్లో ఒకరిద్దరికి బయట మంచు కురుస్తున్నా చల్లని బీరు సేవించే అలవాటుండడంతో మిగిలిన ఆ కాస్త డబ్బూ అతడి చేతుల్లోంచి బీరు సీసాల్లోకీ, నాన్‌వెజిటేరియన్ డిష్‌ల్లోకీ చేరుకొంది.

అందుకే మర్నాడడిగాడు రాజేశ్వరిని ఆ రోజు ఖర్చుల కోసం.

రాజేశ్వరి కతడి బలహీనత తెలుసు. భర్త తలచుకొంటే తనను లెఖ్ఖ చెయ్యకుండా మొత్తం డబ్బు అతడే ఖర్చు పెట్టుకోవచ్చు. కానీ అతడలా చెయ్యకుండా, తన మాటకు విలువిచ్చి అతడి సంపాదనలోని డబ్బుకోసం తన నభ్యర్థించడం- ఆమెకు భర్త మీద గల అభిమానాన్ని రెట్టింపు చేస్తోంటుంది. ఆ సమయాల్లో ఓ ప్రక్క భర్తలో తనాశించిన పొదుపరితనం ఇంకా రాలేదనిబాధగా ఉన్నా. .

అందుకే అంది, "సరే మొత్తం డబ్బు మీకు ఒక్కసారే ఇచ్చే అలవాటుకు ఈ నాటితో స్వస్తి. ఇదివరకు మీ నెల ఖర్చులకు వంద రూపాయలు కదా ఇస్తున్నాను? ఈ రోజు నుంచి అది నూట ఇరవైకి పెంచుతున్నాను, అంటే రోజుకు నాలుగు రూపాయ లన్నమాట."

ఇంట్లోకి వెళ్ళి నాలుగు రూపాయలు తెచ్చి భర్త చేతిలో పెట్టి – "మళ్ళీ రేపు." అంది రాజేశ్వరి.

ఆమాత్రానికే సంతోషించి భార్యను కౌగలించుకో బోయాడు సుధాకర్.

* * * *

అర్ధ రాత్రి ఇంటికొచ్చిన మురళి, తలుపు తీసిన భార్యను చూసి జాలి పడ్డాడు. అతడలా జాలిపడడానికి కారణం అతడంతవరకూ వేరేచోట, పడక గదిలో భార్యతో తీర్చుకోవాల్సిన అవసరాన్ని తీర్చుకొని రావడమే.

అతడికోవైపు బాధగా ఉంటుంది తన చర్యల నేనాడూ నిరసించని భార్యను చూసి. మొదట్లో తెలియకపోయినా తరువాత్తరువాత తన చిల్లర వేషాలు భార్యకు తెలిసే ఉంటాయని అతడికి బాగా నమ్మకం. అయినా ఆ బలహీనత నుంచి బయటపడలేక పోతున్నాడు.

తను తిరుగుబోతని తెలిసినా చలించని భార్య అంటే అతడి కపరిమితమైన అనురాగం. భర్త మనసులో తన మీద ఉన్న అనురాగా న్నాధారం చేసుకొని అతడి చర్యల నాపే ప్రయత్నం రాధ ఏనాడూ చేయలేదు. ఆమె అలా ప్రయత్నించక పోవడమే రోజు రోజుకూ ఆమె పట్ల మురళికి అనురాగం అధికం కావడానికి కారణం కావచ్చు.

బయటి వ్యక్తులతో అనుభవం పొంది బయటకు వచ్చిన ప్రతిసారి అలా చేయకూడదని అనుకుంటూనే ఉంటాడు మురళి. ఆ హేంగోవర్ అలా రెండు మూడు రోజు లుంటుంది. తర్వాత మళ్ళీ మామూలే. అతడి జారతనం, ఆమె పాతివ్రత్యం చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయి ఇన్నాళ్ళనుంచీ.

మర్నాడుదయం భార్య ఇచ్చిన కాఫీ త్రాగుతూ ఆలోచనలో పడ్డాడు మురళి. తన అక్క అరుణ శాంతానికి ప్రతిరూపం అయితే ఆమె భర్త రామారావు విశ్వామిత్రుడి వారసుడు.

తన అన్న శ్రీనివాస్ మాటలు రాని బొమ్మయితే అతడి భార్య శాంతి వసపిట్ట. తన పిన్ని కూతురు రాజేశ్వరి గృహ పొదుపు విభాగానికి అధ్యక్షురాలైతే ఆమె భర్త సుధాకర్‌కు, మంచినీళ్ళకూ, డబ్బుకూ తేడా తెలియదు.

తను వ్యభిచారి అయితే తన భార్య రాధ పరమ సాధ్వీమణి. సృష్టి ఎంత చిత్రమైనది! "మారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్" అన్నది కరక్టేనా? సృష్టిలో విరుద్ధ స్వభావాలు గల వ్యక్తులు జంటలుగా కలప బడడమే ఆ నానుడి వెనుక ఉన్న సూత్రమా?

నిజంగా సృష్టి ఎంత గొప్పది? తమ ప్రమేయం లేకుండానే విభిన్న దృక్పథాలు గల ఇద్దరు వ్యక్తులు భార్యాభర్తలు కావడం వల్లనే వారి వైవాహిక జీవితం సమతూకంగా ఏ ఒడిదుడుకులూ లేకుండా సవ్యంగా సాగుతోందా?

ఆలోచిస్తున్న మురళి ఉలిక్కి పడ్డాడు. అతడలా ఉలిక్కి పడడానికి కారణం- అతడి కా సమయంలో రమణారావు గుర్తుకు రావడమే. ఆ వెనువెంటనే రమణారావు భార్య జ్యోతి మెదిలిందతడి మదిలో.

రమణారావు సన్నగా రివటలా ఉంటే అతడి భార్య జ్యోతి కండపుష్టిగా ఉంటుంది. రమణారావు మురళి కొలీగ్ కూడా. ఓసారి కొలీగ్స్ అందరూ మందుపార్టీ చేసుకొని ఆ అర్ధరాత్రి ఎవరికో మనసు పుట్టగా అప్పటికప్పుడు ఓ అమ్మాయిని రప్పించా రక్కడికి. అందరిలోకీ ఏ అలవాటూ లేని అర్భకుడు రమణారావే. అతడి నాట పట్టించాలని, అతడు మొత్తుకుంటున్నా వినిపించుకోకుండా ఓ గదిలోకి తోశారు, ఆ అమ్మాయితో సహా.

ఓ పదిహేను నిమిషాల తర్వాత ఆ అమ్మాయి బయటి కొచ్చింది. అంతా ఆత్రుతగా ఆమె చుట్టూ మూగారు. ఆమె విసుగ్గా గదిలోకి చూపించింది. అంతా లోపలికి వెళ్ళి చూస్తే గదిలో ఓ మూలగా కళ్ళు మూసుకొని ముడిచి పెట్టుకొని పడుకున్న రమణారావు కనిపించాడు.

అతణ్ణి లేపబోతే కళ్ళు తెరవకుండానే- "ఊహుఀ! నాకు భయం, నేనలాంటి వాణ్ణి కాదు. ప్లీజ్! నన్ను వదిలేయండి, ప్లీజ్, ప్లీజ్...." అన్నాడు.

విషయం అర్థమై అంతా పగలబడి నవ్వేశారు. "వెధవా! ఆడదంటే అంత భయపడే వాడివి, ఇంట్లో పెళ్ళాన్నెలా ఏడుస్తున్నావ్‌రా?" అన్నాడు కూడా ఓ మిత్రుడు వచ్చిగా.

వాళ్ళ నవ్వులకు కళ్ళు తెరిచి– "హమ్మయ్య....

ఆడపిల్ల - అగ్గిపుల్ల

ఈ దేశంలో
అగ్గిపుల్లలాటిదే
ఆడపిల్ల కూడా!
ఏ చిన్న తాకిడికైనా
వెలుగుతుంది
ఏ గాలి అలకైనా
ఆరిపోతుంది.

-కొంపెల్ల విశ్వం

మిరా! భయపడి చచ్చానురా, నా కొద్దంటున్నా వినిపించుకోకుండా దాన్ని గదిలో పెట్టి తలుపేశారు. చూడండ్రా నా చొక్కా చింపేసింది." అంటూ అమాయకంగా చిరిగిపోయిన చొక్కా చూపించాడు రమణారావు.

ఆ సంఘటన గుర్తొచ్చింది మురళికి. అవకాశం ఉన్నా వ్యభిచారం చేసే ధైర్యం లేని ఆ చవట ఆ రమణారావు. సో. తన సిద్ధాంతం ప్రకారం అతడి భార్య ఎటువంటిదై ఉండాలి హుషారుగా ఈల వేశాడు మురళి.

"ఛెళ్" మన్న చెంపను తడుముకొంటూ నిలబడ్డాడు మురళి, జ్యోతి ముందు.

జ్యోతి కళ్ళలో నిప్పులు కురిపిస్తూ అంది, "వెధవా, డబ్బిచ్చి రోజుకో దానితో కులుకుతున్నా నీ రోగం తగ్గలేదా? చివరకు సంసారుల్ని కూడా పాడు చేస్తేనే గానీ నీ కోరిక చావదా? నీ వేషాలకు అంతేముంది? అయినా నేను లొంగుతానని ఎలా అనుకున్నావ్?

నా భర్త మెత్తగా ఉదాశీనంగా ఉంటారు కదా అని, నీ రసికత్వానికి మురిసి పోతా ననుకున్నావా? మీరంతా ఓ రోజు ఆయన్ని బలవంతం చేసి ఓ సానిదాన్తో గదిలోకి పంపించిన విషయం నా కానాడే చెప్పారాయన!

అప్పటి నుంచి నీ మీద కన్నేసి ఉంచాను– అవకాశం వచ్చినపుడు ఓ దులుపు దులుపుదామని. నీ అంతట నువ్వే వచ్చావ్! ఆ రోజు ఆయన దానితో ఇదవ్వడానికి సిగ్గు పడ్డారు కనుక, ఇంట్లో కూడా అలాగే ఉంటారని, ఆ లోటు పూరిద్దామని వచ్చినట్టున్నావు పాపం!

నీ పెళ్ళాం మంచిది, నోరు లేనిది కనుక నీ బుద్ధికి సరిపెట్టు కొంటోంది. నీ పెళ్ళాం స్థానంలో నేనుంటే మర్నాడే నీకు బుద్ధొచ్చేలా చేసే దాన్ని. వెళ్ళు, ఇంకెప్పుడూ ఇటువంటి ప్రయత్నం చెయ్యకు. అమాయకురాలైన నీ భార్య మొహం చూసి నిన్నల్లరి చేయకుండా వదిలేస్తున్నాను."

అయిదు వేళ్ళూ తేలిన చెంపను ఓ చేత్తో దాచుకుంటూ ఇంట్లోంచి బయట పడ్డాడు మురళి. తన ఎనాలిసిస్ ఇంత ఘోరంగా దెబ్బ తింటుందనుకోలే దతడు. తన విశ్లేషణ ప్రకారం– మొగుడికీ, పెళ్ళానికీ ప్రవర్తనలో పూర్తి వ్యత్యాస ముండాలి.

తన సిద్ధాంతం ప్రకారం రమణారావ్ ఇంత చవట అయినపుడు జ్యోతి పతివ్రతగా ఉండడాని కెంత మాత్రమూ వీలు లేదు. రమణారావు బయట ఆడవాళ్ళ ముందు పిల్లి అయినా ఇంట్లో పులేమో?

అలాగే తన అక్క అరుణలోని శాంతం. రామారావుతో పెళ్ళయ్యాకనే ఆమెలో చూస్తున్నాడు తను. చిన్నపుడు తనతో దెబ్బలాడడం, తామిద్దరూ ఒకరి నొకరు కొట్టు కోవడం గుర్తొచ్చింది.

అప్పట్లో అరుణ అందరి లాంటిదే. కానీ భర్త దూర్వాసుడవడంతో అతడి కనుగుణంగా శాంత గుణాన్నలవరచు కొంది. శ్రీనివాస్ కూడా పెళ్ళికి ముందు ఇంత మూగిగా ఉండేవాడు కాదు. కానీ అతడు మాట్లాడవలసిన మాటలు కూడా భార్యే మాట్లాడడంతో అతడి కవకాశం లేక మౌనంగా ఉంటున్నాడు.

దెన్.... రాజేశ్వరి, చిన్నపుడు బట్టలకోసం, సినిమాలు చూడ్డానికి తన పిన్ని దగ్గర, బాబాయి దగ్గర ఎంత గొడవ చేసేది? సుధాకర్‌లోని దుబారాతనం ఆమెకు పొదుపు నేర్పింది.


తను వ్యభిచారి అయినా తన భార్య పాతివ్రత్యాని కేం భంగం కలుగలేదే? ఏమో ఆమె మనసులో ఏముందో ఎవరికి తెలుసు? తన ప్రవర్తన ఇంతవరకూ సహించగలిగే హద్దుల్లోనే ఉందేమో? ఆ హద్దులు తను దాటానని ఆమె అనుకొంటే, అప్పుడు... ఇక ఊహించలేక పోయాడు మురళి.

తన జనరలైజేషన్ తప్పు. ఎదుటి వారిలోని లోపాలను తమ ప్రవర్తన ద్వారా కాంపెన్సేట్ చేసే విషయంలో భాగంగానే తన అక్క అరుణ, అన్న శ్రీనివాస్, పిన్ని కూతురు రాజేశ్వరి తమ తమ సహజగుణాలను కొంతవరకూ పక్కకు నెట్టారు అంతే!

అవసరం వారినలా ప్రవర్తించేలా చేసింది. ఇది అర్థం కావడానికి తను చెల్లించిన మూల్యం ఓ చెంప దెబ్బ. అయినా తన కర్థంగాని విషయం ఇంకా ఏదో ఉన్నట్టే ఉంది.

"మరో చెంప దెబ్బ తింటేనేగానీ ఆ అనుమానం పూర్తిగా తీరదేమో?" అనుకున్నాడు మురళి. □

ఇ'వేమన'పద్యాలు



చక్కెర గలుపుక తిన్నన్
ముక్కున తవుడైన లెస్స మోహముగలచో
వక్కరపు బానిసైనను
మక్కువతో దివ్యభామ మణియగు వేమా.

"అడవి రాజా"గా శోభన్‌బాబు

"శోభన్‌బాబు నటించే మొదటి జంగిల్ పిక్చర్. వన్య సంరక్షణ చేసి మన దేశ సంపదను కాపాడాలనే బాధ్యత గల ఒక ఫారెస్ట్ ఆఫీసర్‌కూ, ఆ అడవిలోని జంతువులకూ మధ్య ప్రేమానురాగాలు.... ప్రేమించిన వ్యక్తి కోసం కన్న వాళ్ళని కాదని అడవిలో భర్తతో కాపురం పెట్టే పడతి.... వీళ్ళ చుట్టూ కథ తిరుగుతుంది. ముదుమలై అడవుల్లో ఎన్నో సెట్టు నిర్మించి షూట్ చేశాం. జూలై 1 నుంచి 15 వరకు చివరి షెడ్యూల్‌ను పూర్తి చేశాం" అన్నారు కె. మురళీ మోహనరావు. ఈయన దర్శకత్వంలో కైకాల సత్యనారాయణ సమర్పించే ఫై చిత్రంలో శోభన్‌బాబు, రాధ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నూతన్ ప్రసాద్, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, రాళ్ళపల్లి, వీరభద్రరావు, మాడా, శ్రీలక్ష్మి, కాకినాడ శ్యామల, మాస్టర్ రాజా నటించారు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. హరి, భాస్కరరాజు, సతీష్, నాగేశ్వరరావు, కోటీశ్వరరావు, సత్యం, కుమార్, సాహుల్, శ్రీనివాసరావు, జ్యోతేంద్ర ప్రభృతి సాంకేతికవర్గంతో కె. నాగేశ్వరరావు నిర్మాత.

క్రాంతికుమార్ దర్శకత్వంలో "శ్రావణ మేఘాలు" ఆగస్ట్ విడుదల

అంతర్యుద్ధాన్ని వెళ్ళగ్రక్కి వెళ్ళగ్రక్కలేని మూడు ముచ్చటైన పాత్రలు. అందుకే వర్షించి

సినిమా

సినీషాట్

-జి.వి.జి.

వర్షించలేని 'శ్రావణమేఘాలు' పేరు పెట్టడం జరిగింది. ఒక నాయకుడు ఇద్దరు నాయికల చుట్టూ జరిగే విచిత్రమైన కథ. పెళ్ళాడిన ఓ పిచ్చి భార్య. పరిస్థితుల ప్రభావం వల్ల ప్రేమించి పెళ్ళాడిన మరో యువతి. భర్తగా ఇటు భార్యకు, అటు రోగికి తన జీవితాన్నే పరీక్షకు పెట్టుకున్న పాత్రలో మురళీమోహన్ సుపర్బ్‌గా నటించారు లక్ష్మి, భానుప్రియ కూడా పోటీపడి నటించారు." అన్నారు క్రాంతికుమార్. ఈయన దర్శకత్వంలో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మించిన శ్రీ జయభేరి ప్రొడక్షన్స్‌వారి ఫై 11వ చిత్రంలో శుభలేఖ సుధాకర్, శుభ, బేబీ అను, విశాఖపట్నంలోని కళాకారులు పాల్గొన్నారు. గణేశ్‌పాత్రో మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, శివశంకర్ నృత్యాలు, రాజేంద్ర సంయుక్త దర్శకత్వం, జి. వి. సుబ్బారావు ప్రొడక్షన్స్‌తో కిశోర్ నిర్మాణ సారథి. మురళీమోహన్ సమర్పణ.


కృష్ణ సమర్పణలో "నా పిలుపే ప్రభంజనం"

సరికొత్త సంచలనం సృష్టించబోయే పద్మాలయావారి ఫై రాజకీయ విప్లవాత్మక చిత్రం మూడొంతులకు పైగా తయారైనట్టు నిర్మాత జి. ఆదిశేషగిరిరావు తెలియ జేశారు. కృష్ణ, కీర్తి, చంద్రమోహన్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, గొల్లపూడి మారుతీరావు, కోట శ్రీనివాసరావు, జె. వి. సోమయాజులు, పి. ఎల్. నారాయణ, సాక్షి రంగారావు, డాక్టర్ శివప్రసాద్, మాడా, రాజ్యలక్ష్మి, తులసి, సంగీత, నిర్మల, వై. విజయ వగైరా తారాసందోహం. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ జి. హనుమంతరావు స్క్రీన్‌ప్లే సమకూర్చారు. రాజ్- కోటి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కళాధర్ శిల్పం, శ్రీనివాస్ నృత్యాలు, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు. మదన్‌మోహన్- వలి సహకార దర్శకత్వం, కోటగిరి గోపాలరావు కూర్పుతో పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వం నెఱపుతున్నారు. సమర్పణ: కృష్ణ.


"సక్కనోడు"లో శోభన్‌బాబు, విజయశాంతి



"తండ్రీ కొడుకుల ఛాలెంజ్"లో సుమలత, కృష్ణ




సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది
"తెలిసే చెప్తున్నా. సర్ఫ్ కొనడంలో ఉన్నంత వివేకం మరి దేనిలోనూ లేదు. దీని పవర్ ప్యాక్డ్ ఫార్ములా సామాన్యం కాదు— ఉప్పొంగే శక్తి! మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుంది!"
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి! దీని వల్ల ఎంత ఎక్కువ ప్రయోజనమో గ్రహించారా మీరు? కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది, పైగా వాటిని సంరక్షిస్తుంది. అంచేత అవి కొత్త వాటిలానే కన్పిస్తూంటాయి. అంటే ఎప్పటికప్పుడు ఆదా— లెక్క కట్టి చూసుకోండి. సర్ఫ్, డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అందుకే అన్నాను నేను".
సరే లలితగారూ, కాని అందుకు సర్ఫ్‌లో ఉన్నది ఏమిటి?
"ఎంతో ఉంది! ఒక కిలో మామూలు రకం పౌడరు ఎంత ఉంటుందో, అంత పౌడరు ½ కిలో సర్ఫ్ ప్యాకెట్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో మామూలు రకం పౌడరు ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట. చూశారా, సర్ఫ్ నుంచి మీరు ఎంత విలువ పొందుతున్నారో?"
ఒక కిలో మామూలు రకం పౌడరు
½ కిలో సర్ఫ్
అంటే, ఒక విధంగా, సర్ఫ్ తన ధర తిరిగి చెల్లిస్తుందన్నమాట!
"ఒక విధంగా ఏమిటి, ఎన్నో విధాలుగా! మనకు లాభమే లాభం. చౌక రకంవి కొనడంలోనూ మంచి నాణ్యమైనది కొనడంలోనూ ఎంతో తేడా ఉంది. అందుకే అంటాన్నేను, సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉందని."
POWER PACKED
Surf
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తులు
LINTAS SU 351 2/720 TL



"మజ్ను" షూటింగ్ ప్రారంభంలో అక్కినేని, అన్నపూర్ణ, నాగార్జున, దాసరి, దాసరి పద్మ తదితరులు

సంగీత రసాత్మక ఆధునిక కావ్యం "మజ్ను"

'లైలామజ్ను' జగమెరిగిన పేరు. ప్రేక్షకులకు నచ్చిన పేరు. అందుకే ఆ రోజుల్లో దిగ్విజయాన్ని సాధించింది.

దర్శకరత్న దాసరి తారక ప్రభు పతాకంపై నిర్మిస్తున్న "మజ్ను" ఆ 'మజ్ను' కాదు. ఆ 'లైలామజ్ను'కు, యీ "మజ్ను"కి సంబంధం లేదు. ఇదొక విషాద ప్రేమకథ... సంగీత రసాత్మక ఆధునిక కావ్యం. దాసరి మలచిన మరో చక్కని ప్రేమ కథా చిత్రం. ఇంత వరకూ దాసరి నారాయణరావు దర్శకత్వంలో రూపొందిన 93 చిత్రాలకు, 94 వ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న మజ్నుకు ఎంతో వ్యత్యాసముంది. తన దర్శకత్వంలోని 93 చిత్రాల కన్నా ఎంతో వైవిధ్యంతో కూడిన చిత్రకథ. ఒక్క మాటలో చెప్పాలంటే "ఇలాంటి ఇతివృత్తం గల చిత్రానికి దర్శకత్వం వహించడం ఇదే నాకు మొదటి సారి." అని దర్శకులు దాసరి అన్నారు.

నటసామ్రాట్ అక్కినేని ... దర్శకరత్న దాసరి నారాయణరావుల కాంబినేషన్‌లో ఎన్నో చిత్రాలు విజయవంతమయ్యాయి. అందుకే యీ జంట అపూర్వమైన కాంబినేషన్‌గా వుంది. అక్కినేని తనయుడు నాగార్జున ఇప్పుడు నాయకుడై తండ్రి పేరును మరింత పటిష్ఠం చేసాడు. చి. నాగార్జున దాసరి నారాయణరావు దర్శకత్వంలో మొదటిసారిగా నటిస్తున్న "మజ్ను" జూలై 21 న హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోస్‌లో వైభవంగా ప్రారంభమైంది. యీ చిత్రం షూటింగ్ ప్రారంభం కావడంతోనే వరుణుడు పులకించాడా అన్నట్లు వర్షాన్ని కురిపించి తన ఆనందాన్ని చూపాడు.

'మజ్ను' షూటింగ్ ప్రారంభంలో ఓ విశేషం వుంది. కన్నతల్లి శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ తనయుడు నాగార్జునపై తొలి క్లాప్ యిస్తే మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. 2 లక్షల వ్యయంతో నిర్మించిన గిటార్ సెట్‌లో –

"నేనే నేనే నేనే హీరో
నేనే లేనా మీరే జీరో"

నాగార్జున నృత్యం చేస్తూ పాడుతూంటగా దర్శకరత్న దాసరి తొలి షాట్‌ని చిత్రీకరించారు.

"ప్రేమించి పెళ్ళి చేసుకుంటేనే ప్రేమ కాదు. పెళ్ళి కాకుండానే ప్రేమకు చక్కని విలువ నిచ్చే పాత్ర యీ చిత్రంలోని 'మజ్ను పాత్ర.' "ప్రేమకు మరణం లేదు. మరణానికి కారణం ప్రేమ కారాదు" అని యీ చిత్రకథ చెబుతుంది. లవ్ విత్ ట్రాజడీతో సాగుతుంది చిత్రం. ఇది మ్యూజిక్ ఓరియంటెడ్ చిత్రం కాబట్టి లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో మహబూబ్ స్టూడియోస్‌లో పాటల్ని రికార్డ్ చేసాము. 12 నిమిషాల పాటు సాగే "లైలామజ్ను" బేలే యీ చిత్రంలో వుంటుంది. జూలై 21 నుంచి 31 వరకూ తొలి షెడ్యూల్ చేసి తిరిగి ఆగస్టు 21 నుంచి 31 వరకూ అన్నపూర్ణా స్టూడియోస్‌లోనే రెండవ షెడ్యూల్ చేస్తాము. సెప్టెంబర్ 15 నుంచి నెలాఖరు వరకూ జరిగే షూటింగ్‌తో చిత్రం పూర్తి అవుతుంది. నవంబర్ 14న చిత్రాన్ని విడుదల చేస్తాము. సంగీతం కోసం యీ చిత్రానికి 10 లక్షలు ఖర్చు పెడుతున్నాము." అని చిత్రంలోని విశేషాల్ని వివరించారు దాసరి నారాయణరావు.

నాగార్జున సరసన రజని, మూన్‌మూన్‌సేన్‌లతో పాటు మరో కొత్తమ్మాయి నాయికగా నటిస్తుంది. సత్యనారాయణ, కె. ఆర్. విజయ, గుమ్మడి, షావుకార్ జానకి, రమాప్రభ, వేలు, గొల్లపూడి, నాగేష్‌లతో పాటు మాగంటి సుధాకర్ అనే నూతన నటుడు యీ చిత్రంలో నటిస్తున్నాడు.


దాసరి పద్మ సమర్పణలో తారక ప్రభు పతాకంపై రూపొందుతున్న 9 వ చిత్రం "మజ్ను". కథ ... మాటలు.. స్క్రీన్‌ప్లే ... దర్శకత్వం – దాసరి నారాయణరావు.

–జగన్

నా మొహం సినిమాలకు పనికి రాదన్నావుగా? ఇప్పుడు చూడు! ఓ జానపదం చిత్రంలో రాక్షసుడి వేషం వెయ్యమన్నారు!



అట్లాస్



ప్రతి విడి భాగం టెక్నాలజీ చమత్కారం! అట్లాస్ గోల్డ్ లైన్.

మీ గోల్డ్ లైన్ ఏ మాత్రం లోపం లేకుండా పటిష్ఠంగా పని చేస్తోందంటే, కారణం, శిక్షణ పొంది, అనుభవం గల నిపుణులు, ఎక్కడా ఏ మాత్రం రాజీ పడకుండా, దాని నిర్మాణాన్ని పర్యవేక్షించడమే. ఒకే చోట అత్యధిక సైకిలు పార్టులు ఉత్పత్తి చేసే కంపెనీవారి కర్మాగారంలో మీ గోల్డ్ లైన్ ఉత్పత్తి అవుతోంది,

కంప్యూటర్ కౌశలం:

మీ గోల్డ్ లైన్ సరైన అలైన్‌మెంట్ ఉండేందుకు అతి ఖచ్చితంగా డిజైన్ చేయబడింది. ప్రతి గోల్డ్ లైన్‌ని పెయింట్ చేసే ముందు, దానిని కంప్యూటర్ సహాయంతో పని చేసే ఆటోమేటిక్ యంత్రం మీద ముందుగా పదును చేస్తారు. దీనివల్ల దాని మెరుపు, ఫినిష్ చిరకాలం అలాగే ఉంటాయి. ఆధునాతనమైన ఎలెక్ట్రోస్టాటిక్ యంత్రాన్ని ఉపయోగించడంవల్ల గోల్డ్ లైన్‌కి అనేక ఏళ్ళ పాటు గీతలు పడవు.

అడుగడుగున ఆటోమేటిక్:


ప్రతి జాయింట్‌ని టెమ్ కంట్రోల్ గల ఆటోమేటిక్ యంత్రాల మీద బ్రేజ్ చేస్తారు. దీనివల్ల దానికి ఎక్కువ దృఢత్వం వస్తుంది. ఎక్కువ కాలం మన్నిక ఉంటుంది ప్రతి విడి భాగం కూడా అతి ఖచ్చితంగా ఉండేందుకు, అత్యంత అధునాతనమైన దిగుమతి చేసుకున్న యంత్రాలతో తయారౌతుంది. స్పోక్‌లు, రిమ్‌లు, మడ్‌గార్డ్‌లు, దిగుమతి చేసుకున్న యంత్ర పరికరాలతో తయారు కావడంవల్ల, దాని అమరిక, పటిష్ఠత చిరకాలం అలాగే ఉంటాయి.

ప్రతి ఘట్టంలోను అతి ఖచ్చితమైన పరీక్షలకు గురి కావడంవల్ల, మీ గోల్డ్ లైన్ ఏ మాత్రం లోపం లేకుండా మీకు అందుతుంది. ప్రపంచమంతటా గల సుమారు 1 కోటి 80 లక్షల అట్లాస్ సైకిళ్ళు దీనికి నిదర్శనం అందుచేత గోల్డ్ లైన్ శక్తికి, గోల్డ్ లైన్ చమత్కారానికి గర్వపడండి.

*ఆమోదించిన గరిష్ఠ ధర: రెక్సిన్ టాప్ శాడిల్ మరియు నాలుగవ వంతు చెయిన్ కవర్‌తోబాటు సింగిల్ బార్ బ్లాక్ సైకిలు—రు. 520/–(స్థానిక పన్నులు అదనం). లెదర్ టాప్ శాడిల్‌కి రు. 10/– అదనం.

ఇప్పుడు! ప్రతి గోల్డ్ లైన్ సైకిల్‌తో: గోల్డ్ లైన్ నాలుగవంతు చెయిన్ కవర్, గోల్డ్ లైన్ శాడిల్.

Rs. 520/-*



AC/108/86 TEL

102 ప్రత్యేక పరీక్షలు, అట్లాస్ సాటిలేనిదని చాటి చెబుతాయి.


"షీలా... వికసించిన చాయతో వెలిగిపోతూంది
నీ ముఖ సొగసు... చూసిచూసి
మతితప్పి పారేసుకున్నా
నా మనసు!"

ఇతర్లు గుర్తించేలాంటి మెరుగైన వంటి ఛాయను షీలాకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్లీ... అదెలాగో చదవండి.




పెళ్లి కూతురయ్యేది ఒక్క రోజే కాని భార్యగా వుండేది జీవితాంతం! ఇది అర్థం చేసుకునే షీలా పెళ్లయ్యాక కూడా ఫెయిర్ అండ్ లవ్లీ ప్రతి ఉదయం రాత్రీ ఉపయోగిస్తూనే వుంది ఎందుకంటే వికసించిన వంటి ఛాయ అనే ఓ అమూల్య కానుకని షీలాకి ఇచ్చింది ఫెయిర్ అండ్ లవ్లీ—దాన్ని జీవితాంతం నేస్తంగా ఉంచుకోవాలని ఆమె కోరిక పెళ్లయి ఎన్నో పౌర్ణమి రోజులు గడిచినా షీ ఆయన ఇప్పటికీ హనీమూన్ మోహంలోనే మునిగి వుంటే, మీరు మాత్రం ఆ సౌందర్య నిధిని వదులుకుంటారా?

షీలా లాగే మీరు కూడా తెల్లని వంటి ఛాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్లీతో

ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం


ఫెయిర్ అండ్ లవ్లీ మీ వంటికి సహజమైన రీతిలో మెరుగైన ఛాయ నివ్వడానికి దీనిలో వుంది ఓ సాటిలేని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది ఒకటి ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని అరికడుతుంది—ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో రెండు దీని డబుల్ సన్‌స్క్రీన్ చర్మ లోనికి చొచ్చుకుపోయి నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్తచర్మ పొరలు మరింత మెరుగైన ఛాయ కలిగి వుంటాయి మీరు ఫెయిర్ అండ్ లవ్లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే మీ వంటి ఛాయ ఎంతో అందంగా మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం



ఫెయిర్ అండ్ లవ్లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్లీ వాడిన తర్వాత



ఉపయోగించే పద్ధతి

ముఖం మెడ చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ మెమ్మదిగా మసాజ్ చేయండి ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేయడం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు భయపడకండి అది తొందరగా తగ్గిపోతుంది

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా, నేవళంగా ఉంటుంది అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని మరింత సులభంగా లోనికి ఇంకుతుంది త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు కంటితో చూస్తారు కూడా!

మీరు ఫెయిర్ అండ్ లవ్లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి

శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్లీ అడ్వయిజర్,
పి ఓ బాక్స్ 758 బొంబాయి-400 021

ఫెయిర్ అండ్ లవ్లీ
వంటి ఛాయ మెరుగుపరిచే క్రీమ్



వంటి ఛాయను మెరుగుపరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

నిర్మాత, సహజకవి ఎం. ఎస్. రెడ్డి

"నేనాట్టే చదువుకోలేదు. అయినా, నా అర్హతకు మించిన గౌరవాన్నిచ్చింది సినిమారంగం," అంటారు మల్లెమాల సుందరరామిరెడ్డి.

ఈయన చిత్ర పరిశ్రమలో ప్రవేశించి పాతికేళ్ళయింది. ఈ రంగంలో ప్రయాస లేకుండా ముందుకు సాగుతూన్న ప్రయాణీకుడుగా లాభనష్టాల ప్రసక్తి లేకుండా చిత్రాలు తీస్తూనే ఉన్నారు. ఈయన చిత్రాలు సాహితీపరంగానూ, చిత్రపరంగానూ ప్రేక్షకుల మదిలో పది కాలాల పాటు దాచుకునేవిగా ఉంటాయి. అందుకు కారణం – ఈయన చిత్రాలలో చిత్తశుద్ధి గల రచయిత, ఉత్తమాభిరుచిగల నిర్మాత మనకు సాక్షాత్కరించడమే.

ప్రత్యేకించి ఈయన రచించిన గీతాలు మనసున మల్లెల మాలలూగిస్తాయి.

15-8-25న వెంకటగిరి తాలూకా అలిమిరి గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారీయన. చిన్నప్పట్నుంచీ చదువంటే వల్లమాలిన అభిమానం. కాని, కుటుంబ పరిస్థితుల వల్ల వీధిబడి దాటించి బయటకు పంపలేక పోయారు తల్లిదండ్రులు. విద్య పట్ల గల తన ఆసక్తిని వదులుకోలేక ఈయన 11 వ ఏట ఇల్లు వదలి చదువు కోసం లోకం మీద పడితే, ఆ పసివానికి లోకం తొంటి చెయ్యి చూపించింది. ఆ కసితో లోకమే పాఠశాలగా, గుణపాఠాలే పాఠాలుగా అన్నివిధాలా తనను తాను పెంచుకున్నారు. ఆ పెరగడంలోనే అనేకమంది సాహితీవేత్తల పరిచయం సంపాదించుకున్నారు. ఇలా సిరిని, సాహితీ సిరిని మచ్చిక చేసుకుని, లలితకళల పట్ల గల మక్కువ కొద్దీ సినిమారంగంలో కాలు మోపారు.

"కన్నెపిల్ల, కొంటెపిల్ల, కాలచక్రం, శ్రీకృష్ణదేవరాయలు, వీరాంజనేయ" వగైరా అనువాద చిత్రాలు నిర్మించాక, "భార్య, కలసిన మనసులు, శ్రీకృష్ణ విజయము, ఊరికి ఉపకారి, కోడెనాగు, రామయతండ్రి, దొరలు – దొంగలు, ముత్యాలపల్లకి, నాయుడుబావ, రామబాణం, తాతయ్య ప్రేమలీలలు, మాణిక్యవీణ, పల్నాటి సింహం" చిత్రాలు నిర్మించారు.



తనలోని నిర్మాతకు, రచయితకు సంఘర్షణ జరుగుతున్నా – పరిస్థితులకు రాజీ పడకుండా, పట్టువదలని విక్రమార్కుడిలా చిత్రం తర్వాత చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాను అనుకున్న ఫలితాలు ఆర్థికంగా సాధించలేకపోయినా – అభిరుచిలో మార్పు లేకుండా ముందుకు సాగిపోవడం ఈయన ప్రత్యేకత.

ప్రస్తుతం రాజశ్రీ దర్శకత్వంలో "ఓ ప్రేమ కథ" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణ హీరోగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఒక భారీ చిత్రాన్ని, సుహాసినితో "కిన్నెరసాని", భారీ తారాగణంతో "ప్రతాపరుద్రుడు", హిందీలో "మా పల్లెలో గోపాలుడు" నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈయన పుత్రుడు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఇదివరకు "వసాద్", ఇప్పుడు "తలంబ్రాలు" నిర్మించారు. ఈ చిత్రం ఆగస్టు విడుదల.

చిన్నతనంలో చదువో చదువని వ్యథతో రగిలే గుండియతో ఘోషించిన ఈయన తృష్ణను సంతానం ద్వారా పండించుకున్నారు. పుత్రికలలో ఒకరు ఎం. ఎ (లిటరేచర్), మరొకరు ఎం. బి. బి. ఎస్., పుత్రుడు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి స్టేట్స్‌లో ఎం. బి. ఎ పట్టాలు పొందారు.

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడుగా ఈయన పలుమార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం చలన చిత్ర పరిశ్రమలో ఈయనకున్న స్థానానికి నిదర్శనం.

రెండవ తెలుగు మహాసభల సందర్భంగా ఈయన మలేషియా, సింగపూర్‌లలో పర్యటించారు. ఆ తర్వాత ఉత్తర అమెరికా ఆంధ్ర సంఘం వారి ఆహ్వానం మీద అమెరికా దేశమంతటా విస్తృతంగా పర్యటించి, తెలుగు వాడి ప్రజ్ఞాప్రాభవాలను అనేక సభల్లో వెదజల్లి వచ్చారు

చక్కని వక్త, సాహితీబంధువు అయిన ఎం. ఎస్. రెడ్డి ఎంత ఎత్తు మనిషో, అంతకన్నా ఎత్తు ఆయన మనసు!

-జి. వి. జి.

"తలంబ్రాలు"లో జీవిత



"నాపిలుపే ప్రభంజనం"లో కీర్తి





"పదహారేళ్ళ అమ్మాయి"లో జయమాలిని

సినిమా

తయారవుతున్న పై కళాఖండంలో కోట శ్రీనివాసరావు, సాక్షి రంగారావు, రాళ్ళపల్లి, శ్యామలరావు, మల్లికార్జునరావు, పొట్టి ప్రసాద్, థమ్, కాకినాడ శ్యామల, జానకి, వరలక్ష్మి ఆదిగాగల వారు పాల్గొంటున్నారు. తనికెళ్ల భరణి సంభాషణల కర్త, ఇళయరాజా స్వరకల్పనలో ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, సీతా రామశాస్త్రి గీతాలు రాశారు. నివాస్ ఛాయ, తోట యాదు శిల్పం, శేషు నృత్యాలు, టి. నరసింహారావు సహకార దర్శకత్వం, రాజగోపాల్-సత్యరాజ్ ప్రొడక్షన్, గిరిధర్ నిర్వహణ, అనిల్ మల్నాడ్ కూర్పుతో ఎం. వి. ప్రసాద్ సమర్పణ "జూలై 1 నుంచి 18వరకు నందీహిల్స్, బెంగుళూరు పరిసరాలలో షూటింగ్ జరిపాం. ఆగస్టు 1 నుంచి 18 వరకు నాగర్‌కోయిల్, కన్యాకుమారి-ప్రాంతాలలో – సెప్టెంబర్ 1 నుంచి 25 వరకు రాజమంద్రి, బేలూరు, హళేబేడు, కంచి ప్రాంతాలలో చివరి షెడ్యూల్." అన్నారు కోణార్క్ మూవీస్ పతాకంలో పై చిత్రాన్ని నిర్మిస్తున్న డాక్టర్ ఎం. గంగయ్య. □

"కెప్టెన్ నాగార్జున"లో నాగార్జున



నాగార్జున, రమ్య జంటతో "సంకీర్తన"

"సంగీత నృత్య ప్రధాన చిత్రం. నాయకుడు కాశీ జాలరి కుటుంబానికి చెందిన భావుకుడు, మధుర గాయకుడు. సనాతన విప్ర కుటుంబానికి చెందిన నాయిక కీర్తన నాట్యకారిణి. ఈ ఇద్దరు కళాకారుల కళాతృష్ణ, కళాభిరుచిపై మూఢనమ్మకాల దుర్మార్గపు ప్రభావం పడుతుంది. నాయికా నాయకుల ప్రణయం సాఫల్యం పొందడానికి తోడ్పడే చిత్రకారుడి పాత్రలో శరత్‌బాబు, నాట్యాచార్యుడుగా గిరీష్ కర్నాడ్, మరో కీలకమైన పాత్రలో జె. వి. సోమయాజులు నటిస్తున్నారు." అన్నారు డైరెక్టర్ విశ్వనాథ్ శిష్యుడు గీతాకృష్ణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో



DESIGNED BY P A RANGA

సూపర్ హీరోయిన్ విజయశాంతి సమాధానాలు



యన్. యస్. వాణి, వడ్లమూడి

విమర్శించే ప్రజలు నటీనటుల పురోభివృద్ధికి పరమపద సోపానాలు. మీ నటనను విమర్శిస్తే మీ వైఖరి ఎలా వుంటుంది?

చాలా యీజీగా తీసుకుంటాను. నా తప్పొప్పుల్ని తెల్సుకుంటాను. డబ్బు యిచ్చి సినిమా చూసే ప్రేక్షకుడికి ఆ సినిమా నచ్చకపోతే విమర్శించే హక్కుందని గట్టిగా చెప్పగలను అదే సినిమా నచ్చితే ఆ ప్రేక్షకుని ఆనందానికి అవధులే వుండవు కదా.

ఉడుముల నరసింహులు, దొమ్మరనంద్యాల

మనిషి దొంగగా మారడానికి కారణం క్రమశిక్షణతో పెంచని వారి తల్లితండ్రులే అని అంటాను. మరి మీరేమంటారు.

తల్లితండ్రుల క్రమశిక్షణ లోపం వల్లనే మనుషులు దొంగలుగా మారడానికి కారణం కాదంటాను. ఆ మనుషులు దొంగలుగా మారడానికి ఏర్పడ్డ పరిస్థితులు అలా చేస్తాయని చెప్పగలను.

బొమ్ము గంగాధరరావు, వేగాయమ్మపేట

'ప్రతిఘటన' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకున్న శాంతిగారూ - నటనకు జీవితానికి సంబంధం ఉందంటారా?

జీవితంలోని పాత్రలే సినిమాల్లోని పాత్రలు. కాకుంటే కొన్ని మార్పులు చేసి వాటిని సినిమాల్లో చూస్తున్నాం. కాబట్టి తప్పక సంబంధం వుంది.

జె. విశాలాక్షి, అత్తిలి

జాతీయ స్థాయిలో 'ఉత్తమ నటిని' ఎన్నిక చేసేటప్పుడు గ్లామర్‌కు ప్రాధాన్యత యిస్తారా? లేక నటనకు ప్రాధాన్యత నిస్తారా? తెలియజేయరూ?

జాతీయ స్థాయిలో 'ఉత్తమ నటి' ఎన్నిక గ్లామర్‌కు ఇవ్వరు. చిత్రకథ .. ఆ కథలోని పాత్ర. ఆ పాత్రను పోషించిన తీరు. వీటన్నిటి పైన ఆధారపడి ఉంటుంది 'ఉత్తమ నటి' ఎన్నిక.

ఉత్తమ ప్రశ్న

కె. రాజ్యలక్ష్మి, రేవూరు

మీ పేరుకు తగినట్లుగానే మీ ముఖంలో ఎప్పుడూ శాంతిని కనబరుస్తూనే అఖండ విజయాల్ని సాధిస్తున్నారు. "అరుణ కిరణం" ద్వారా మళ్ళీ మీకు అనేక అవార్డులు వస్తాయని చెబుతున్నాను.

మీ అభిమానానికి కృతజ్ఞురాల్ని. మరిన్ని చక్కని పాత్రలు చేసి మీ అభిమానాన్ని మరింతగా పొందాలని కోరుకుంటున్నాను.

ఏ. వి. రమాలత, ఏలూరు

సినిమాలో జరిగే పెళ్ళికి నిజ జీవితంలో జరిగే పెళ్ళికి తేడా ఏమిటి?

సినిమాల్లో జరిగే పెళ్ళి సన్నివేశాలు మీరు చూస్తుంటారు. నిజ జీవితంలో జరిగే పెళ్ళిని అనుభవంతో తెల్సుకుంటారు.

రేగళ్ళ మాణిక్యమ్మ, చౌదరిపేట

నేటి కథానాయకులు ఫైట్స్, డాన్సులపై ఆధారపడి వుంటున్నారు. ఏ హీరోకైనా నటన అవసరమా? లేక ఫైట్స్... డాన్సులే అవసరమా?

హీరోల్ని, అందులోనూ మీరనుకునే హీరోల్ని అడగాల్సిన ప్రశ్నను నన్ను అడిగితే దానికి ఎంత వరకు –?

జి. విజయకుమార్, మహబూబాబాద్

ఒక సినీనటి జీవితం ఎప్పుడు సార్థకత అవుతుందంటారు?

మంచి పాత్ర లభించినప్పుడు. ఆ పాత్ర జనరంజకం అయినప్పుడు ఆ నటి జీవితం ఆనందమయమే కదా!

కొట్టగడ్డ వెంకట్రావ్, కంకిపాడు

మన ప్రియతమ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గారిపై మీ అభిప్రాయం ఏమిటి?

అతి తక్కువ కాలంలో అనేకమైన పనులు చేసి, విజయాల్ని సాధిస్తూ అందర్ని ఆనందమయుల్ని చేస్తున్న చక్కని మనిషి శ్రీ రాజీవ్‌గాంధీ.

కె. శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీహరికోట

సినిమా తారలు .... వాళ్ళ జీవితాలను గురించి అసహ్యంగా వ్రాసే పత్రికలపై మీ ఉద్దేశ్యం?

నాకు తెల్సిన సినిమా పత్రికలు చాలా చక్కనివి. అసహ్యంగా వ్రాసే పత్రికలు గురించే ఆలోచిస్తూ సమయాన్ని వృధా చేయడం నాకిష్టం వుండదు.

నీలాతి ప్రసాద్, తుని

మన భారతదేశంలో ముఖ్యంగా స్త్రీలకు అర్థరాత్రి ధైర్యంగా తిరిగే రోజులు ఎప్పుడు వస్తాయి?

నాటికి ... నిన్నటికి ... నేటికి జనరేషన్‌లో ఎంతో మార్పు వచ్చింది. నాడు బాపూజీ అన్నమాట ఫలించే రోజు అతి దగ్గరలోనే ఉంది. □

కూపన్

ఆంధ్రసచిత్ర వారపత్రిక
విజయశాంతి సమాధానాలు

ప్రశ్న : ______________________________

____

పంపిన వారి పేరు : ______________________________

పూర్తి చిరునామా : ______________________________

అభిమాన తారలపై అభిప్రాయం

నా అభిమాన నటి సూపర్‌స్టార్ జయసుధ. ఆమె యాక్షన్ అంటే నాకు మరి మరి ఇష్టం. బాధాకరమైన సన్నివేశాలలో నటించింది అంటే ఎంతటి కఠిన హృదయులకైనా కన్నీరు కారక మానదు. ఆమె నటించిన ప్రేమాభిషేకం, దాంపత్యం, కుంకుమ తిలకం, త్రిశూలం, ధర్మాత్ముడు, దుర్గాదేవి వంటి సినిమాలలో కొన్ని సన్నివేశాలు మరపురానివిగా నా




మనసును ఎంతో ఆకట్టుకొన్నవి. ఇక ముందు కూడ నిండుదనమైన వస్త్రాలతో కుటుంబ చిత్రాలలోనే నటించి, ప్రేక్షకులందరి హృదయాలలో చెరగని ముద్రలా నిలవాలని జయసుధను కోరుచున్నాను. జీవితాంతం చలన చిత్ర రంగములోనే ఉండి, అందరి అభిమాన నటిగా మంచి పేరు సంపాదించాలని నా ఆశ.

–సి. ఆర్. భానుమతి,
జిల్లేడుపల్లి, చిత్తూరు

★ ★ ★

సూపర్ స్టార్ కృష్ణ నా అభిమాన నటుడు అని చెప్పుకోవడానికి నేను గర్విస్తూన్నాను. ఎందుకంటే ఆయన చలన చిత్రములలోనే కాక నిజ జీవితములో కూడ కృష్ణ ఒక మంచి మనిషిగా చలామణి అవుతున్నందుకు. కృష్ణ కృష్ణావతారమును ఎత్తి మనకు చుట్టాలున్నారు జాగ్రత్త అని హెచ్చరిస్తూ ఊరికి మొనగాడై, అగ్నిపర్వతము సైతము ఎదురించి, పల్నాటి సింహంగా మారి వజ్రాయుధం చేపట్టి, పచ్చగా కాపురం చేస్తూ కృష్ణగారడి చేసి, మహామనిషిగా పేరు పొంది బహ్మాస్త్రంను చేతిలో




తీసుకొని, సింహాసనము మీద కూర్చుని జయం మనదే అని చెప్పి, తన ప్రతిభ చూపి ప్రతిభావంతుడు అనిపించుకొని త్వరలో పరుశరాముడుగా మారి మా ముందుకు రాబోతున్న కృష్ణకు ఒక చిన్న మనవి. ఎక్కువ కథాబలము వున్న చిత్రములనే తీయాలని కోరుతున్నాను.

– ఎం. ఎ. ఫర్హానా, అనంతపూర్

సుప్రసిద్ధ నటుడు నట సామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావుగారి కుమారుడు యువ సామ్రాట్ నాగార్జున అక్కినేని మొదటి చిత్రముతోనే టాప్ హీరోల ర్యాంకులో జేరి మా అభిమాన నటుడు అయినాడు. ఒక మహానటుని తనయుడిగా రంగ ప్రవేశము చేసి ఒక మంచి నటుడిగా అభివృద్ధిలోకి వస్తాడు అన్న నమ్మకాన్ని తెలుగు ప్రేక్షకులకు కల్గించాడు. తెలుగు తెరకు 'విక్రమ్' చిత్రము ద్వార నటుడిగా పరిచయమైన మా నాగార్జున చక్కని అభినయములతో ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నాడు. ముఖ్యంగా ఫైటింగ్ దృశ్యాలలో పెద్ద పెద్ద వారలనే మరపింపచేసినాడు. తండ్రిని




మించిన తనయుడిగా మా నాగార్జున దిన దిన అభివృద్ధి చెంది చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని మనసార కోరుకుంటున్నాను.

కె. యాదగిరి,
తిలక్‌నగర్, హైదరాబాద్

★ ★ ★

నవ్వులకు అందం చిరునవ్వు. ఆ చిరునవ్వులు




పొలికించే తారఎవరో చెప్పనా! నా అభిమాన తార "కుమారి విజయశాంతి". ఈమె వయస్సులో చిన్న వారైన హీరోయిన్ పాత్రను పోషించడంలోను, అన్ని రకాల డ్యాన్సుల్లోను విజయం సాధించారు. ప్రతిఘటన సినిమా చూసిన దూబాయిలో యున్న మేము ఆమె నటనను చూసి అబ్బ వ్రాయలేము అనుకొండి. అభిమానుల గుండెల్లో ఎప్పటికి మరచిపోని మెరపులా మెరిసారు.

ఇంకా రాబోయే చిత్రాలలో ఆమె చాలాబాగా పాత్రలను పోషిస్తారు అని ఆశిస్తున్నాం. అంతే గాక ఆమె "ఉత్తమ నటి" బిరుదు పొందినందుకు నాకు చాలా సంతోషం.

–ఎన్. కొండలరావు, దుబాయి

నా అభిమాన నటుడు అనేకంటె "ఆరున్నర" కోట్ల ఆంధ్రుల అభిమాన నటుడు డేరింగ్, డేషింగ్ సుప్రీం హీరో చిరంజీవి. ఈ మహోన్నత సినీ వినీలాకాశంలో విరిసిన ధృవతార "చిరంజీవి". "పునాదిరాళ్ళు" చిత్రం ద్వారా పరిచయమయి, "ఐ లవ్ యు" "కోతలరాయుడు" "ప్రాణం ఖరీదు" చిత్రాలకు ప్రాణ





ప్రతిష్ఠ చేసి, "ఖైదీ" చిత్రంతో అందరి ప్రశంసలు పొంది, ఎన్నో "రికార్డులు" తనవి చేసికొని ప్రేక్షకుల "రివార్డులు" పొందిన ఘనత మా "చిరు"దే! "అభిలాష" "ఛాలెంజ్" "అడవి దొంగ" "విజేత" తరువాత ఆయన చిత్రములు ఏమంత విజయం సాధించ లేదు. కారణం కథాబలం చిత్రానికి చేకూరక పోవటం. కాబట్టి అభిమానిగ ఆయనకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే మంచి కథ, నటన అధికంగా పోషించడాన్కి అవకాశ మున్నపాత్రలు ధరించాలని విజ్ఞప్తి.

"రాక్షసుడు"లో ఆయన పాత్ర "అభిలాష" "ఛాలెంజ్"లను మరిపించి, మురిపించ గలదని ఆశిస్తున్నా.

– సింగం రఘురామారావు,
లాయరుపేట, ఒంగోలు


★ ★ ★

నా అభిమాన నటుడు యువకిశోర్ నందమూరి బాలకృష్ణ మంగమ్మగారి మనవడు చిత్రం ద్వారా తనకంటు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించు




కున్నాడు. ఇదివరకు ఆయన తండ్రి గారు వేసిన పాత్రలు తను కూడ వేస్తూ, తండ్రికి తగ్గ తనయుడు అనిపించు కుంటున్నాడు. ఇంకా ముందు ముందు మా తెలుగు బిడ్డ మరెన్నో మంచి చిత్రాలలో నటించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మా ఆకాంక్ష.

– ఎ. వి. లక్ష్మణరావు, విజయనగరం □


సురేష్ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్
కలియుగ పాండవులు
దర్శకత్వం
కె.రాఘవేంద్రరావు B.A.,
నిర్మాత
డి.రామానాయుడు



సీరియల్

సంకెళ్ళెవరికి?

డాక్టర్ కొత్త రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

"వనజా! గుంటూరు నుండి శ్రీనివాస్‌గారు ఒకటే కబుర్లు చేస్తున్నారు వాళ్ళబ్బాయికి డాలీని చేసుకుంటామని. ఇన్నాళ్ళ నుండి పిల్ల చదువుకాలేదని వంక పెట్టి నెట్టుకొచ్చాను. ఇక ఇప్పుడు ఎం. ఏ. పూర్తి చేసింది గనుక అవుననో కాదనో వాళ్ళకు సమాధానం చెబితే దప్ప బాగుండేటట్టు లేదు! ఏమంటావు?"

"సంబంధానికేం! ఆస్తికి ఆస్తి రూపానికి రూపం ఈడూ జోడూ సరిపోతుంది. అన్నీ బాగానే వున్నాయి కాని అమ్మాయి మనసులో ఏముందో తెలుసుకోండి!"

"సరే! ఆ విషయమే నిన్నడుగుతుంది. ఈ సంబంధం అమ్మాయికి నచ్చుతుందో లేదో కనుక్కొని చెబుతావని యీ ఉపోద్ఘాతం అంతా చెప్పాను. వాళ్ళు కోట్లకు పడగలెత్తారు! ఈ రోజు వాళ్ళతో సరితూగగల వాళ్ళు లేరనే చెప్పాలి. వాళ్ళంతట వాళ్ళు ఉబలాటం కనపరుస్తున్నారు! కాళ్ళ దగ్గరకొచ్చిన సిరిని కాదంటే తర్వాత ఎలాటి సంబంధం వొస్తుందో?"

"అమ్మాయు మేడమీద వుంది! మీ భోజనం కానీయండి. తర్వాత ఆమెనే అడుగుదురుగాని తీరుబడిగా".

వనజతో చెప్పాడేగాని డాలీని ఈ విషయమై ఎలా హెచ్చరించాలో తోచలేదు రాఘవరావుకు!

పోనీ సాయంత్రం తీరుబడిగా అడుగుదామనుకుంటూ ఆఫీసుకు వెళ్లాడు.

సాయంత్రం వచ్చేప్పటికి పొద్దుబోయింది. "డాలీ ఏది" అంటే "తలనొప్పిగా వుందని పైకి పోయి పడుకుంది" అంది వనజ.

"పోనీ తెల్లవారిన తర్వాత అడుగుదాం" అనుకుంటూ వూరుకున్నాడు రాఘవరావు.

తెల్లవారి టిఫిన్ తింటూ "డాలీని పిలువ్! మాట్లాడుదాం" అన్నాడు వనజతో.

వనజ "ఇంకా లేవలేదులాగుంది. కిందకు రాలేదు! వుండండి పోయి చూచి వస్తాను" అంటూ పైకి వెళ్ళి-

"ఏమండోయ్ డాలీ లేదిక్కడ" అంటూ కేకపెట్టింది.

మెట్లు గబ గబా ఎక్కుతూ పైకి వచ్చిన రాఘవరావు "పోర్టికోలో వుందేమో చూడు" అన్నాడు.

"అక్కడా లేదు".

"ఆ! ఇదేమిటి కాయితం" వొణుకుతున్న చేతులతో టేబిల్ మీద వున్న వుత్తరం తీసి చదవసాగాడు రాఘవరావు.

డియరెస్ట్ అంకుల్ అండ్ ఆంటీ,

నిన్న భోజన సమయంలో మీ సంభాషణ విన్నాను. కొన్ని కారణాల వల్ల మీరనుకుంటున్న సంబంధం నాకు ఇష్టంలేదు! వేరెవరినయినా వెంటనే వివాహం చేసుకోటానికి కూడా నేను సుముఖంగా లేను! తగు సమయం వచ్చినప్పుడు తగినవాడినే వివాహమాడుతాను! నేను ఎన్నుకున్న వరుడు మీకన్ని విధాల నచ్చి మీ హృదయాలనిండా కాంతిరేఖలు వెదజల్లుతాడు అని నా దృఢ నమ్మకం!

ఐ. పి. యస్. పరీక్ష వ్రాయటానికి ట్రైనింగ్ కోసం ఢిల్లీ వెళుతున్నాను. డాలీ పోలీసాఫీసరా? అని కలత చెందకండి. అది నా జీవిత ధ్యేయం!

ఒంటరిగా ఢిల్లీ వెళుతున్నానని దిగులుపడవద్దు. ప్రపంచంలో ఏ మూల పారేసినా సలక్షణంగా తిరిగి రాగలననే ధైర్యం నాకుంది!

ఎన్ని జన్మలెత్తినా మీ యిద్దరి ఋణం తీర్చుకోలేనని నాకు తెలుసు!

సదామీ గుండెలలో నివసించే

మీ

డాలీ.

ఉత్తరం చదివి సోఫాలో కూలబడిపోయారు వనజ, రాఘవరావు.

*   *   *   *   *

న్యూఢిల్లీలో "వివేక్ ట్యుటోరియల్స్" హాస్టల్ గదిలో కూర్చుని హాయిస్ హా పుస్తకం ముందేసుకున్న రూప మనసు అద్దం మీద పరిగెత్తే పాదరసంలా వున్నది

స్వరూప్ జీవించి వున్నాడా? వుంటే అతన్ని గుర్తుపట్టటం ఎలా? ఒకవేళ అథవా పట్టినా అతను పక్షితీర్థంలో కనపడ్డ దొంగలా ఒకవేళ నికృష్టమైన జీవితంలో పడి వుంటే?

అతను తన్ను వివాహం చేసుకుంటాడన్న నమ్మకం ఏమిటి?

ఒకవేళ అతనికి అదివరకే వివాహం అయివుంటే? అప్పుడు తనేం చేయాలి?

స్వరూప్ వునికిని కనుక్కొని అతన్ని అంకుల్ ఆంటీలకు అప్పజెప్పాలంటే పోలీస్ ఆఫీసర్ అవటం కంటే మంచి అవకాశం మరోటుండదు!

మనసులో పరుగులిడుతున్న ఆలోచనలకు కళ్లెం వేస్తూ చూపులు చేతిలోని పుస్తకం మీదకు కేంద్రీకరించింది.

ఐ. పి. ఎస్. పరీక్షకు ప్రిపేరవుతున్నన్నాళ్ళూ 'షాదో లవింగ్' తప్పలేదు రూపకు. ప్రస్తుతం స్వరూప్ ఆమె వూహలలోనే సజీవుడు. రూపం తెలియని స్వరూప్‌ని ఆమె ఎందుకు అలా ప్రేమిస్తుందో ఒకోప్పుడు ఆమెకే తెలిసేదికాదు!

ఐ. పి. యస్. సెలెక్షన్ పరీక్షలలో, వ్రాత పరీక్షలలోనూ, ఓరల్స్‌లోనూ మొదటి రాంకు తెచ్చుకుంది డాలీ! ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అందునా ఒక

జరిగిన కథ-4: శివానంద దంపతులు మరణించగా వాళ్ళ పాపకు రూప అని పేరు పెట్టి తమ కొడుకు స్వరూప్‌తో సమానంగా ఆ పాపను పెంచసాగారు రాఘవరావు దంపతులు. రాఘవరావు కొడుకు స్వరూప్‌ని ఎవరో అపహరించుకొని పోతారు. డాలీ పెరిగి పెద్దదయింది. ఎన్.సి.సి. కాంప్‌కి వెళ్ళిన డాలీ వాళ్ళు కాంప్ అయిపోవడంతో పక్షితీర్థం చూడను వెళ్లారు. అక్కడ బసవ రాజేశ్వరి బంగారు గొలుసు దొంగలించిన దొంగ ముఖం అచ్చు అంకుల్ చిన్నప్పటి ఫోటోలోలా ఉండటం చూచింది రూప. చిన్నప్పుడు తప్పిపోయిన స్వరూప్ అతనే అని ఆమె కనిపించింది. స్వరూప్ ఎక్కడ ఉన్నా తీసుకొని వచ్చి అంకుల్, ఆంటీలకి అప్పచెప్పాలనుకుంటుంది.

స్త్రీ అలా మొదటి ర్యాంకులో ఉత్తీర్ణురాలవడం అపురూపం అంటూ పత్రికలన్నిటిలో ప్రముఖంగా వార్త ప్రచురించారు.

రాఘవరావు "చూశావా వనజా! దాలీ ఫస్టు ర్యాంకులో సెలెక్టయింది" అంటే

"బాగానే వుందండీ! ఆడపిల్ల పోలీసు వుద్యోగం ఎలా చేస్తుందో? రౌడీలు, హంతకులు, దొంగలు, దోపిడీగాళ్ళు వాళ్ళతో ఎలా నెగ్గుకు వస్తుందో? ఒకవేళ నెగ్గుకు వచ్చిందే అనుకుందాం! ఎప్పటికయినా ఆడపిల్లను ఓ అయ్య చేతిలో పెట్టవద్దా? పోలీస్ ఆఫీసర్ అమ్మాయిని చేసుకుంటానని ఎవరు ముందుకు వస్తారు! ఏమిటో నండి నాకు సంతోషం కంటే విచారం ఎక్కువగా వుంది".

"చాదస్తపు మునసలమ్మా! ఆపవే నీ సణుగుడు" అన్నారు రాఘవరావు.

"ఆంటీ! పోలీస్ ఆఫీసర్లకు సంతోషంగా పిలిచి పిల్లనిస్తున్న మన సమాజంలో నాకు పెళ్ళి అవదని దిగులుపడుతున్నావా? చూస్తూ వుండు! నీకు నచ్చి, నువ్వు మెచ్చి సంతోషపడే వ్యక్తిని వివాహం చేసుకుంటాను. నేను వివాహమాడే వ్యక్తి వరసకు నీకు కొడుకు అవుతాడు! "ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి" అని ఇన్నాళ్ళ నుండి వున్న దాలీని మరచిపోకుండా వుండగలవా అప్పుడు?" అన్నది రూప.

"పో దాలీ! నీకన్నీ పరాచికాలే! ఎన్నేళ్ళొచ్చినా చిన్నపిల్ల చేష్టలు మానవు!" అన్నది వనజ.

"మరి లేకపోతే ఏమిటి నువ్వు మాట్లాడే మాటలు! శుభం పలకవే అంకమ్మా అంటే ఏదో అందట! అలాగే అమ్మాయి ఐ. పి. యస్. ఆఫీసరు అయిందని సంతోషించే బదులు "దీన్నెవరు వివాహం చేసుకుంటారు?" అంటూ లేనిపోనివి వూహించుకొని దిగులుపడుతున్నావు. దాలీకి పెళ్ళి కాదన్నట్లు చెబుతుంటివి! దాలీకి ఏం తక్కువ? అందానికి అందం, ఆస్తికి ఆస్తి, పోలీస్ ఆఫీసర్ వుద్యోగం కో అంటే కోటిమంది వరులు వస్తారు! చూస్తూ వుండు!" అన్నారు రాఘవరావు.

"బాగుంది వరస! మామా కోడలు అలాగే మాట్లాడుతుండండి" అని వనజ అంటుంటే రాఘవరావు, దాలీ పక్కున నవ్వారు.

* * * * *

చెంగల్పట్టు యస్. పి. దగ్గర ట్రైనీ ఎ. యస్. పి. గా చేరింది రూప. యస్. పి. తంగవేలు వయసు యాభై పైనే వుంటుంది. ఆయనవన్నీ పాతకాలం పద్ధతులు. దొంగలు, పిక్ పాకెట్స్, దోపిడీగాళ్ళు దొరికినప్పుడు నిర్దాక్షిణ్యంగా వాళ్ళను హింసించేవాడు. ఆ పద్ధతులలో కొన్ని సార్లు రాక్షసంగానూ, పాశవికంగానూ వుండేవి.

"దెబ్బకు దెయ్యం పారిపోవాలి" అంటూ ఉండేవాడు. దెయ్యం...

తంగవేలు ట్రీట్‌మెంట్ తర్వాత దొంగ మరింత [illegible]

తయారవుతాడేమోనని భయపడేది రూప.

దొంగ వళ్ళంతా నుజ్జు నుజ్జుగా లాఠీలతో బాదడం, గుండు సూదులు



సంకెళ్లె వరికి?

గోళ్ల కింద మెత్తటి చర్మంలోకి గుచ్చడం, కాలుతున్న సిగరెట్‌తో వళ్లంతా కాల్చటం, రెండు చేతులూ వెనక్కి విరిచికట్టి తాడుతో దూలానికి వేలాడదీసి గిర గిరా వేగంగా తిప్పడం, చేతి వేళ్లు కీళ్లు విరిచేయడం, డొక్కల్లో బూటు కాళ్లతో కుమ్మటం, చేతులు బల్ల కాళ్ల కింద వుంచి బల్లమిద నలుగురు కాన్‌స్టేబుల్స్ ఎక్కి గంతులేయటం, వంటి మిద నూలుపోగు లేకుండా చీకటి కొట్లలో పడవేయడం, ఆహారం, కనీసం నీళ్లు ఇవ్వకుండా మాడ్చడం, ఇంకా కొన్ని భయంకరమైన హింసలు.... చెప్పటానికి కనీసం రూప చూడటానికి కూడా రోత కలిగించేవి. వాటిని మనసులో నే అసహ్యించుకొనేది.

యస్. పి. రూమ్‌లో తంగవేలు ఎదురుగా కుర్చిలో కూర్చుని వుంది రూప.

సి. ఐ. కాలిముత్తు వచ్చి తంగవేలుకు సెల్యూట్ చేసి ఎటెన్షన్‌లో నిలబడిపోయాడు.

"ఏమిటి చింటూగాడ్ని పట్టుకొచ్చావా?" ఉలికిపడింది రూప.

కాలిముత్తు ముఖం తోట కూర కాడలా వడలిపోయింది! ఒక ధ్యానం చేస్తున్నట్లు తలవంచుకుని "సార్! తిరుకోవిల నుండి పోలీస్‌వాన్‌లో వస్తుంటే టైర్ పంక్చర్ అయింది. డ్రైవర్ దిగి స్టెప్నీ వేస్తుంటే కాన్‌స్టేబిల్స్ కూడా కిందకు దిగారు. చింటూగాడు రెండో వైపుగా వాన్‌లోంచి దిగి కాన్‌స్టేబిల్స్ కనుగప్పి పారిపోయాడు."

"బ్లడీ ఫెలోస్! ఏద్వలేకపోయారా! వాడి చేతులకు బేడీలెందుకు వేయలేదు?"

"వేసారు సార్! బేడీలు వేసి చెయిన్ వాన్ సీటుకు లాక్ చేసారు కూడా! అందుకే ధైర్యంగా కిందకు దిగారు కాన్‌స్టేబిల్స్! తీరా లోనకు వచ్చేసరికి ఏమున్నది! గొలుసు, బేడీలు కింద పడివున్నాయి! బేడీలు వేసేప్పుడు చింటూగాడి దుస్తులు సోదా చేసారు. వాడి వద్ద ఏ విధమైన ఆయుధంగాని, తాళంగాని లేవు. ఎలా పారిపోయాడో అర్థంకాలేదు సార్"

"పారిపోతే వెంటబడి పట్టుకోక వెనక్కి తిరిగి వచ్చారా?"

"లేదు సార్! మన కాన్‌స్టేబిల్స్ తరుముకు వెళ్లారు. వాడు సెటిల్‌మెంట్‌లోకి వెళ్లిపోయాడు. మనవాళ్లు వెళ్లి ఇళ్లన్నీ వెతికినా ఫలితం లేకపోయింది. అందుకని ఇద్దరు అక్కడే వుండిపోయి ఒకతన్ని పంపారు. సెటిల్‌మెంట్ ఏరేజిని రెయిడ్ చేయాలంటే పూర్తి ఏర్పాటుతో వెళితే మంచిదని మీ దగ్గరకు వచ్చాను"

"వెంటనే బయల్దేరి వెళ్లండి! రెండు వేన్‌ల నిండా జవాన్లను తీసుకుని యిళ్లన్నీ సోదా చేయండి. అడ్డం వచ్చిన వాళ్లను కాల్చివేస్తామని లౌడ్ స్పీకర్‌లో హెచ్చరించండి. పొండి!" సింహంలా గర్జించాడు తంగవేలు.

"యస్సర్" కాలిముత్తు సెల్యూట్ చేసి వెళ్లిపోయాడు.

"చిక్కినట్లే చిక్కి తప్పించుకు పోతున్నాడు చింటూగాడు! కొండ బొరియల్లో తిరిగే చిట్టెలుకనన్నా పట్టుకోవచ్చేమో గాని వీడిని పట్టుకోవటం అసాధ్యం అనిపిస్తుంది. అతని ఫైల్ తెప్పించి చూడు రూపా. ఇట్ విల్ బి ఎ స్ట్రేంజ్ కేస్ హిస్టరీ!"

"అలాగే సార్" అంటూ క్లర్కును పిలిచి ఫైల్ తీసుకురమ్మంది.

చింటూ ఎలియాస్ రామస్వామి, లక్ష్మణమూర్తి, బేబీ జాన్, అబ్దుల్ రెహమాన్, సుబ్రమణి, ఆరుముగం, సాంబు. ఇంతవరకూ పోలీసులకు చిక్కి స్టేషన్‌కు వచ్చే లోపల కనీసం డజనుమార్లు తప్పించుకు పారిపోయాడు. ఇంతవరకు అతని ఫోటో పోలీసులకు దొరకలేదు.

వయసు ఇరవై లేక ఇరవై రెండు సంవత్సరాలుంటాయి. తెలుగు, తమిళం, కొద్దిగా ఇంగ్లీషు మాట్లాడతాడు. మారువేషాలు వేయటంలో మొనగాడు ఎలాంటి తాళాన్నయినా తీస్తాడు. చెంగల్పట్టు చుట్టుపక్కల నార్త్ ఆర్కాట్ జిల్లాలోనూ చాలా వూళ్లలో అతనికి ఆశ్రయమిచ్చే వాళ్లు వుండ వుండాలి. సాధారణంగా అతను ఒంటరిగా వెళ్లే ఆడవాళ్ల మెళ్లోని నగలు తస్కరించి పారిపోతాడు. క్షణంలో ముసలి వనితగానో, అత్తరు సాయిబులానో, పంజాబీ దాడీవాలాలానో, ఊర్ధ్వపుండ్రాలు ధరించిన పూజారిలానో ఆఖరుకు కుష్ఠు రోగిగానో మారిపోయి పోలీసుల కండ్లు కప్పుతున్నాడు. అతని ఎడమచేతి బొటన వేలి గోరుపైన గుండ్రని పుట్టు మచ్చ వుంటుంది.

అతన్ని పట్టి బంధించిన వారికి అయిదువేల రూపాయలు బహుమానం ప్రకటించి ఆరు నెలలయింది.

రిపోర్టు చదువుతుంటే రూపకు తాను బి. ఏ. చదువుతూ పక్షి తీర్థం వచ్చినప్పుడు జరిగిన సంఘటనలు గుర్తొచ్చాయి! తన కళ్ల ఎదుటే అతను రెండుమార్లు తప్పించుకొని పోవడం చూసి వుంది! స్వరూప్ ఎడమ బొటనవేలి గోరిపైన పుట్టు మచ్చ వుందని ఆంటి అంటుంటే విన్నది.

"రూపా! మన వాళ్లు చింటూగాడిని ఎలా వల వేసి పట్టుకుంటున్నారో వెళ్లి చూద్దాం" అన్నాడు తంగవేలు.

"అలాగే సార్" అంటూ క్వార్టర్స్‌కు వెళ్లి కాకి దుస్తులు, టోపి, కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని వచ్చింది.

యస్. పి. గారి జీపు సెటిల్‌మెంట్ గ్రామం దిశగా వెళ్లింది. ఆ గ్రామంలోని వారంతా కొండ జాతివారే. స్వాతంత్ర్యం రాక ముందు వారంతా దొంగతనాలూ, దోపిడిలు చేసుకు బ్రతికేవారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వం వారికి యీ వూరు కట్టి యిచ్చి, కుటుంబానికి నాలుగెకరాల చొప్పున పంట భూమి యిచ్చి, భూమి సాగు చేసుకొనటానికి ఋణాలు, ఎరువులు, విత్తనాలు సమస్తం సప్లయి చేస్తూ వారిని మామూలు మనుష్యులను చేయాలని సర్వప్రయత్నాలూ చేస్తున్నది!

కాని కుక్క తోక వంకరలానే ఆ గ్రామంలోని ప్రజలు పాత అలవాట్లు మానలేక తరతరాలుగా వస్తున్న కులాచారాన్ని వదలలేక వెనుకటి పద్ధతిలోనే జీవిస్తూ ప్రభుత్వం వారందించే సహాయాన్నంతటిని దిగమింగుతూ జల్సాగా జీవితం గడుపుతున్నారు. ఆ గ్రామంలో నమోదయిన ప్రజలెవ్వరూ అక్కడ కనపడరు. వాళ్లు ఇతర జిల్లాలలోనూ ఇతర రాష్ట్రాలలోనూ దొంగతనాలూ దోపిడీలు చేయటానికి వెళ్తారు. ఆడవాళ్లు దొంగతనంగా సారాయి బట్టీలు

పెట్టి సారా అమ్ముతూ డబ్బు చేసుకుంటారు.

మామూలుగా పోలీసులెవరైనా సోదా చేయటానికి వెళ్ళినప్పుడు ఆ యిళ్ళలో వారికి ఏమి విశేషం కనపడదు. చోరీ సొత్తుగాని, దొంగ సారా పీపాలుగాని చుట్టుపక్కల కొండలలో, తుప్పలలో, భూస్థాపితం అయి వుంటాయి. ఎర్ర టోపీ ఆమడ దూరాన వుండగానే సంజ్ఞలు చేసుకొని జాగ్రత్తపడి పోతారు! పోలీసులు చుట్టుపక్కల వున్నంతసేపూ బుద్ధిమంతుల్లా వుండిపోతారు. వీలుంటే కానిస్టేబిల్స్‌కు ఫారిన్ విస్కీ, స్మగుల్డ్ సామాన్లు బహుమానాలిచ్చి ప్రసన్నుల్ని చేసుకోజూస్తారు.

ప్రభుత్వం వద్ద నుండి పొందుతున్న సహాయం సరదాలకు ఖర్చుపెట్టుకుని భూమి సరిగా సాగు చేయక పంటలు పండడం లేదంటూ గోలెడతారు.

యస్. పి. గారి జీపు వెళ్ళేసరికి అక్కడ సంకుల సమరం సాగుతున్నది.

సి. ఐ. రెండు వేన్ల జవాన్లతోనూ గ్రామాన్ని చుట్టు ముడుతున్నాడని ఎలా పసిగట్టారో గ్రామంలో ఒక్క యువకుడూ లేకుండా పరారయిపోయారు. జవాన్లు గ్రామం చుట్టూ వలయాకారంలో నిలబడి ఇళ్ళను సమీపించే కొద్దీ పెద్దగా అరుపులూ, పెడబొబ్బలతో స్త్రీలు పిల్లలూ గల్లంతు చేయడం మొదలెట్టారు. కాలిముత్తు ఒక యింటిలోకి సోదా చేయటానికి వెళ్ళబోతుంటే లోపల నుండి ఆడవాళ్ళు జవాన్ల మీద కారం చల్లుతూ గల్లంతు చేయసాగారు.

కారం కళ్ళలో పడ్డ జవాన్లు కేకలు పెడుతూ ఇవతలకు రాగానే పక్క యిళ్ళవాళ్ళు వాళ్ళ మీద పేడనీళ్ళు చిమ్ముతూ, ఇసుక దుమ్ము చేటలలో ఎత్తిపోస్తూ బాధించసాగారు. దూరాన వున్న యిళ్ళ నుంచి కత్తెర రాళ్ళు గురి చూసి పోలీసుల మీద విసురుతూ చికాకు కలిగించసాగారు. లాఠీలతో బాదుదామని చూస్తే ఎదురుగా ఒకళ్ళూ కనపడరు.

ఫైరింగ్ ఆర్డర్ ఇవ్వటానికి అందరూ ఆడవాళ్ళే! ఆడవాళ్ళ మీద ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చాడని అనిపించుకోవడం యిష్టంలేక కాలిముత్తు లౌడ్ స్పీకర్ నుండి "చింటూగాడ్ని మా కప్పజెప్పండి! మేం మీ జోలికి రాము! లేకపోతే ఇల్లిల్లూ గాలించి ఎక్కడున్నాసరే వాడిని పట్టుకు పోతాం!" అని ఎనౌన్సు చేయించాడు.

కాని అంతా శుష్క దండగ అనిపించింది. ఎవరూ బయటకు రారు!

"ఇలా అయితే పెట్రోలు పోసి ఇళ్ళన్నీ తగలెడతాం"

ఒక్కసారిగా నాలుగు మూలల నుండి రాళ్ళు వర్షంలా వచ్చి కాలిముత్తు మీదపడసాగాయి! పరుగెత్తి వెళ్ళి వాన్‌లో కూర్చుని తలుపు వేసుకున్నాడు కాలిముత్తు.

యస్. పి. గారి జీప్ వచ్చేసరికి పరిస్థితి అలా వుంది. కాలిముత్తు విషయం చెప్పగానే తంగవేలు కోపంతో మండిపోసాగాడు.

చింటూను తరుముకు వచ్చిన జవాన్లను పిలిపించాడు. చింటూ గ్రామంలో ఒక యింటిలోకి వెళ్ళడం చూసామని, సి. ఐ. గారు వచ్చేలోగా గ్రామం నుండి చాలామంది యువకులు వెనక వైపుగా కొండలలోకి, తుప్పలలోకి పారిపోయారని, చింటూ ఇప్పుడా యింట్లో వున్నాడో లేడో చెప్పలేమని అన్నారు వాళ్ళు.

వాళ్ళు చూపించిన యింటి పైకి పోలీసులంతా వెళ్ళి లోపల ఎవరున్నాసరె పట్టి బంధించి తీసుకురమ్మని పంపాడు తంగవేలు.

పోలీసులు పాకల మీద వున్న తాటాకులు, కొబ్బరాకులు, రేకు ముక్కలు ముఖాల కడ్డం పెట్టుకుని ఒక్కుమ్మడిగా ఇంటి మీద పోయి పడ్డారు. నాలుగు వైపులా మట్టి గోడలను పగులగొట్టుకుని ఇంట్లో జొరబడ్డారు.

కాళికాదేవిలా నాలుగు వైపులకూ కారం గుప్పిళ్ళతో చల్లుతూ నుల్చుందొకామె లోపల. ముఖాలకు అడ్డం పెట్టుకుని అంతమంది వచ్చి పడ్డా లెక్కచేయకుండా తన పని తాను చేసుకుపోసాగింది గాని జవాన్లందరూ చుట్టుముట్టి పెడరెక్కలు విరిచికట్టి తంగవేలు దగ్గరకు తెచ్చారు.

"చెప్పు! వాడెక్కడకు వెళ్ళాడు?" అని ప్రశ్నించాడు తంగవేలు.

తల ఎత్తి నిర్లక్ష్యంగా అతని వంక చూసిందామె.

"స్టేషన్‌కు తీసుకురండి" అంటూ జీపు ఎక్కి కూర్చున్నాడు.

ఇళ్ళన్నీ గాలించినా చింటూ ఆచూకీ దొరకలేదు!

(ఇంకా ఉంది)

సామాన్యుని డైరి

వేధించే భర్త – భార్య ఆత్మహత్య!

కేరళ త్రివేంద్రంకు చెందిన వర్కలై అనే వూరుకు చెందిన 23 ఏళ్ళ రజినా అనే ఆమెకు, పగల్‌కురి అనే వూరుకు చెందిన నాసర్ అనే అతనికి 12–9–85లో పెళ్ళయిందట. రజినా మొన్న 20వ తేదిన నిద్రమాత్రలు తిని ఆత్మహత్య చేసుకున్నదట. ఆమె రాసిన డైరీలో తన భర్త తనను ఎప్పుడూ ప్రేమగా చూడలేదని, కామం తీర్చే వో 'యంత్రంగానే చూసేవాడని, తన పుట్టింటి నుంచి డబ్బు తెమ్మని అనునిత్యం వేధించేవాడని, డబ్బు కోసమే తనను కట్టుకున్నట్టు అతడు ప్రకటించేవాడని, తాను గర్భిణి అని చెప్తే ఏ మాత్రమూ సంతోషించక, గర్భస్రావం చేయించుకోమని శాసించాడనీ రాసిందట. డబ్బుకోసం, కామం కోసం భార్యను చేరే మగవాడితో కాపురం కన్నా మరణమే మేలు అని ఆమె తన డైరిలోని తన ఆఖరు రోజు పేజీలో రాసుకుందట!

అర్ధరాత్రి హత్య!

సేవానిలయం అనే వో తమిళగ్రామంలో 60 ఏళ్ళ కుప్పుసామి దేవర్ అనే లక్షాధిపతి తన మనుమలతో, మనుమరాండ్రతో చేరి పడుకుని వుండగా అర్ధరాత్రి ఢుమిల్ ఢుమిల్ అని పిస్టలు శబ్దం అయ్యిందట. ఎవరో ఆయన్ని 13 సార్లు కాల్చారట. తుంటి, వెన్ను భాగంలో యీ తూటాలన్ని దిగాయట. ఆపదస్థితిలో ఆసుపత్రిలో చేర్చారటాయన్ని. ఆయన నాలుగో కొడుకు మిచ్చరాజ్ తన అన్నగారి పెళ్ళాం చెల్లెల్ని ప్రేమించాడట ఆ ప్రేమ వివాహానికి యీ పెద్దాయన వొప్పుకోలేదని ఆ మిచ్చరాజ్ యీ పని చేసి వుంటాడని ఆ యింటి వారంతా అన్నారట. మిచ్చరాజ్ కనబట్టం లేదట– మరిహనేం!

వైద్యానికి తేలు విషం!

పాము విషంలాగ తేలు విషం కూడా వైద్యానికి వుపయోగిస్తుందట. కానీ తేలుకు వచ్చే విషం చాలా తక్కువ అనీ, బోలెడు తేళ్ళ కొండెలను పిండితే తప్ప పిసరంత విషం రాదని విజ్ఞానులు అంటూ 20 వేల తేళ్ళ నుంచి 5 గ్రాముల విషం మాత్రమే వస్తుందని వివరించారట. ఈ విషం నరాల బలహీనతను కుదిర్చే వైద్యానికి చాలా వుపయోగమట.



అతి పొడవైన కురులు!


ప్రపంచంలో కల్లా అతి పొడవైన కురులు జపాన్‌కు చెందిన హిరొకో యామ్‌సాకి అనే సుందరివట. ఆమె జుట్టు 264 సెంటి మీటర్లు పొడవట.


కట్న పిశాచానికి మరో అబల బలి!

కర్నాటక కోలార్ రాబర్ట్‌సన్ పేట అనే వూరికి చెందిన శాంతి అనే ఆమెకు, కుమార్ అనే అతనికి ఏడు నెలల క్రితం పెళ్ళయిందట. పెళ్ళికి పూర్వమే కుమారుకు మాసిలామణి అనే అతని భార్య శెల్వం అనే ఆమెతో సంబంధం వుందట. వీరిరువురూ కలసి శాంతిని యింకా మీ బాబు నడిగి కట్నం తేవే అని నానా బాధలూ పెట్టేవారట. ఒకనాడు శాంతి తిరగబడి మాట్లాడే సరికి యిద్దరూ ఆమె మీద కిరసనాయిలు పోసి నిప్పంటించేశారట. వేలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శాంతి తన చావు స్టౌ ప్రేలుడు వల్ల సంభవించిందని చెప్పి చనిపోయిందట. శాంతి తండ్రి ఫిర్యాదుపై పోలీసులు ఆరా లారంభించారట

మత్తు మందుల రహస్య వ్యాపారం!

యునైటెడ్ స్టేట్స్‌లో నిషా నిచ్చే నల్లమందు, గంజాయి వంటివి దొంగతనంగా, రహస్యంగా, అమ్ముడవడం నానాటికి పెరిగి పోతోందట. ఒక్క 1984 లోనే పన్నెండు టన్నుల మందు నల్ల బజారులో అమ్మ బడిందట. అక్కడి పోలీసులు ఆ సంవత్సరంలో కేవలం 400 గ్రాములు పట్టుకుని ఆనందంతో గంతులు వేశారట. □


పని చేస్తుంది, పుష్టి నిస్తుంది
– జీవన్‌టోన్
బలహీనమైన, అనారోగ్యమైన జీవకణాలపై శీఘ్రంగా పని చేస్తుంది. రక్త ప్రసరణను అధికంచేసి, ఆరోగ్యాన్ని, బలాన్ని, కండ పుష్టిని యిస్తుంది.
జీవన్‌టోన్ లేబుల్‌ను కంపెనీకి పంపి గొప్ప బహుమతి టికెట్టు పొందండి
ఒక సీసా వాడిన తర్వాత మీ అవసరానికి మరెన్ని సీసాలు కావాలో మీరే నిర్ణయించుకోవచ్చును.
మీకు మంచి ఆరోగ్యం లేకపోతే అనేక రోగాలు మిమ్ము చుట్టుముట్టుతాయి.
తగినంత ధారుఢ్యం, బరువు, కండబలం, పుష్టి సమకూరిన వెంటనే మందు వాడకం ఆపు చేయండి. పిమ్మట శరీరం చిక్కిపోవడం వుండదు.
Sole Distributors for (A. P.)
Sanjeevini Pharmaceuticals
No. 39/188, Vadigeri
KURNOOL-518 001
ఇప్పుడు బొంబాయి యింకా భారతదేశమంతటా ప్రముఖమందుల షాపులు, జనరల్ స్టోర్సులో లభిస్తాయి
JEEVANTONE
For V. P. P.
JEEVANTONE PRODUCTS
P.B. No. 880
17/2, Cambridge Road,
Bangalore-560008
450 Gms
Rs. 33.00
SINDU



భారత భూ భాగం మీద.... స్వదేశంలో అడుగు పెట్టే సరికి మనసు ప్రశాంతంగా... హాయిగా... ఆనందంగా అనిపించింది.

పదేళ్ళ క్రితం చదువు పేరుతో బాబాయ్ తన దగ్గరకు తీసుకుపోయాడు. దేశం కాని దేశంలో ... పరాయి ప్రభుత్వం పంచన పరదేశియై చదువు వెలగబెట్టాడు తనిన్నాళ్ళూ.

నిజంగా –

ఈ పదేళ్ళు ఎంత చిత్ర క్షోభననుభవించాడు తను?!

తల్లిని .. తండ్రిని .. తన వాళ్ళనందర్నీ ఒదిలేసి బాబాయ్‌కి తను... తనకి బాబాయ్ ... ఒకరికొకరు తోడుగా కాలం గడిపారు ఇన్నాళ్ళూ.

బాబాయ్ పిన్ని పోయాక అయినా ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండియా తిరిగి వచ్చెయ్యొచ్చు. కానీ, బాబాయ్ కెందుకో స్వదేశమన్నా ... స్వగ్రామమన్నా తగని మంట!

చదువు పూర్తయింది.

ఇక తనకక్కడ అరక్షణం కూడా నిలువ బుద్ధి కాలేదు. బాబాయ్ తనకి ఉద్యోగాన్వేషణ ప్రారంభించేసరికి తనే ససేమిరా ఇండియా వెళ్ళాలని పట్టుబట్టి బయల్దేరాడు.

తనూ తండ్రికి ఒక్కడే వారసుడు.

తండ్రి తరువాత ఆస్థి... అధికారం తనే కాపాడుకోవాలి. పై దేశంలో పైసల కోసం పరాయి నీడన తల దాచుకోవడం నాకు సుతరామూ ఇష్టం లేదు

బొంబాయిలో విమానం దిగి వెంటనే రాజమండ్రి చేరుకున్నాను. నా కోసం తండ్రి... తల్లి... తమ ఫ్యాక్టరీ ఉద్యోగులు ఎందరు .... ఎన్ని విధాలుగా స్వాగతం పలికారు?

రైల్వే స్టేషనంతా తన రాకతో కొత్త అందాలు సంతరించుకుంది. ఆ రోజు దిన పత్రికలన్నీ తన ఆగమనానికి ఆశీర్వాదాలు పలికాయి.

నేను వూర్లో అడుగు పెట్టి పెట్టగానే తండ్రి ఆఫీసు అధికారం.... ఆస్థి .... నా చేతిలో పెట్టాడు.

"సారీ! డాడీ! నేను ఈనెల రోజులూ ఈ వూరు ... ఈ ప్రాంతం ... మన ఫ్యాక్టరీ ... నా పాత ప్రాణమిత్రులు అందర్నీ కలసి నా అనుభూతుల్ని ... అనుభవాలని నెమర వేసుకున్నాక .... అప్పుడు .... మిమ్మల్ని మీ బాధ్యతల నుండి విముక్తున్ని చేస్తాను. అభ్యంతరం లేదు కదా!"

నా అభిప్రాయానికి అమ్మ కూడా ఆశ్చర్యపోయింది.

ఆ సాయంత్రం –

ఫ్యాక్టరీలో డిన్నర్ ఏర్పాటు చేసాడు తండ్రి. ఆ వూర్లో ... ఆ పట్టణంలో పెద్ద ... పెద్ద వ్యాపారస్థులందరూ విమానాల్లాంటి కారుల మీద రాణీల్లాంటి భార్యామణులతో సూర్యుడి వెలుగు జిలుగులు అద్దుకున్నట్టూ అందరూ మెరుపులతో మైమరపించే సుగంధాన్ని వెదజల్లుతూ ఫ్యాక్టరీ ఆవరణలో అడుగు పెట్టారు.

అందరూ –

డబ్బున్న మహానుభావులే!

కానీ,

తమ ఆస్థి ఇంత ఎదగడానికి కారణభూతులు ... తమ ఫ్యాక్టరీ ఇంత ఉన్నత స్థాయికి చేరుకోవటానికి తమ జీవితాల్ని సమిధలు చేసిన ఫ్యాక్టరీ వర్కర్లు ఏరీ?! రారేం?!

డాడీ దగ్గరకు వెళ్ళి అదే విషయం అడిగాను.

"వర్కర్సా?! వాళ్ళా! వాళ్ళెందుకురా ఈ పార్టీకి. ఇదంతా మన ఫంక్షన్. డబ్బున్న వాళ్ళు విందు భోజనాలివి. ఇందులో – ఈ ఫంక్షన్‌లో – ఇంత మంది కోటీశ్వరుల మధ్య కూటికి టికానాలేని ఆ వర్కర్లు వచ్చి కూర్చుని సహపంక్తి భోజనం చేస్తే ఏమైనా ఉందా?!"

"డాడీ!"

నాలో నాకు తెలియకుండానే ఆవేశం కట్టలు త్రెంచుకుంది. "ఛీ! ఏఁవి సంస్కారం వీళ్ళది. ఈ దేశం ఇలా తగలబడ్డానికి ఈ రాష్ట్రం ఇలా రాతి యుగానికి తరలి వెళ్ళడానికి కారణం వీళ్ళే!

తన తండ్రి లాంటి బూర్జువా సిద్ధాంతాల వాళ్ళు ఈ దేశంలో ఉన్నంత కాలం ఈ ప్రగతి గతి ఇంతే!

డిన్నర్ సహించక ఇంటికి వచ్చి పడుకున్నాను.

ఆ మర్నాడు –!

గోదావరి ఒడ్డుకు వెళ్ళాను. అలా గోదావరి గట్టున నడుచుకుంటూ రైల్వే స్టేషన్ వరకూ వెళ్ళాను. ఆ తర్వాత నేను చదువుకున్న స్కూలుకు ... కాలేజీకి వెళ్ళాను.

అప్పటికీ .... ఇప్పటికీ ఒకేలా ఉన్నాయి.

ఏ మాత్రం మార్పు లేదు.

తనేపెద్ద వాడయ్యాడు!

ఆ సాయంత్రం పాత స్నేహితుల్ని చాలా మందిని కలిసాను. అందరూ పెళ్ళిళ్ళయి సంసారాలు సాగిస్తున్నారు.

మునుపటి ఉత్సాహం ... ఉద్రేకం ఎవరిలోనూ మచ్చుకైనా కానరావటం లేదు.

అందరూ కలిసారు.

కానీ, ప్రభాకరం... ప్రభాకరం... తన ప్రాణ స్నేహితుడు... తన చిన్ననాటి మిత్రుడు కనిపించలేదు.

ప్రభాకరం!

ఏమయ్యాడు? ఎవర్నడిగినా .... ఎందర్ని అడిగినా ఎవరికి తెలీదన్నారు. వాళ్ళింటికి వెళ్తే .... ఆ ఇల్లు ఎవరో మార్వాడీ కొనేసుకున్నాడట!

ఆ రాత్రి నా మనసు నిండా ప్రభాకరమే!

ప్రభాకరం ... తనూ ఎంత అన్యోన్యంగా తిరిగేవారు! ఎంత ఆనందంగా గడిపేవారు?!

నేనడిగిన గడువు నెలరోజులూ గడిచిపోయాయి.

ఫ్యాక్టరీ అజమాయిషీ నా చేతి కొచ్చింది.

సంవత్సరం తిరక్కుండానే ఫ్యాక్టరీ నాలుగింతలు పెద్దదయింది. నాలోనూ వ్యాపార లక్షణాలు వూడలమర్రిలా జడలు అల్లుతున్నాయి.

ఆ రోజు –

విదేశీయులతో ఫ్యాక్టరీ ప్రొడక్ట్ విషయమై చర్చించడానికి హోటల్‌కు బయలుదేరాను.

కారు దగ్గర కొచ్చేసరికి ఎవరో ఓ మధ్య వయస్కుడు కారు తుడుస్తున్నాడు.

డ్రైవర్ సిగరెట్టు త్రాగుతున్నాడు ఓ చెట్టు క్రింద.

నన్ను చూస్తూనే సిగరెట్టు ఓ మూలన విసిరేసి పరుగు ... పరుగున వచ్చాడు డ్రైవర్.

డోర్ తెరిచి పట్టుకున్నాడు.

నాతో పాటు నా వెనుకే పరుగున వచ్చాడు సెక్రటరి. కారులో కూర్చొని ఇంపార్టెంట్ లెటర్ డిక్టేట్ చేసాను.

నా చేతి సైగకు కారు స్టార్ట్ చేసాడు డ్రైవర్.

అప్పుడు చూసాను అతన్ని.

నా కారు తుడిచిన అతని మొహం డ్రైవర్ ప్రక్కనున్న అద్దంలో కన్పించింది.

మాసిన గెడ్డం ... బక్క చిక్కిన మొహం ... లోతుకు పోయి పీక్కుపోయినట్టున్న కళ్ళు....

నీరసంగా... నిర్జీవంగా ఉన్నాడతను.

ఎవరతను?

ఎక్కడో చూసిన జ్ఞాపకం?!

"అతను క్రొత్తగా డ్యూటీలో చేరాడా?!" డ్రైవర్‌ని ప్రశ్నించాను.

"ఎవరు సాబ్!"

"అదే! మన కారు తుడిచాడే అతను." ఎటో చూస్తూ పరధ్యాన్నంగా అన్నాను.

"అవును సాబ్! మేనేజర్ గారు అయన్ని నెల క్రితం రోజు వారి కూలికి ఎపాయింట్ చేసారు." అన్నాడు డ్రైవర్.

ఆ రాత్రి –

నా కెందుకో నిద్ర పట్టలేదు.

నా మనసులో ఏదో అల్లకల్లోలం!

అతన్ని ఎక్కడో చూసినట్టూ ఉంది? ఎంతో పరిచయమున్న వ్యక్తిలాగా కన్పిస్తున్నా డతను? ఎవరు?!

ఉదయం లేస్తూనే ఆఫీసుకు వెళ్ళాను.

మేనేజర్ని కేకేసి అతని విషయం ప్రశ్నించాను.

"అతని పేరు ప్రభాకరం సార్! క్రొత్తగా ఈ వూరొచ్చారట." మేనేజర్ చెప్పాడు.

ప్రభాకరం పేరు వినేసరికి ఒక్కసారి షాకయ్యాను తన ప్రాణ స్నేహితుడు ప్రభాకరం కాదు కదా!

ఛీ! ఛీ!

తన స్నేహితుడు ఇంత దీనస్థితికి రాడు. ఇతను ప్రభాకరం కాదు.

కాన్ఫరెన్సుకు వెళ్ళాల్సిన పని పడి కారు దగ్గరకు వెళ్ళాను హడావిడిగా. డ్రైవర్ రెడీగా ఉన్నాడు.

మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడతను.

అతన్ని పిలవాలనిపించింది.

కాని, నా మనసెందుకో ఎదరు తిరుగుతోంది.

మేనేజర్.. సెక్రటరి .. డ్రైవర్ .. అందరూ నాకేసి పరీక్షగా చూస్తున్నారు.

కారులో కూర్చోగానే వెళ్ళమని సైగ చేసే తను... ఈ రోజు ఎందుకు సంశయంతో.. సంధిగ్ధంతో సతమతమౌతున్నాడో ఎవరికీ అర్థం కావటం లేదు.

అతన్ని పిలచి పరిశీలించాలనిపించింది.

కానీ, ఎందుకో?! గిల్టీగా ఫీలవ్వాల్సి వస్తోంది.

బూట్లు పాడయి నట్టున్నాయి. బ్రెష్ పట్టుకు రమ్మనండి." అన్నాను సెక్రటరితో

అతన్నే కేకేసాడు డ్రైవర్.

పాపం! అతను నీళ్ళగొట్టాం అక్కడే వదిలేసి పరుగు పరుగున వచ్చాడు.

సందేహం లేదు!

ప్రభాకరమే!

"ప్రభాకరం!" నా మనసు మూగగా రోదించింది.



పరుగున వెళ్ళి ఆలింగనం చేసుకోవాలనిపించింది.

కానీ!

తను ఈ ఫ్యాక్టరికి అధికారి. ఈ వూళ్ళో...... ఈ 'పట్టణంలో మకుటంలేని మహారాజు!

గదిలోకి పిలిచి ప్రభాకరంతో కష్ట సుఖాలు మాట్లాడాలనిపించింది. కానీ, టైం లేదు.

అతను మా దగ్గరకు వచ్చాడు.

మేనేజర్ నా బూట్లని బ్రెష్‌తో షైన్ చేయమన్నాడు.

"నో!" అప్రయత్నంగా అన్నాను.

"ఫర్వాలేదు సార్!.... అరేయ్! ఫేంట్‌కి బ్రెష్ తగలకుండా జాగ్రత్తగా బూట్లను క్లీన్ చెయ్యి!" సెక్రటరీ అతనికి. ... ప్రభాకరానికి చెప్పాడు.

మరేం మాట్లాడలేకపోయాను.

కారులో కూర్చున్నానే గాని నా మనసు మనసులో లేదు. అన్యమనస్కంగానే కాన్పరెన్సులో పాల్గొని తిరుగుముఖం పట్టాను.

రాత్రి పన్నెండవుతోంది.

డ్రైవర్‌ని దార్లో వదిలేసాను. పాపం! అతను కూడా ఉదయం నుండీ నాతో నే జపం చేసాడు

ఇంటికి వెళ్ళి హాయిగా రెస్టు తీసుకోవాలి!

కారు నెమ్మదిగా డ్రైవ్ చేస్తున్నాను.

కారు షడన్‌గా ఆగిపోయింది.

ఎంత సార్ట్ చేసినా స్టార్ట్ కావటంలేదు. పెట్రోలు ఉంది. బోనెట్ ఎత్తి చూసాను. ఎక్కడా ట్రబుల్ లేదు

ఎవరైనా కొంచెం త్రోస్తే స్టార్ట్ అయే అవకాశం ఉంది

చీకట్లో ఒకతను వెళ్ళిపోతూ కన్పించాడు.

చప్పట్లు కొట్టి కేకేసాను

అతను శవంలా కదిలి వచ్చాడు

ప్రభాకరం!

"ప్రభాకర్!" బాధగా అన్నాను

"ఎవరుసార్! మీరు! కారు త్రోయమంటారా!" అడిగాడు.

"ప్రభాకరు! నేన్రా! నేను. నీ స్నేహితుడ్నిరా! నీ ప్రాణ స్నేహితుడ్ని" ఉద్రేకంగా అన్నాను.

"క్షమించాలి సార్! నా పేరు ప్రభాకరం కాదు. నాకు "ప్రాణ" మిచ్చే స్నేహితు లెవరూ లేరు సార్!" అతను మూలుగుతున్నట్టు అన్నాడు.

"ప్రభాకరం!"

'ఛై' సర్దుకున్నాను.

"సార్! మీకేం మతి చలించలేదుకదా! నా పేరు ప్రభాకరం కాదు. పదండి. కారు ఎక్కండి. నాకు పనుంది" అత నన్నాడు.

కారు ఎక్కి కూర్చున్నాను.

ఇతను నిజంగా ప్రభాకరం కాడా!"

ఏమో!!

గుండె ధిటవు పరచుకన్నాను.

కారు స్టార్ట్ అయింది.

థేంక్స్ చెప్పకుండానే...... అన్యమనస్కంగానే కారు ముందుకు పరుగందుకుంది. అప్రయత్నంగా అతనికేసి వెనక్కి తిరిగి చూసాను.

చెయ్యి వూపుతూ నిలబడ్డాడతను.

"నో! వాడు.... వాడు ప్రభాకరమే!"

నా గుండె ఆనందంతో అరిచింది.

కారు ఆపి దిగాను.

వాడు నాకేసి ఆనందంగా పరిగెట్టుకొస్తున్నాడు.

నేనూ నా ఆతృతని అణచుకోలేకపోయాను.

గోదావరి ఒడ్డున..... ఇసుక తిన్నెలమీద పరుగులెట్టి ఇద్దరం చెట్టా పట్టా లేసుకు తిరిగిన రోజులు కళ్ళల్లో మెదిలాయి.

పరుగున వెళ్ళి ప్రభాకరాన్ని ఆలింగనం చేసుకున్నాను.

"క్షమించరా!" అన్నాడు ఏడుస్తూ ప్రభాకరం.


'నన్నే నువ్వు క్షమించాల్రా?" అన్నాను అక్రోషంతో!

ఇప్పుడు-

నేను ఏ ఫ్యాక్టరికి అధికారిని కాను.

ఏ సంస్థకి మేనేజింగ్ డైరెక్టర్ని కాను.

ఆ ఉదయం వరకూ ప్రభాకరం నేనూ అక్కడే..... అలాగే నిలబడి కబుర్లాడుకుంటూ ఉండిపోయాం! □



శ్రీ అహోబిల క్షేత్రం!

"పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతామ్!
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే!"

దుష్టశిక్షణ, శిష్ట రక్షణకై పలు అవతారాలెత్తిన "శ్రీ" వల్లభుడు గిరిజన మమకారంతో, వారి మధ్య గడిపిన మహోత్కృష్టావతారం "శ్రీ నరసింహావతారం". శ్వేత సంద్రములో శేష శయనంపై సొంపుగా స్వామి సన్నిధిలో సుఖాశీనురాలయిన సముద్ర తనయ 'చెంచీత'గా జన్మించి, కొండ కోనల్లో విహరించి, సరససల్లాపాలతో శ్రీ ఉగ్రనరసింహుని 'లక్ష్మీ నరసింహుని'గా మార్చిన అవతార గాథ హిందువులకు అతి పవిత్రమయినది.



పావన నృసింహస్వామి

దట్టమయిన నల్లమల అడవులలో సుందర ప్రకృతి ఒడిలో, గరుడాద్రి పర్వతాగ్రాన నెలకొని యున్న 'అహోబిల క్షేత్రం', శ్రీ నృసింహస్వామి ఆవిర్భవించి హిరణ్యకశిపుని వధించిన తావుగా చెప్పబడుతోంది.

స్థల పురాణం:-

చెట్టులెక్కగలవా, ఓ నరహరి పుట్టలెక్కగలవా! అన్న జానపద గేయంతో ప్రఖ్యాతి గాంచిన నరసింహస్వామి చరిత్ర పండిత పామరులకు కరతలామలకం.

కృతయుగంలో గరుత్మంతుడు శ్రీమన్నారాయణునికై ఘోర తపస్సాచరించి 'తన పేరు చిరస్మరణీయంగా ఆ తావు గరుడాచలంగా ప్రసిద్ధినొందునట్లు, తాను స్వామి వాహనమగునట్లు' వరములు పొందెను.

శ్రీకృష్ణదేవరాయలు



హిరణ్యాక్ష హిరణ్య కశిపులు ఈ గరుడాద్రిని నెలవుగా చేసుకొని లోక కంటకులు కాగా 'వరహావతారం'తో హిరణ్యాక్షుని, 'ఉగ్ర నరసింహావతారం'తో హిరణ్య కశిపుని వధించి, లోక కళ్యాణం గావించి ప్రహ్లాదుని రాజ్యాభిషిక్తుని గావించి, భక్తుని కోర్కె మేరకు అచట వెలిసెను.

ఉగ్ర నరసింహునిగా అవతరించిన శ్రీహరి ప్రహ్లాదుని స్తోత్ర ప్రవచనాలతో నవనృసింహ రూపులలో క్రమ క్రమంగా శాంతించి 'పావన నృసింహుని'గా భక్తులను ఆదుకుంటున్నారు.

ఉగ్రనరసింహుని తిలకిస్తూ "నరసింహం పరం దేవం, అహోబలం, అహో బలం" అని దేవతలు కీర్తించెరు కనుక, "అహో బలం"గా ఈ క్షేత్రం ప్రసిద్ధినొంది, కాలక్రమేణా "అహో బిలం"గా స్థిరపడింది.

చరిత్ర:-

అతి పురాతనమైన ఈ క్షేత్రస్వామి, క్రి. శకం 11వ శతాబ్దంలో చాళుక్యరాజు విక్రమాదిత్యునిచె కొలువబడినట్లు చెప్పబడుతోంది. విజయనగర సారధి శ్రీకృష్ణదేవరాయుని కాలంలో ఆలయ నిర్మాణాభివృద్ధి జరిగింది. ప్రస్తుతం ఎండోమెంట్సు వారి ఆధీనంలో అభివృద్ధి పొందుతోంది.

క్షేత్ర రూపురేఖలు:-

ఈ పవిత్ర వైష్ణవ క్షేత్రం మూడు ప్రధాన భాగాలులో అలరారుతోంది.


పర్వత శిఖరాగ్రాన సముద్ర మట్టానికి సుమారు 2,500 అడుగుల ఎత్తున "ఎగువ అహోబిలం", పర్వత మధ్య భాగాన "దిగువ అహోబిలం", కొండ దిగువన "అహోబిలం" గ్రామం నెలకొని యున్నవి.

ఎగువ అహోబిలంలో ఉగ్రనరసింహస్వామి ఆలయం ఎత్తైన ప్రాకారంతో నిర్మింపబడి యుంది. నరసింహస్వామి తొడలపై హిరణ్యకశిపుడు, ఎదురుగా వినమ్రుడై నిల్చిన ప్రహ్లాదుని విగ్రహం భక్తులకు కనువిందు చేస్తాయి. ఇక్కడ గల పెద్ద ఉక్కు స్తంభమే నాడు దానవ చక్రవర్తిచే బేధింపబడిన స్తంభమని భక్తుల నమ్మకం. ఇక్కడ గల "రక్తకుండం"లోని నీరు ఎప్పుడూ ఎండక రక్తవర్ణంతో శోభిస్తుంది. శత్రు సంహారానాంతరం, చక్రధారి చేతులు ప్రక్షాళన గావించుకున్న జలాశయమని భక్తుల విశ్వాసం.

గరుడాద్రి నుండి 'దిగువ అహోబిలం' వచ్చు త్రోవలో "గరుడాద్రి నృసింహుడు, వరాహ నృసింహుడు, లక్ష్మి నృసింహుడు, యోగ నృసింహుడు, కారంజ నృసింహుడు, ఛత్రవట నృసింహుడు, జ్వాలా నృసింహుడు, భార్గవ నృసింహుడు, పావన నృసింహుడు మున్నగు నవ నృసింహ రూపులతో శ్రీహరి భక్తులను తన్మయులను గావిస్తాడు. దిగువ అహోబిలంలో 'పావన నృసింహుని' ఆలయం గలదు.

లక్ష్మీ నరసింహాలయంలోని చిత్రకళ





కొండ కొనల మధ్య పరవళ్ళు త్రొక్కే 'భవనాశినీ' నది

'అహో బిలం' గ్రామంలో 'శ్రీ లక్ష్మి నరసింహస్వామి' ఆలయం నెలకొని యున్నది. 'శ్రీ వేంకటేశ్వరుడు కళ్యాణానంతరం, సతీ సమేతుడై లక్ష్మినరసింహులను' ప్రతిష్ఠించి, తిరుమలకు వెడలెనని చెప్పబడుతోంది.

పర్వతాగ్రము నుండి కొండలను దొలుచుకొని ప్రవహించే సర్వపాపహారిణి, పుణ్య 'భవనాశినీ' నది కిరుప్రక్కల, "రక్త కుండ తీర్థము, నృసింహ తీర్థము, రామ లక్ష్మణ తీర్థములు, భీమ తీర్థము, శంఖు తీర్థము, వారాహ తీర్థము, సుదర్శన తీర్థము, చూత తీర్థము, ధారా తీర్థము, గజకుండ తీర్థము, వినాయక తీర్థము, భైరవ తీర్థము యను పద మూడు తీర్థములు నెలకొని భక్తులను పునీతం గావిస్తున్నాయి.


రవాణా వసతి సౌకర్యములు:-

కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డకు సుమారు 30 కిలో. మీ., నంద్యాలకు సుమారు 50 కి. మీ. దూరంలో యున్న ఈ క్షేత్రానికి రెండు తావులనుండి విరివిగా రవాణా సౌకర్యాలున్నాయి.

టి. టి. డి., టూరిజం వారి వసతి గృహాలు భక్తులకు అందుబాటులో వున్నాయి.

ఉత్సవ రోజులు:-

ప్రతీ సంవత్సరం ఫాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవం, కల్యాణోత్సవం జరుగుతాయి. పర్వతాగ్రాన వెలసిన "ప్రహ్లాద సమేత ఉగ్ర నరసింహాలయం" ఉత్సవ రోజులలోనే వీక్షింపగలం. (ఆలయం వరకూ గల సుదారుణమైన రస్తా సుగమ్యం గావింపబడుతుంది రోజుల్లో). ప్రతీ శనివారం స్వామి దినం. ఉత్సవ రోజుల్లో లక్షలకొలది భక్తులు పలు తావులనుండి వచ్చి స్వామిని సేవిస్తారు.




'గుహ' నరసింహాలయం
గాలిగోపురం

ఉపశ్రుతి:-

సాధారణ రోజులలో కూడా ఉగ్రనరసింహాలయం దర్శించేటట్లు రస్తా సుగమ్యం గావిస్తే, సుదూర ప్రాంతాల నుండి వచ్చే సందర్శకులు, క్షేత్రాన్ని సంపూర్తిగా సందర్శించి సంతృప్తులవుతారు. కార్యనిర్వాహక వర్గం ఈ విషయం పరిశీలిస్తే బాగుంటుంది.

వ్యాసం, ఫొటోలు:
-నిడమర్తి ఆదిలక్ష్మీప్రసాద్



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

కాలుతున్న కట్టెలా మంచంలో పడివున్న కొడుకుని చూస్తుంటే సీత కళ్ళు జలపాతం అయ్యాయి.

గుక్కెడు పాలు కూడా తాగలేదు.

కళ్ళు తెరిచి చూడ లేదు.

క్షణాల్లో జ్వర తీవ్రత హెచ్చి పోయింది.

'ఊఁ.... ఊఁ...." అని సన్నగా మూలుగుతూ డొక్కలు ఎగరెయ్యటం మొదలు పెట్టాడు నాని.

కొడుకుని ఒళ్ళో కూర్చో పెట్టుకుని సీత గాభరా పడుతుంటే ఖంగారుతో సుబ్బులు డా. ఆనంద్‌కి ఫోన్ చేసి పరుగున సీత దగ్గరకి వచ్చింది.

సీత నానిని ఒళ్ళో పడుకో పెట్టుకుని కుదుపుతూ....

"ఓరే నానీ.... నా బంగారు తండ్రి.... ఒక్కసారి నాకేసి చూడు... ఓరి భగవంతుడా? నేనేం చెయ్యను.... నాయనా నానీ.... నా కన్నా.... ఇటు చూడు.. మీ అమ్మ కేసి చూడవూ....? ...."

"... ...."

కాని నాని కళ్ళు విప్పలేదు. తల్లి కేసి చూడలేదు. సరికదా... క్రమంగా మూలుగు కూడా ఆగి పోతూంది. డొక్కలు ఎగరెయ్యటం తగ్గింది. శ్వాశ కూడా తగ్గి పోతూంది.

సీతకి గుండె గుభిల్లు మంది.

"ఓరి నాయనో.... ఓరి భగమంతుడో...." అంటూ సుబ్బులు మళ్ళీ ఫోన్ దగ్గరకి పరిగెత్తింది.

డా. ఆనంద్ బయలుదేరి పది నిమిషాలు అయ్యిందని నర్స్ సమాధానం చెప్పింది.

ఇంతలో "సుబ్బులూ...." అంటూ పెద్దగా కేకపెట్టింది సీత

సుబ్బులు గభాల్న దూకినట్టు సీత దగ్గరకి పరిగెత్తుకుని వచ్చింది.

"ఒసె సుబ్బులూ ఏమిటే వీడు ఇలా అయిపోతున్నాడు.. నాకు భయంగా వుందె " అంది ఏడుపు గొంతుతో.

సుబ్బులు గభాల్న సీత దగ్గర కూర్చుని నానిని ఒళ్ళోకి తీసుకుంది.

అప్పటికే నాని పరిస్థితి పూర్తిగా దిగజారి పోయింది.

తెల్లటి లేత ఒళ్ళు నీలం రంగుకి మారి పోయింది

ఒళ్ళు చల్ల బడింది. అంతే. అయిపోతూంది దీపం . ఆరిపోతూంది.

సుబ్బులు గొల్లు మంది.

'ఓరి నాయనో ... ఇదెక్కడి మాయదారి జబ్బు భగమంతుడో . " అంటూ నాని అరికాళ్ళల్లో గట్టిగా చేత్తో రుద్దుతూ వేడి పుట్టిస్తూంది.

ఇంతలో గుమ్మం ముందు ఆగిన కారులోంచి దిగిన ఆనంద్ సుబ్బులు ఏడుపు విని సుడిగాలిలా లోపలికి వచ్చి బాబుని అందుకున్నాడు.

కాని .

అప్పటికే పరిస్థితి చెయ్యిదాటి పోయింది.

లేతగా నవనవ లాడుతూ అమృతం తొణికిపడే నాని శరీరం నిర్జీవం అయిపోయింది.

చిన్నారి "హంస" రెక్కలు చాచుకుని అనంతంలోకి ఎగిరి పోయింది.

దానికి నాని గుండె గూడు నచ్చలేదు కాబోలు!

నాని కొద్ది క్షణాల క్రితమే ఆఖరి శ్వాస తీశాడు

వాడి కళ్ళు శాశ్వితంగా మూతలు పడి పొయ్యాయి.

డా. ఆనంద్ చేతుల్లోకి వచ్చింది నిర్జీవమైన వాడి చిన్నారి కట్టె మాత్రమే.

డా. ఆనంద్ స్థాణువు అయిపొయ్యాడు.

ఆశగా తన కేసి చూస్తున్న సీత మొఖం కేసి చూడలేక పొయ్యాడు

నిశ్శబ్దంగా తల దించుకుని నానిని తిరిగి మంచంలో పడుకో పెట్టి దుప్పటి కప్పాడు.

"నా.... నీ. .."

పిచ్చిదానిలా కేకపెట్టింది సీత

మొదలు నరికిన చెట్టులా మంచం ప్రక్కన కూలబడి కొడుకు మృత దేహాన్ని రెండు చేతుల్తో కౌగలించుకుని గుండెకి హత్తుకుంది.

"ఒరే నాయనా! నా బంగారు కొండా.... వెళ్ళి పోయావురా నన్ను ఒదిలి? మీ అమ్మనిరా... నా కేసి చూడవూ? ఇంక నాతో మాట్లాడవూ. .. నాన్నా.... నా తండ్రి?" ఆత్మశక్తి అంతా కూడ దీసుకుని కోటి దేముళ్ళకి మొక్కు కుంటూ కొడుకుని పిలిచింది.

కాని నాని పలక లేదు.

ఆ తల్లి ఆర్తనాదం వినిపించ లేదు.

అనంతవాయివుల్లో.... అంతరిక్షంలో... నీలి నీలి మేఘాల్లో ...

జరిగిన కథ- 21: పచ్చగా, బొద్దుగా ఉండే నానంటే ప్రభాకర్‌కి అప్పుడప్పుడూ అనురాగంతో హృదయం పులకరించేది. సీతంటే కూడా అతనికి అనురాగమే కానీ అదంతా అతని మనసుకి పరిమితం. తమ కుమారుని పెళ్ళికి పిలవడానికి ప్రభాకర్ మొదటి భార్య తల్లి, తండ్రి తమ రెండవ కూతురితో కూడా ప్రభాకర్ ఇంటికి వచ్చి వెళ్లారు. ప్రభాకర్‌కి మామగారు, అత్తగారు వచ్చి వెళ్ళినప్పటి నుంచి మరి మరి సంధ్య జ్ఞాపకం వస్తూంది. ప్రభాకర్ పిల్లల్ని తీసుకుని బావమరిది పెళ్ళికి వెళ్ళాడు. నానికి జ్వరం వస్తే డా ఆనంద్ చూసి మందిచ్చి వెళ్ళాడు. నానికి జ్వరం తగ్గినట్లే తగ్గి మర్నాడు తెల్లవారే సరికి హై టింపరేచర్ వచ్చేసింది.

స్వర్గంలో.... ఎక్కడో మనకి తెలియని పంచ భూతాల్లో వాడి ప్రాణం విలీనం అయిపోయింది.

సీత మనసు చీలికలు వాలికలు అయిపోయింది. ఆమె గుండె బ్రద్దలయి ఆ రక్తం ఆవిరియై. ఆమె కళ్ళల్లో తుఫానుగా వర్షిస్తుంది.

నాని మృత దేహాన్ని చూస్తూ సీత పిచ్చిది అయిపోయింది. గొంతు తెగిన దానిలా రోదిస్తూంది.

"నీ మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నానురా? నీ కోసం ఎన్ని కలలు కన్నానురా కన్నా? కాని నువ్వు కూడా చివరికి... నువ్వు కూడా నన్ను అన్యాయం చేసి.... ఒంటరి దాన్ని చేసి వెళ్ళి పొయ్యావేరా కన్నా? భగవంతుడా? నా కెందు కింత శిక్ష? ఈ కడుపు శోకాన్ని నేను ఎలా భరించనూ?"

సీత మాతృ హృదయం ఘోష పడుతూంది.

ఆమె గుండె రాయి అయిపోతూంది.

సుబ్బులు కూడా సీతతో పాటు కూర్చుని గొల్లు గొల్లున ఏడుస్తూంది.

డా. ఆనంద్ నిస్తేజంగా అయిపొయ్యాడు.

కదులు మెదులు లేని శిల్పంలా అలాగే స్టూలు మీద కూర్చుండి పొయ్యాడు.

జరిగింది నిజమో.... కలో.... అర్థం కానంత అయోమయంలో పడిపొయ్యాడు.

నిన్న సాయంత్రం నానిని పరీక్ష చేసినపుడు కాస్త ఆందోళన కలిగింది. కాని మంచి మందులు వాడాడు. మరొక ప్రక్క ధైర్యంగానే వున్నాడు.

కాని ఇంతలో ఇంత ఘోరం జరుగుతుందని అనుకోలేదు.

నాని మరణించాక రెండు మూడు గంటల సేపు చలన రహితంగా అయిపొయ్యాడు.

ఆ తరువాత కొద్దిగా తెప్పరిల్లి అన్నాడు-

"సీతగారూ! ప్రభాకర్‌కి టెలిగ్రాం ఇస్తాను. మీ వాళ్ళ అడ్రస్ కూడా చెప్తే.... ...."


సీత దెబ్బ తిన్నట్లు చూసింది.

ధారగా చెక్కిళ్ళపై జారిపోతున్న కన్నీటిని పయిట చెంగుతో తుడుచుకుంటు తల ఎత్తింది.

దీనంగా ప్రాధేయపడుతున్నట్లు రెండు చేతులు జోడించింది.

"అక్కర్లేదు ఆనంద్ గారూ! మీరు ఎవ్వరికి టెలిగ్రాములు ఇవ్వనక్కర్లేదు. ఈ ప్రపంచంలో నానికి నేను ఒక్కర్తినే ఏకైక బంధువుని. దయ చేసి మీరు శ్రమ అనుకోకపోతే మిగతా కార్యక్రమం కూడా మీ చేతుల మీదే జరిపించండి ."

ఆనంద్ చిత్తరువు అయిపొయ్యాడు.



జీవితం చేజారిందా

అతనికి కొద్ది సేపు నోట మాట రాలేదు. ఎలాగో తమాయించుకొని అన్నాడు.....

"కాని.... ప్రభూ.... నానికి.... తం...."

వారిస్తున్నట్లు తల అడ్డంగా వూపింది సీత.

రుద్ధమైన కంఠంతో అంది.

"వద్దు ఆనంద్‌గారూ! దయచేసి నాచేత మరి మరి చెప్పించ కండి. రాత్రికే వెళ్ళి. ఆయన చాలా రోజుల తరువాత వెళ్ళారు. వాళ్ళ ఆనందాన్ని పాడు చెయ్యటం నాకు ఇష్టం లేదు."

"అది. కాదమ్మా! ఎంత పెళ్ళి అయినా.... అంతకంటే ఎక్కువ.... నాని.... చ...."

సీత కళ్ళు జలజలా వర్షించాయి.

నానిపోతే ఆయన బాధ పడటమా? కాదు సంతోషిస్తారేమో!

"వద్దు డాక్టరు గారూ! నా చేత ఎక్కువ చెప్పించకండి. నాని నా కొడుకు. వాడికోసం నేను ఒక్కర్తినే ఏడుస్తున్నాను చాలదా? ఇప్పుడు ఎవరు వచ్చినా చేసేది ఏమి లేదు. రేపు ఆయన వచ్చాక నేను సమాధానం చెప్పుకుంటాను. ఇంతవరకు మీరు నాకు ఎంతో సహాయం చేశారు. దయచేసి మిగతా కార్యక్రమం కూడా చూడండి. ఏనాటి ఋణాను బంధమో అనుకోండి. కాదంటే..... నేనే....."

"అయ్యయ్యో....." సానుభూతితో నొచ్చుకున్నాడు ఆనంద్.

"నాకు శ్రమ అని కాదమ్మా. నాని లేడనుకుంటే.... నా..... కే.... ఇంత బాధగా వుంది. అలాంటిది...... ప్ర......"

సీత అసహనంగా తల విదిల్చుకుంది.

"ఇంకేమి చెప్పద్దు ఆనంద్ గారూ! వాడు నా కొడుకు. నా మాట ప్రకారమే చెయ్యండి. మీ వల్ల కాదంటే చెప్పండి..... " సీత కంఠం దుఃఖంతో పూడుకు పోయింది.

కాని అంత దుఃఖం లోనూ ఆమె కంఠంలో తీవ్రత వుంది.

కన్నీటి దేవతలా వున్న సీతని చూస్తు పెదవి కదిపి ఇంక ఏమి తర్కించలేక పోయ్యాడు ఆనంద్.

"ఈమె ఈ విషయంలో ఎందుకంతగ వారిస్తోందో? మూర్ఖంగా తాను ఆమె అభీష్టానికి వ్యతిరేకంగా చేస్తే ఇంకా వాళ్ల మధ్య..... ముఖ్యంగా ఆమె గుండెలో మంటలు రేకెత్తించినట్లే అవుతుంది. మిగతా విషయాల మాట ఎలా వున్నా ఇప్పుడు ఈమె .... కడుపు శోకంతో .... పుట్టెడు దుఃఖంతో వుంది. సరే..... ఆమెకి నచ్చినట్లే చేస్తే సరిపోతుంది..... కదా?....." అనుకున్నాడు.

డాక్టరు అయివుండి ఎన్నో చావులు – పుట్టుకలు చూసిన అతనికే 'నాని' మరణం హృదయాన్ని కలిచి వేస్తుంది. అంత హఠాత్తుగా జరిగి పోయింది.

అయినా ప్రభాకర్ ప్రవర్తన ఆనంద్‌కి కూడా చాలా బాధ అనిపించింది.

ఒక ప్రక్క నాని అంత అనారోగ్యంతో వుండగా అంత పట్టనట్లు ఎలా వెళ్ళ గలిగాడు?

కనీసం వెళ్ళే ముందు తనకి ఫోన్ చేసినా సరిపోయేది కదా?

ఆమె తనకగా తాను ఫోను చేసే దాకా గతి లేక పోయింది.

అదే హరిబాబుకో. మంజుకో అస్వస్తతగ వుంటే ఇలాగే ప్రవర్తించే వాడా?

ఇప్పుడు ఎంత వగచి ఏమి లాభం? చేతులు కాలాక ఆకులు పట్టుకోవటమే.....

చిన్నగా నిట్టూరుస్తు ఇవతలకి వచ్చాడు.

సీత గుండె రాయి అయిపోయింది.

'నాని' చిన్నారి మృత దేహాన్ని ఒళ్లో పెట్టుకుని అలా శిలా విగ్రహంలా కూర్చుండి పోయింది.

ఆమె కళ్ళనుంచి ధారాపాతంగా కన్నీరు జారి పోతూంది.

ఆనంద వైరాగ్యాలకి అతీతంగా ఆమె మనసు బండ బారి పోయింది.

నల్లగా కమిలి పోయి బిగుసుకున్నట్లున్న కొడుకు మొఖం లోకి చూస్తూ

అష్టకష్టములు



ధర్మపథం

ఒకప్పుడు తెనాలి రామలింగడు రాయల ఆస్థానానికి చాలా ఆలస్యంగా వెళ్ళగా, ఆలస్యానికి కారణమేమని రాయలవారు ప్రశ్నించారట! అప్పుడా హాస్యకవి "గురువుల రాక, దాదిమృతి, గుఱ్ఱపు దాడియు, వానయొద్దడిన్" అని ప్రారంభించి ఎన్నో చెప్తూ చివరికి "కరువు, దరిద్ర మాబ్దికము కల్గె నొకప్పుడె కృష్ణ రాణ్ణృపా!" అని సహజ హాస్యధోరణిలో ముగించాడట!అవి ఎంతో బాధను కలిగించే కష్టాలే కావచ్చు. ఈ పద్యంలో అతిశయోక్తి ఉండవచ్చును. కాని, ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా బాధలు పడుతున్న వారిని చూచి "పాపం! వారుఅష్ట కష్టాలూ పడుతున్నా"రని జాలిపడడం సర్వసాధారణంగా కానవస్తుంది.

కష్టాలు అనేక విధాలుగా ఉండ వచ్చును. కాని, గమనించదగిన కష్టాలను ఎనిమిదింటిని మన పూర్వీకులు నిర్ణయించారు. అవేఅష్ట కష్టాలుగా చెప్పబడుతూ ఉన్నవి. ఈ విషయంలో కూడా అభిప్రాయ భేదాలు కానవస్తున్నవి.

ఒక మతమున- ఋణము చేయుట, ఇతరులను యాచించుట, ముసలితనము, జారత్వము, దొంగతనము చేయుట, లేమి, రోగము, భుక్తశేషము - అష్ట కష్టాలు. ఋణంచేస్తే, మనస్సుకు చాలా బాధ కలుగుతుంది.

ఇతరులను యాచించడం ఎంతో సిగ్గు కలుగుతుంది. ముసలితనంవల్ల శక్తిహీనత కలిగి, శరీరానికి బాధ కలుగుతుంది. జారత్వం అవమానాన్నీ, సిగ్గునూ కలిగిస్తుంది. చౌర్యం అపకీర్తినీ, శిక్షనూ కలిగిస్తుంది. దారిద్ర్యం వల్ల ఎలాటి బాధలు కలిగేది అందరికీ తెలుసు. రోగంవల్ల శరీరానికి బాధ కలుగుతుంది కదా! భుక్తశేషాన్ని భక్షించడం నైచ్యాన్ని వెల్లడిస్తుంది. అందరూ అస్యహించుకుంటారు.

మరొక మతాన్నిబట్టి చూస్తే దేశాంతర గమనం, భార్యా వియోగం, ఆపత్కాలంలో చూడడం, ఉచ్ఛిష్ట భక్షణం, శత్రువుతో స్నేహం చెయ్యడం, పరాన్నం కోసం ఎదురు చూడడం, మోసపడుట, దారిద్ర్యం అష్ట కష్టాలు, వీటిలో కొన్ని మొదటి మతంలో ఉన్నవే!

మరొక పక్షంలో – ఇతరులకు దాస్యం చేయుట, దారిద్ర్యం, భార్యలేకుండుట, స్వయంగా కృషి చెయ్యడం, ఇతరులను యాచించుట, ఋణం చెయ్యడం, అడిగినవారికి లేదని చెప్పడం, దారిలో నడవడం- అష్ట కష్టాలు. వీటిలో వెనుక చెప్పినవీ కొన్ని ఉన్నాయి. ఇవన్ని కష్టాలే! కాని, ఎక్కువ, తక్కువ భేదం కానవస్తుంది.

–బులుసు వేంకట రమణయ్య

పిచ్చిదానిలా కూర్చుండి పోయింది.

* * * *

సాయంత్రం సంజె చీకట్లు ముసురుతుంటే మిగత కార్యక్రమం పూర్తి చేశాడు ఆనంద్.

'నాని' ని దుప్పటిలో చుట్టి తీసుకు వెడుతుంటే సితని పట్టుకొనటం కష్టం అయిపోయింది సుబ్బులుకి.

చచ్చిపోయిన లేగ దూడని కసాయి వాళ్ళు ఈడ్చుకు పోతుంటే ఆవు "అంబా(.. " అని ఆర్తనాదం చేసినట్లు సిత....

"నానీ.. " అంటూ మఃఖో ద్వేగంతో కేకపెట్టింది.

ఆనంద్‌కి గుండె చల్లగా అయి గబగబా అక్కడ్నుంచి ఇవతలకి వచ్చేశాడు.

సిత మాతృశోకం చూడలేకపొయ్యాడు. ఆ క్షణంలో ప్రభాకర్ మీద చాలా కోపం వచ్చింది. కొంచెం అసహ్యం కూడా అనిపించింది.

ఆనంద్ మిగతా ఏ విషయంలోనైనా సమర్థిస్తాడు

కాని ఒక డాక్టర్‌గా ఇలాంటి విషయాల్లో మాత్రం అశ్రద్ధని క్షమించడు. ప్రభాకర్ వచ్చాక బాగా చీవాట్లు పెట్టాలి. ఈ రోజు నాని అవుతుంది. రేపు సిత అవుతుంది.

ఇక అంతేనా పర్యవసానం?

అదే తన స్వంత పిల్లల విషయంలో అయితే ఎంత జాగ్రత్త?

పిల్లల్ని గట్టిగా తుమ్మనియ్యడు కదా? ... అనుకున్నాడు చిరాగ్గా.

"నాని" తన నర్సింగ్‌హోమ్‌లో పుట్టాడు. తన కళ్ళ ముందే ఐదు నెల్లు పెరిగాడు. అప్పుడే వాడికి నూరేళ్ళు నిండిపొయ్యాయా?

అంత పాలు కారే పసివాడ్ని మట్టిపాలు చేస్తుంటే ఆనంద్ కళ్ళల్లో అప్రయత్నంగానే కన్నీరు చిందింది.

"నిజమే! ఏనాటి ఋణానుబంధమో ఇది?" అనుకొన్నాడు నిర్వేదంగా.

నాని ఆ ఇంట్లోంచి వెళ్ళిపోయిన మరు క్షణం సితకి ఆ ఇల్లు శ్మశానంలాగ అనిపించింది.

చిలకలేని పంజరంలాగ హృదయం చిన్నబోయింది.

ఇప్పుడు ఆమెకి చావుకి - బ్రతుక్కి ఆట్టే తేడా తెలియదు!

"మృత్యువు" ఆగదు!

అది ఎప్పుడు ఎలా కబళిస్తుందో తెలియదు. ప్రాణిని ఎక్కడికి తీసుకొని పోతుందో తెలియదు.

తెలియని ఆ మృత్యువు కోసం ఎదురు చూస్తూ మనిషి బ్రతుకు పోరాటం సాగిస్తాడు.

మనిషిని క్షణాల్లో బుగ్గిని చేసే ఈ మృత్యువుని సృష్టించిన భగవంతుడు ఎంత నిర్దయుడు? భవబంధాలను సృష్టించి ఆ బంధాలను మృత్యువు రూపంలో విడగొడతాడు.

-" పూల బూజింపుమని నిద్ర మేలుకొలిపి, తట్టలో కాయ మొగ్గలు పెట్టినావు, నిశ్చలంబుగ మదిని ధ్యానింపు మనుచు, కుంటి ముక్కాలి పీట చేకూర్చినావు, పరవశంబుగ గొంతెత్తి పాడు మనుచు తెగిన తంబుర చేతి కందించినావు"- భగవంతుడి లీల ఎంత విచిత్రం? బ్రతకమని ఈ భూమి మీద పడేశాడు. కాని బ్రతకాలనే ఆశ మనసులో లేకుండా చేశాడు!

"నాని" పడుకొనే మంచం దగ్గర కూర్చుని సిత నిశ్శబ్దంగా రోదిస్తుంది.

(ఇంకా ఉంది)

రిఫ్లెక్స్

వీధి వరండా మీద వాలు కుర్చీలో కూర్చుని న్యూస్‌పేపర్ తిరగేస్తున్న నారాయణమూర్తిగారు ఎవరో చిన్నపిల్లాడు ఏడ్పు వినిపించి రోడ్డుకేసి చూసారు.

ఏడేళ్ల కుర్రాడు. జారిపోతున్న నిక్కర్ని పైకెగలాక్కుంటూ కొంప కాలి పోయినప్పుడు పెద్దవాళ్ళేడ్చినట్టుగా బిగ్గరగా ఏడ్చుకుంటూ వెళ్తున్నాడు. కళ్ళు నులుముకుంటూ ముక్కొమ్మట కారుతున్న చీమిడ్ని ఎగబీల్చుకుంటూ పీక్కోసిన గొడ్డులా ఏడ్చుకుంటూ వెళ్తున్నాడు.

"అమ్మో, అయ్యో ఎందుకో తన్నుంటారు పాపం!" అనుకున్నారు. నారాయణమూర్తిగారు. ఎందుకోగాని సరదాగా వాడితో కాసేపు కాలక్షేపం చెయ్యాలనిపించింది. గబగబా లేచి వెళ్ళి మెట్ల మీద నిలబడి, "ఒరేయ్ అబ్బాయ్! ఒకసారిలా రా!" అంటూ చప్పట్లు కొట్టి పిలిచారు.

వాడు వినిపించుకోలేదు.

"నిన్నేరా అబ్బాయ్!" అన్నారు నారాయణమూర్తిగారు.

ఆగి ... ఒక్క క్షణం ఏడుపు ఆపి ... 'నన్నా?' అన్నట్టుగా చూశాడు వాడు. "నిన్నే! ఇట్రా!"

వాడు భయం భయంగా దగ్గరికొచ్చాడు.

"ఎందుకురా ఏడుస్తున్నావ్? ఎవరు కొట్టారు?"

"ఎవరు కొడితే మీకెందుకండీ? వాడితో ఏవిటి మీకు?" అప్పుడే అక్కడికొచ్చిన కనకమ్మ వెనకనించి అంది. ఆవిడ చేతిలో పొగలు గక్కుతున్న కాఫీ కప్పు.

"ఊరికే ... పాపం ఎందుకేడుస్తున్నాడో కనుక్కుందావని" అంటూ ఆవిడ చేతిలోంచి కప్పందుకున్నారు నారాయణమూర్తిగారు.

"నన్నుండమంటారా, వెళ్లమంటారా?" అన్నట్టుగా చూశాడు కుర్రాడు.

"చెప్పవేంరా? ఎందుకేడుస్తున్నావ్? ఎవరన్నా కొట్టారా?"

"ఆఁ వాళ్లమ్మ కొట్టింది ... ఏం మీరెళ్లి ఆవిణ్ని కొట్టి వీడికి న్యాయం చేకూరుస్తారా?" నవ్వుతూ అంది కనకమ్మ.

"అబ్బ నువ్వుండవే" అని విసుక్కుని "నువ్ చెప్పరా" అన్నారు నారాయణమూర్తిగారు.

కుర్రాడు కళ్ళు తుడుచుకుంటూ, "మరేమోనండీ, ఇడ్డెన్లు తిస్కెళ్తుంటే పొట్లం కుక్కెత్తుకు పోయిందండీ" అన్నాడు చేతులు అదోలా తిప్పుతూ.

"ఇడ్డెన్లా ... ఎవరికీ తీసుకెళుతున్నావ్?"

"మా అయ్యకండి".

"ఏడిస్తే పోయిన ఇడ్డెన్లు తిరిగి రావుగా! ఇంటికెళ్లి కుక్కెత్తుకు పోయిందని చెప్పు మీ నాన్నతో. మళ్లీ డబ్బులిస్తాడు. మళ్లీ తిస్కెళుదువుగాని" పళ్ళ బిగువున నవ్వాపుకుంటూ ఉచిత సలహా పారేశారు నారాయణమూర్తిగారు. ఆసీన్‌లో వాణ్ణి చూస్తే ఎవరికైనానవ్వే వస్తుంది మరి!

"ఒరి తెలివి తక్కువ సన్నాసి!" అన్నట్టుగా చూశాడా కుర్రాడు.

"ఇయ్యడండి. కుక్కకెందుకు పెట్టేవని తంతాడండి."

"నేను పెట్టలేదు. అదే లాక్కు పోయిందని చెప్పు."

"అయినా తంతాడండి."

"మరైతే ఏం చేస్తావ్?"

కర్తవ్యం స్ఫురించినవాడిలా చటుక్కున మళ్ళీ రాగాలాపన ప్రారంభించేశాడు వాడు.

"ఊరుకోరా బాబూ!" అన్నారు నారాయణమూర్తిగారు.

వాడు ఊరుకోలేదు సరికదా, రాగాలాపన స్థాయిని ద్విగుణీకృతం చేశాడు.

"ఊరుకోరా చిట్టి తండ్రి! రూపాయిస్తాలే గాని, ఇడ్డెన్లు మళ్ళీ కొనుక్కెళ్ళువుగాని. ఏడవబాక ఊరుకో" అని భార్య వైపు తిరిగి - "లోపలికెళ్ళి ఒక రూపాయి తీసుకురా కనకం" అన్నారు నారాయణమూర్తిగారు.

"మీకు తిక్కా, చాదస్తమా?" అన్నట్టుగా చూసి లోపలికెళ్ళిందావిడ.

ఏడుపెక్కడికెగిరిపోయిందో గాని, అల్చిప్పల్లాంటి కళ్ళని చక్రాల్లా తిప్పుతూ, "ఇదంతా కలా, నిజమా?" అన్నట్టు సంభ్రమంగా చూస్తున్నాడు కుర్రాడు. ఆ మధ్య కాళ్లరిగేటట్టు తిరగ్గా తిరగ్గా మూడో కూతురికి సంబంధం ఖాయమైనప్పుడు నారాయణమూర్తిగారు ఎంత రిలీఫ్‌గా ఫీలయ్యారో - ఇపుడు వీడు కూడా అంతే రిలీఫ్‌గా ఫీలవుతున్నాడు.

"మీ నాన్నేం చేస్తాడ్రా?"

"రిచ్చా తోల్తాడండి. మరేమోనండి. రోజూ తాగొచ్చి మా అమ్మని తంతుంటాడండి! బియ్యం లేవని రాత్రి మా అమ్మ వొంట సెయ్యలేదు కదండీ; పాపం ఆకలేసి పోయుంటాదండీ ::: అందుకే ఇడ్డెన్లు తెప్పించు కుంటున్నాడండి!" భయం తొలగినందువల్ల కాబోలు, ఒకటడిగితే ఉత్సాహంగా నాలుగు చెప్పాడు వాడు.

"ఐతేపాపం నువ్వు కూడా రాత్రి అన్నం తినలేదా?"

"తిన్లేదండి. నాక్కూడా ఆకలేసి పోతాందండి. కానండి, ఇడ్డెన్లు తిస్కెళ్ళినా మా అయ్యనాకు పెట్టడండి. ఆడొక్కడే తినేస్తాడండి."

"ఎన్నిడ్డెన్లు తిస్కెళ్తున్నావ్?"

"నాలుగండి. రూపాయండి ..."

"ఇంకో రూపాయి కూడా ఇస్తాన్లేగాని నువ్ కూడా నాలుగిడ్డెన్లు తినెళ్ళు" అన్నారు నారాయణమూర్తి' గారు జాలిగా.

అంతలో "మీ చొక్కా జేబులో అన్నీ రెండు కాగితాలే ఉన్నాయి. రూపాయి నోట్లు లేవు" అంటూ వచ్చింది కనకమ్మ. దాంతో ఆయనే స్వయంగా లోపలికెళ్ళి రెండ్రూపాయలు తెచ్చి వాడి చేతిలో పెట్టారు.

కాగితం చేతిలో పడటం ఆలస్యం కోరింతలు కొడుతూ పరుగుతీశాడు వాడు.

"దారే పోయేవాణ్ణి కెలకడమెందుకు, డబ్బులొదిలించుకోవడ మెందుకు? ఇంతకీ ఏం చెప్పాడు వాడు కథ?" వెటకారంగా అడిగింది కనకమ్మ.

"పోతే పోనిద్దూ రెండ్రూపాయలేగా" అని చప్పరించేశారు నారాయణమూర్తిగారు.


"ఎవరి పిచ్చి వారి కానందం" అని లోలోనఇంకా ఏదో గొణుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయింది కనకమ్మ.

తిరిగి వాలు కుర్చీ నాశ్రయించిన నారాయణమూర్తిగారు ఇంకా వాడి గురించే ఆలోచించసాగారు.

పాపం వాళ్ల నాన్న తంతాడని బెగిలిపోయుంటాడు కుర్రాడు.

తను గనుక డబ్బులివ్వకపోతే ఈపాటికి ఇంటికెళ్ళి తండ్రితో తన్నులు తింటూ ఉండేవాడే పాపం!

అదేంటో గాని ఈ శ్రమజీవులంతా అంతే!సంపాదనంతా తాగుడు క్రింద ఖర్చు పెట్టేసి



పెళ్లాం పిల్లల్ని బొత్తిగా పట్టించుకోరు. రాత్రి వాడు కనీసం అయిదు రూపాయలన్నా తాగుండడా? గ్యారంటీగా తాగుంటాడు. ఆ అయిదు రూపాయలే గనక ఇంట్లో ఇచ్చుంటే ఇంటిల్లిపాదికీ భోజనం గడుస్తుంది కదా? ఆ ఇంగితం ఉండదు. వాడనేకాదు. దాదాపు ఈ అలగా జనం అంతా అంతే! వాళ్లైతే రూపాయలకొద్దీ తాగొచ్చుగాని, కొడుకు పొరపాటున ఒక్క రూపాయి ఇడ్లీలు పోగొడితే మాత్రం తప్పు ఊరుకోలేడు చావ బాత్తాడు ఇదివరకూడా ఎప్పుడో ఇలా జరిగే ఉంటుంది. ఆ అనుభవం గుర్తుండబట్టే ఆ కుర్ర వెధవంతగా జడిసిపోయాడు పాపం!

నాన్నా!' అన్న శ్రీనివాసరావు పిలుపు నారాయణమూర్తి గారి ఆలోచనలకి అంతరాయం కలిగించింది ఏమిటన్నట్టుగా చూసారు కొడుకు వైపు

శ్రీనివాసరావు నారాయణమూర్తి గారి చిన్న కొడుకు ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు వయసు పదిహేడు.

"ఏంలేదులే నాన్నా" అంటూ లోపలికి వెళ్లిపోయాడు శ్రీనివాసరావు

"ఏం లేదంటూ లోపలికొచ్చేస్తే ఎలాగనుకున్నావ్? ఎప్పటికైనా చెప్పక తప్పేది కాదుగా? చెప్పు.... చేసుకొచ్చిన ఘనకార్యం' లోపల్నుంచి కనకమ్మ కంఠం.

•"ఏమిట్రా, ఏమైంది?" అనుమానంగా చూశారు నారాయణమూర్తిగారు. -

శ్రీనివాసరావ్ తల దించుకున్నాడు

"ఇప్పుడు భయపడి చస్తే ఏం లాభం? ఆ భయమేదో ముందే ఉండాల్సింది" అంది కనకమ్మ గుమ్మం దగ్గరికొస్తూ.

నారాయణమూర్తి గారికి సంగతేమిటో అర్థంకాలేదు

"ఏమిటి కనకం? ఏమైంది? ఏంటి వీడిలా నసుగుగుతున్నాడు?"

"వాడ్నే అడగండి."

శ్రీనివాసరావు తల్లికేసి చురుగ్గా చూసి మళ్లీ అంతలోనే తల దించుకున్నాడు

కొడుకు వల్ల ఏదో పొరపాటు జరిగిందని మాత్రం అర్థమైంది నారాయణమూర్తి గారికి. ఏం జరిగుంటుందబ్బా? అనుకుంటూ భార్య కేసి కొడుక్కేసి మార్చి మార్చి చూశారు.

కనకమ్మ గడప దాటి ఇవతలికి వచ్చింది.

"నిన్న మీరు వాడికి టెర్మ్ ఫీజ్ కట్టమని డబ్బిచ్చారుగా ..."

నారాయణమూర్తి గారి గుండె గుభిల్లుమంది.

"ఆఁ ఇచ్చాను. నూట డెబ్బై. ఏం కట్ట లేదటనా?"

"లేదు. డబ్బు పోయిందట. సిటీ బస్‌లో ఎవడో జేబు కొట్టేశాడట! మీరలా వెళ్లగానే ఏడ్చుకుంటూ ఇంటికొచ్చేశాడు' ఒకటి కాదు రెండు కాదు, నూట డెబ్బై రూపాయలు! ఎవడి మొహాన దొబ్బెట్టాడో. ఏమో!'

"నిజమేనా శ్రీనూ?" అంటూ ఎర్రబడ్డ కళ్లతో కొడుక్కేసి చూశారు నారాయణమూర్తిగారు.

అతనింకా తల దించుకునే ఉన్నాడు. అతని కళ్లలో కంపనని గమనించి ఏదో అనబోయిన వాడల్లా ఆగిపోయారు నారాయణమూర్తిగారు. క్షణం తర్వాత "మరి నాతో ఇంతవరకూ చెప్పలేదేం?" అన్నారు భార్య నుద్దేశించి

"రాత్రి బాగా పొద్దు పోయి వచ్చారుగా; అర్థరాత్రప్పుడెందుకులే చెప్పటం అని ఊరుకున్నాను. పొద్దున్నే పేపరు ముందేసుక్కూర్చున్నారుగా!"

నిజమే. రాత్రి బాగా పొద్దు పోయాకే వచ్చారు నారాయణమూర్తి గారు. పదకొండున్నర వరకూ క్లబ్బులో పేకాట. పన్నెండు దాటుతుండగా ఇల్లు చేరారు. అసలే పేకాటలో డబ్బు పోగొట్టుకుని వచ్చారేమో ఆ సంగతి గనక రాత్రే తెలిసుంటే వెర్రి కోపంతో చిందులేసేవారే!

వెర్రి కోపం కాకపోయినా ఇప్పుడూ కోపమే వచ్చింది నారాయణమూర్తిగారికి అయినా నిగ్రహించుకుంటూ కొడుక్కేసి మరోమారు తేరిపార చూశారు.

ఇంకా అలాగే ఉన్నాడు శ్రీనివాసరావు. ఇంకా వొణుకుతూనే ఉన్నాడు

నారాయణమూర్తి గారి మనసులో అప్రయత్నంగా ఇందాకటి కుర్రకుంక మెదిలాడు. ఆయన మనసు కాస్త ముందుకు జరిగి, కొద్ది నిముషాలు క్రితపు తన ఆలోచనలను ఓ మారు స్పృశించి ::: ఒక్క నిముషం అటూ ఇటూ ఊగిసలాడింది. ఆయన దృష్టి మళ్లీ కొడుకు మీద నిలిచింది.

"ఎందుకురా అలా భయపడిపోతావ్? ఎవడో జేబు కొట్టేస్తే నువ్ మాత్రం ఏం చేస్తావ్! బాధపడకు డబ్బులు మళ్లీ ఇస్తాను. ఈ రోజు కట్టేద్దువుగాన్లే' అన్నారు ఆప్యాయంగా.

సంగతి తెలిసి ఎంత రభస చేస్తారో అని •భయపడుతూ ఉన్న కనకమ్మకి భర్త ఆ విషయాన్ని అంత తేలిగ్గా తీసుకోవటం ఎంతో ఆశ్చర్యంగా అనిపించింది. విస్ఫారిత నేత్రాలతో చూసింది నారాయణమూర్తి గారి దిక్కు.

శ్రీనివాసరావు భయపడుతూనే నెమ్మదిగా తల పైకెత్తి. తండ్రి తనకేసే చూస్తూండటంతో అంతలోనే మళ్లీ కళ్లు దించుకున్నాడు.

"డోంట్ వర్రీ టేకిట్ ఈజీ" అంటూ వేచి వెళ్లి అతని భుజం మీద చిన్నగా తట్టారు నారాయణమూర్తిగారు



'హమ్మయ్య" అనుకుంటూ నిండుగా ఊపిరి పీల్చాడు శ్రీనివాసరావ్

కనకమ్మ ఇంకా ఆశ్చర్యంగానే చూస్తూ ఉంది. □

సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? – చర్చ

అనవసరం



సెక్స్ ఎడ్యుకేషన్ విద్యాలయాల్లో ప్రవేశ పెట్టడం అనవసరం. ఎందుకంటే దానివల్ల పిల్లల భవిష్యత్తు చెడి పోయే ప్రమాదం వుంది. సెక్స్ జీవితంలో యువతీ యువకులకు ఒక వరం. ఆ వరాన్ని తల్లిదండ్రులు పెళ్ళి అనే సాంప్రదాయ పద్ధతిలో పిల్లల జీవితానికి, వాళ్ళ కలలకు, పునాది వేస్తారు. తల్లిదండ్రులు పిల్లలను విద్యాలయాలకు పంపేది వాళ్ళ భవిష్యత్తును తీర్చి దిద్దడానికి, వాళ్ళ మీద పెట్టుకున్న ఆశలు తీర్చడానికి. కాని విద్యాలయాల్లో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సెక్స్ ఎడ్యుకేషన్ ఎలా వుంటుంది అని వివరించి చెప్తే వాళ్ళ భవిష్యత్తు ఏమవుతుంది? తప్పుదారి పడుతుంది! ఇప్పటికే స్త్రీల మీద ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెడితే ఆడ, మగ, ఇద్దరూ చెడిపోయే ప్రమాదం వుంది. అభివృద్ధి చెందాయనుకున్న పాశ్చాత్య దేశాలు సెక్స్ విషయంలో ఎంతో దిగజారి పోయాయి. మన దేశంలో సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెడితే భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు తలవంపు. ఈ కాలంలో యువతీ, యువకుల మీద సెక్స్ విషయంలో సినిమాల ప్రభావం ఎంతో వుంది. సెక్స్ ఎడ్యుకేషన్ అనవసరమని ప్రవేశపెట్టవద్దని మనవి.

– ఎస్. రజియా సుల్తానా, శ్రీశైలం ప్రాజక్టు కాలనీ, సుండిపెంట

★ ★ ★

అర్థం తెలుసుకోవాలి



'సెక్స్' కు, సెక్సు ఎడ్యుకేషన్‌కు భేదం చాలా మందికి తెలియడం లేదు. వయసొస్తే సెక్సు గురించి తెలుస్తుంది అంటూ చాలా మంది రాసారు వారే సెక్సు ఎడ్యుకేషన్ వల్ల చెడి పోయే అవకాశం ఉంది అన్నారు. అందే వారు చెప్పేది వారికే అవగాహన కాలేదని బాగా అర్థం అవుతుంది అలా అనుకుంటే జంతు శాస్త్రం ఏ కొంత చదివిన ఆడా మగా అయినా చెడిపోతారని బయపడాల్సి ఉంటుంది. ఇది హాస్యాస్పదం.

అంతెందుకు.... దారిలో కోతులు కుక్కలు, గాడిదలు, గుఱ్ఱాలు సెక్సులో పాల్గొంటూ ఉంటాయి. దాదాపు ఈ దృశ్యాలు అందరూ చూస్తూ ఉంటారు. అందరూ చెడిపోరు. అంతమాత్రాన సెక్సు పూర్తిగా అర్థమూ కాదు. ఆడ మగా కలియడం మాత్రమే తెలుసుకోవడం కాదు. కలిసిం తర్వాత ఏం జరుగుతోంది? ఎలా జరుగు తోంది. సంతానం కలుగటానికి ఎవరు ముఖ్యం? ఆడా, మగా! మొగపిల్లలు కలుగలేదని రెండో పెండ్లి చేసుకుని మొదటి భార్యను వదిలే వారిని సమాజం సమర్థించు తోంది. ఆడబిడ్డకానీ, మొగ బిడ్డగానీ కలుగడానికి స్త్రీకి ఎలాంటి సంబంధం లేదని ఎందరికి తెలుసు. గ్రూపులు (రక్తం) సరిపోకపోతే ఎంత ఆరోగ్యంగా ఉన్నా సంతానమే కల్గదని ఎందరికి తెలుసు? ఇలాంటి ప్రశ్నలు ఎన్నింటికో సమాధానం ఇస్తుంది సెక్స్ ఎడ్యుకేషన్ అని నా అభిప్రాయం.

–రోజా ప్రణయ ప్రకాశ్, గుడిపాటి గడ్డ, నంద్యాల

★ ★ ★

అభివృద్ధి కుంటుపడుతుంది



సెక్స్ ఎడ్యుకేషన్ను కళాశాలలో విద్యార్థుల అమూల్యమైన కాలాన్ని వృథాపరచి చెప్పవలసిన విషయము గాదు.

ప్రతి విద్యార్థి మెదడు పరిపక్వ దశ అంటే స్వతహాగా ఆలోచించే దశ 16–17 సం నుండి ప్రారంభ మవుతుంది అటువంటి దశలో కాలేజిలో సెక్స్‌ను గురించి విపులంగా బోధించునపుడు అతని మనస్సు ఎక్కువగా ఆ విషయము పైననే కేంద్రీకృతమై యుండి తదుపరి మరియొక విషయమును బోధించునపుడు మనస్సును ఆ విషయముపై కేంద్రీకరించలేక తన అమూల్యమైన జీవితాన్ని వ్యర్థము చేసుకొనును. తద్వార దేశ సాంకేతిక వైజ్ఞానిక అభివృద్ధి కుంటుపడును. కావున విద్యార్థులు తమ అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా జీవితంలో స్థిరపడిన తర్వాత ఎన్ని విషయములనైనను తెలుసుకొన వచ్చును. కావున విద్యార్థులు కేవలము సెక్స్ ప్రలోభాలకు లోనుగాకుండా దేశాభివృద్ధికి సంబంధించిన విద్యలలో ప్రవీణులై దేశాభివృద్ధిని గావించవలయును.

– ఎం. నాగేశ్వరరెడ్డి, గిద్దలూరు

★ ★ ★

ఎంతైనా అవసరం



"సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా?" అనేది నిర్వివాదమైన ప్రశ్న. వైజ్ఞానికంగా మనిషి పురోగమనానికి తోడ్పడే ఏ ఎడ్యుకేషన్ అయినా అవసరమే. అలాంటిది సృష్టిలో నిత్య జీవితంలో అతి ప్రాముఖ్య పాత్ర వహిస్తున్న సెక్స్ విజ్ఞానం విషయంలో ఈ సంశయం, ఎందుకో అర్థం కాదు. విద్యా విధానంలో హేతువాదానికి విరుద్ధంగా విద్యార్థుల మానసిక వికాసానికి ఏమాత్రం ఉపయోగపడని అనేక చచ్చు పాఠ్యాంశాలని గుట్టు చప్పుడు కాకుండా భరిస్తూ మనిషిని వైజ్ఞానిక మార్గం వైపు నడిపించే ఎడ్యుకేషన్‌ని ప్రోత్సహించటం పోయి నిరసించటం చాలా శోచనీయం ఈ ఎడ్యుకేషన్‌ని విద్యావిధానంలో ప్రవేశ పెడితే విద్యార్థులంతా అధఃపాతాళానికి దిగజారతారని సూచించటంలో నేటి విద్యార్థిని విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని కించపరచటమే అవుతుంది సెక్స్ ఎడ్యుకేషన్‌పై తమ తీవ్ర నిరసన వెలిబుచ్చే వారంతా వాళ్ళ మీద వాళ్ళకే ఆత్మ విశ్వాసం లేకనో లేక సహ విద్యార్థినీ విద్యార్థులపైన లేకనో సెక్స్ అంటే సరి అయిన అవగాహన లేక ఒక కోణం నుండి ఆలోచించే ఎదిగీ ఎదగని మనసుల్ని ఇంకా ఎదగనీయకుండా తిరోగమనం వైపు పయనింప జేస్తున్నారు సెక్స్ అనే పదాన్ని ఫ్రీగా ఉచ్చరించటానికి కూడ సంశయించే ఈ సామాజిక స్థాయి ఇంకా ఎదగాలంటే బోధనా భాషలో సెక్స్ విజ్ఞానం ముఖ్య సబ్జెక్టుగా ప్రవేశపెట్టటం ఎంతైనా అవసరం

– పి. నీరజ, నెల్లూరు □

చీమైనా కుట్టదు

సినిమాలో తెరమీద
రంగుల్లో,
వెనక ఆర్కెస్ట్రా సంగీతంలో
నిరుపేద దుఃఖం చూస్తుంటే
గుండెలు కోసేసినట్టవుతుంది
కంటి ముందు ఎదురుగా
రోడ్డు మీద
చిరిగిన పీలికల్లో
చుట్టూ ఈగల మోతలో
కటిక పేదవాడి దుస్థితికి
చీమైనా కుట్టినట్టు
అనిపించదేం?

-శ్రీమతి తమిరిశ జానకి

అంతర్మథనం

బలివాడ రామారావు

కాలప్రవాహంలో మరో రోజుకు ప్రాణం పోస్తూ, కెంజాయరంగులో తూర్పున సూర్యుడు వెలిగిపోతున్నాడు. సద్దుమణిగిన జీవజాలంలో నవచైతన్యం పుంజుకుంటోంది. జీవనపోరాట మార్గాల్లో గందరగోళాలు సుళ్ళు తిరుగుతున్నాయి. సోమయాజులు మాత్రం రోజూలా కాక ఆ రోజు తెల్లవారుతూనే లేచి నిత్యకృత్యాలన్నీ తీర్చుకొని సిద్ధమయ్యాడు. అతని ముఖంలో ఆనందం వెలిగి పోతోంది. ఉత్సాహం ఉరకలు వేస్తోంది. 'అరూ!రెడీయేనా?' చొక్కాకు గుండీలు తగిలిస్తూ ప్రక్కగదిలోని కోసారి తొంగి చూస్తూ భార్య అరుంధతిని తొందరపరిచాడు. 'ఆఁ.. ఆఁ.. బాబి గాడికి బట్టలు వేస్తున్నానండి. సరే... ఒక్క నిమిషం' అంత తొందరగానే సమాధానం విన్పించింది. తల దువ్వుకొని అద్దం స్టాండుపై దువ్వెన ఉంచుతూండగా 'నాన్నాలూ! నేను లెడీ...' అంటూ కొత్త బట్టల్ని సరిచూసుకుంటూ వచ్చాడు అయిదేళ్ళ రవి. వాడికి కూడా తల దువ్వాడు. దేవుడి పటం దగ్గర కెళ్ళి ఊదివత్తులు వెలిగించిధూపారాధన చేయించాడు కొడుకు చేత. అలవాటు ప్రకారం ఏమి కోరకుండానే బుల్లి చేతులెత్తి దణ్ణం పెట్టాడు రవి. సోమయాజులు మాత్రం తన కొడుకును బళ్ళో యీ రోజే జాయిన్ చేయబోతున్నందు వల్ల – వాడికి చదువు బాగా వచ్చి మంచి అభివృద్ధిలోనికి రావాలని కోరుకుంటూ కళ్ళు మూసుకుని మనసులోనే ప్రార్థించాడు. 'టిఫిన్ రెడీ... మీదే ఆలస్యం' అంటూ వాళ్ళ వెనుకనే వచ్చి నిల్చుంది అరుంధతి. టిఫిన్ పూర్తి చేసి, పిడపర్తి వారి పంచాంగాన్ని ఒకసారి పేజీలు త్రిప్పి చూశాడు. 'తొమ్మిది గంటలు దాటితే ముహూర్తబలం బాగుంది. ఈలోగా నేను వీధిలో కెళ్ళి పిల్లలకు పంచేందుకు బిస్కట్లూ చాక్లెట్లూ కొని పట్టుకొస్తా.' పుస్తకాన్ని అరలో పెడుతూ అన్నాడు. 'అలాగే' అంటూ చంటిది లేస్తూ ఏడుస్తూంటే తీయడానికి లోపలికి వెళ్ళింది అరుంధతి. 'మలి నాకో?' అనుమానంగా అడిగాడు రవి. 'నీకు లేకుండానే? నీకూ చెల్లాయికీ కూడా పట్టుకొస్తాగా..' బుగ్గ నిమురుతూ వీధిలోనికి నడిచాడు.

*　*　*　*

ఆ ఊరు మరీ అంత పెద్దది కాదు. చిన్నసైజు పట్నం లాంటి పల్లెటూరు. నాలుగు ఆయిల్ మిల్లులూ, మూడు రైసు మిల్లులూ ఉన్నాయి. అవి ఎప్పుడూ ఖాళీగా ఉండవు. రెండు సినిమా హాళ్ళతో పాటు, కావలసిన హంగులన్నీ ఉన్నాయి. ఆ చుట్టుప్రక్కల గ్రామాలన్నిటికీ అది వ్యాపార కూడలి. రెండు ప్రాథమిక పాఠశాలలూ, ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉన్నాయి. దాన్ని సెకండరీ స్థాయికి తీసుకొని వచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ఉన్న రెండు ప్రైమరీ స్కూళ్ళలోనూ, తన ఇంటికి దగ్గరలో ఉన్న స్కూల్లో రవిని జాయిన్ చేస్తే వాడి రాకపోకలకు అందుబాటులో ఉంటుంది.. కావలసినవి కొని ఆలోచించుకుంటూ ఇంటి ముఖం పట్టాడు సోమయాజులు. 'ఏఁటోయ్ యింత పొద్దుటే యీదిన బజ్జావ్?' పలకరింపుగా ప్రశ్నించారు షాహుకారు రంగారావుగారు. సోమయాజులు పని చేస్తున్నది ఆయన మిల్లులోనే. తన జీవితానికి ఆధరువు చూపిన ఆయన పట్ల వినయాన్ని ప్రకటిస్తూ 'నమస్కారం సార్..... ఏఁలేదు.... యీవాళ మా అబ్బాయిని బళ్ళో వేద్దామని...'

'మంచిదే... ఏ బళ్ళో?' ఆయన కాలుస్తున్న చుట్టను పైకి తీసి ప్రశ్నించారు.

'అదే ఆలోచిస్తున్నానండి...'


'ఆలోసనా లేదు గిలోసనా లేదు. మన పాంచజన్యం మేస్టారు గారి బళ్ళో ఏసేయ్.. ఆయనయితే పిల్లోడికి రెండచ్చరాలొత్తయ్... ఉప్పుడొచ్చిన గుంటకాయి మేట్టర్లేం జెప్తార్లే... ఏసికాలం సదువులు..' వాళ్ల మీద తనకున్న అభిప్రాయాన్ని జోడిస్తూ తుపుక్కున ఉమ్మేసి, ఆరిపోయిన చుట్టకు నిప్పంటించారు అగ్గిపుల్లతో.

'అలాగేనండి... మీరు చెప్పినట్లు అక్కడే జాయిన్ చేస్తాను.'

'ఎల్లిరా మరి..' పంచె కొంగును చేత్తో పట్టుకున్నప్పుడు, రాళ్ల ఉంగరాలు తళుక్కున మెరిశాయి దర్పంగా. 'ఇదిగో పంతులూ!తరువాతో సారి కనపడు... సిన్న పనుంది' ఆజ్ఞాపించాడు ముందుకు నడుస్తూ.

'అలాగే... అలాగేనండి..' అతివినయంగా తల ఊపుతూ ఇంటి వైపు నడిచాడు.

*　*　*　*



అమృత కవి

నేనొక పాంథుడను
నా యానాన్ని కాలం కొలువ లేదు!.
అనంతంలోకి నా ప్రయాణం
ఆరామ – విరామాలు నడుమ లేవు!!

అనాది నా పుట్టుక
తిథి నక్షత్రాదులు లేవు!
అజరామరం నా జీవితం
నిష్క్రమణ కవాటాలు లేవు!!

నిశినెఱుగను నేను
అసమాన దివ్యప్రభ నా దృష్టి!
అమృతం త్రాగిన కవిని
అఖండ విశ్వ రచన నా సృష్టి!!

–దొడ్డంకి వెంకట్రావ్

అంతర్మథనం

సమయం తొమ్మిది కావస్తోంది. మధ్యాహ్న భోజన పథకం ఎత్తి వేయటం వల్లనేమో వేసవి సెలవులు తరువాత అప్పటికి వారం రోజులయి బడి తెరచినా పిల్లలు పలుచగానే వస్తున్నారు. బడిలో కొట్టిన ప్రార్థన గంట యించుమించు జేగంటలా ఆ ఊరివాళ్లందరికి వినివస్తుంది. కాల నిర్ణయాన్ని అరనిమిషం అటూ ఇటూ కాకుండా ఖచ్చితంగా పాటించడం పాంచజన్యం మాష్టరు గారి పాలనా విధానంలో అతిముఖ్యమైన విషయం. సమితి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో, ఆయన ప్రధానోపాధ్యాయునిగా వచ్చిన తరువాత ఎంతో మార్పు వచ్చింది. అన్నిరంగాలలోనూ సమితి స్థాయిలో ఆదర్శపాఠశాలగా గుర్తింపు పొందింది. అందువల్ల ఆయన మాటంటే తోటి ఉపాధ్యాయులకే కాక ఆ గ్రామస్థు లందరికి 'వేదవాక్కు' లాంటిది. ఆయన క్రమశిక్షణ విద్యార్థులలో స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. అధికార వర్గాలు కూడా ఆయన మాటకు విలువనిస్తాయి. ఆయన సేవలకు గుర్తింపుగా యీ మధ్యనే జాతీయ అవార్డు కూడా అందుకున్నారు. హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయునిగా సర్వీసును ప్రారంభించి, స్వయం కృషితో ఎమ్. ఏ. బి. యిడి. స్థాయికి చేరుకున్నారు. ఆయన పాఠాన్ని బోధిస్తూ ఉంటే వినాలని పిల్లలంతా ఉవ్విళ్లూరుతూ ఉంటారు. సుమారు ఐదు దశాబ్దాల జీవితాన్ని రంగరించిన, ఎన్నో అనుభవాల సారాంశం ఆయన బోధనలో నేర్పుగా చోటు చేసుకుంటుంది. మొదటి పీరియడ్ పాఠం ముగించుకొని ఆఫీస్ రూములోనికి వచ్చేసరికి–

'నమస్కారం మాష్టారూ!' అంటూ సోమయాజులు కూర్చున్న వాడల్లా లేచి నిల్చొని నమస్కారం చేశాడు. 'ఆఁ... ఏఁవిటోయ్ సోమయాజులూ... ఏఁవిటిలా వచ్చావ్?' పొడుం పీల్చిన ముక్కుని కండువాతో రుద్దుకుంటూ అడిగారు.

'ఏఁ లేదు సార్.. మా అబ్బాయిని ఒకటో తరగతిలో జాయిన్ చేద్దామని తీసుకుని వచ్చాను.'

'బాబీ! మాష్టారుగారికి నమస్కారం చెయ్' అంటూ కొడుకుని పురమాయించాడు.

'నమస్తే'... రెండు చేతులూ జోడించి వినయంగా లేచి నమస్కారం చేశాడు. రవి – చేతిలో సంచి జారిపోతున్నా కూడా.

'చిరంజీవ' చేత్తో బుగ్గను చిదుముతూ దీవించారు పాంచజన్యంగారు.

"అక్షరాభ్యాసం అయిందా?"

'నెల రోజుల క్రితమే అయింది సార్!'

"ఆఁహ్... సరే కూర్చో అప్లికేషనిస్తాను. అది నింపి యిస్తే పేరు వేసేద్దాం... అయిదేళ్లు నిండాయా?" డ్రాయర్ లాగి అందులోంచి అప్లికేషన్ ఫారం ఒకటి అందిస్తూ అడిగారు.

"ఆఁ... మొన్ననే నిండాయి సార్ అయిదేళ్లూ" ఫారాన్ని అందుకుంటూ జవాబిచ్చాడు.

"సరే ... కానీ.." అంటూ రికార్డు వర్క్‌లో తల దూర్చారు పాంచజన్యంగారు. అప్లికేషన్ నింపుతూ, నాల్గవ కోలమ్ వచ్చేసరికి పెన్ను నిలిచిపోయింది. అది కులానికి సంబంధించినది. ఏది వ్రాయాలి? తన కులం పేరు రాస్తే?... చెప్పుకోటానికి బాగానే ఉంటుంది అగ్రస్థానంలో. కాని – పిల్లవాడికి తెలివితేటలున్నా భవిష్యత్తు మాత్రం సున్నా... పోనీ... అరుంధతి కులం రాస్తే?... భవిష్యత్తు బంగారుపుటంలా ఉంటుందేమో?... కాని... కాని ఇంటి పేరు ఎలా? సోమయాజులు హృదయంలో అంతర్మథనం ప్రారంభమయింది. వివిధ రకాల ఆలోచనలతో తల తిరిగి పోతోంది. సరిగ్గా ఆరేళ్ల క్రితం... తన తండ్రి పలికిన నిష్ఠురోక్తులు గుర్తుకొస్తున్నాయి.

* * * *

సుబ్బరాయ శాస్త్రిగారు శుద్ధశ్రోత్రియుడు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలకు అనువంశిక పురోహితుడు. సిద్ధాంతకర్త. పరమ నైష్ఠికుడు. అనసూయ ఆయనకు ద్వితీయ కళత్రం. వారికి చాలా కాలానికి కలిగిన ఏకైక సంతానం సోమయాజులు. బాల్యంలో తండ్రి వద్ద కొంత వేదం నేర్చినా, అది ఒంటబట్టేది కాదు. ఆ గ్రామంలోనే పదవతరగతి వరకూ చదివి పాసయ్యాడు. పై చదువులకు పట్నం పంపమని తల్లి. వద్దు.– పౌరోహిత్యం నేర్చుకుని వంశాన్ని ఉద్ధరించమని తండ్రి. వారి తగవులాటలో చివరికి శాస్త్రిగారి మాటే చెల్లుబాటయింది. అయిష్టంగానే తండ్రి వద్ద పౌరోహిత్యం నేర్చుకున్నా అతనికాపని నచ్చేది కాదు. తోటి సావాసగాళ్లతో కలసి అభ్యుదయ సంఘాన్ని, యూత్ క్లబ్‌లని ఏర్పరచేవాడు. ఆదర్శభావాలను ఒంటపట్టించుకొని ఆ గ్రామానికి కావలసిన ఎన్నో మంచి పనులు చేసేవాడు. యువకులలో వస్తున్న యీ మార్పు ఛాందసుడైన శాస్త్రిగారికి మాత్రం కలియుగ ప్రభావంలా గోచరించేది. కొన్ని కొన్ని ఆయనకు మరి నచ్చేవి కావు. అందరితోనూ కలసిపోవడాలు. కలగాపులగంగా తినడాలూ – తిరగడాలూ ఆయనకు నచ్చని పనుల్లో కొన్ని. కొద్ది రోజుల క్రితమే ఆయన గుండెలను మండించే దారుణ వార్త ఆయన చెవినబడింది. అదే అరుంధతి – సోమయాజుల ప్రణయ వార్త. అరుంధతి ఆ గ్రామ కట్టుబాట్లలో కడజాతి వారి పిల్ల. ఆమె తలిదండ్రులు యీ మధ్యనే క్రైస్తవం పుచ్చుకున్నారు. వాళ్లు మతంలోనికి చేరడానికి కారణం – సవర్ణులయిన హిందువుల నిరాదరణే! రూపంలో – గుణంలో వాళ్ల గూడానికే తలమానికం వంటిది. 'అరుంధతి అసలా కులంలో పుట్టవలసిన పిల్లేకాదు' అంటూ ఆ గ్రామస్థులందరూ అనుకునేవారు. పదవతరగతి చదువుతున్నపుడే సోమయాజులుతో ఆమెకు పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు పరిచయం – ప్రణయంగా మారింది. గ్రామీణ జీవితంలో ఏ విషయమూ ఎల్లకాలం దాపరికంగా సాగదు. ప్రళయం లాంటి ఆ వార్త మొదటిసారిగా విన్న శాస్త్రులుగారు అపరరుద్రుడైపోయారు. కళ్లతో అగ్నివర్షం కురిపించారు. నయనా – భయానా చెప్పి చూశారు. ఫలితం లేకపోయింది. త్రాడు బిగుసుకుంది. తండ్రి – కొడుకుల పంతాలు తారాపథానికి చేరుకున్నాయి. 'ఏది ఏమైనా ఆమెనే వివాహం చేసుకుంటాను' అని భీష్మించుకు కూర్చున్నాడు సోమయాజులు. ప్రాణం విసిగిన శాస్త్రిగారు కులబ్రష్టులకు నా ఇంట్లో స్థానం లేదు. పో! బ్రష్టుడా! తక్షణం బయటకు పో!' అంటూ చివరి బాణం వదిలారు. ఆలోచించకుండానే బయటకు వెళ్లబోతున్న కొడుకుని అడ్డుకోబోతున్న తల్లిని వెనుకకు లాగుతూ 'ఒరేయ్... నీ కిప్పుడు తెలియదురా మా బాధ... నీవూ ఒక తండ్రివైతే నీ బిడ్డల భవిష్యత్తు నిన్ను వెక్కిరిస్తున్నపుడు తెలుస్తుందిలే.. అనుభవించు నీ ఖర్మ...' అంటూ ప్రాణం వదిలారు. అది జరిగిన కొద్ది రోజుల్లోనే తల్లి కూడా కన్నుమూసింది. శాస్త్రిగారి మీదున్న గౌరవంతో ఉద్రేకులైన గ్రామస్థులు అరుంధతి గూడాన్ని తగులబెట్టారు. ఎదిరించిన వార్ని చిదబాదారు. ఇన్ని జరిగినా వారిద్దరిలో ఏ విధమైన మార్పూ లేదు. వ్యతిరేకత ఎక్కువవుతున్న కొద్దీ వారిలో పట్టుదల పెరిగింది. చివరికి అభ్యుదయ సంఘాల వారి ఆధ్వర్యంలో, కలెక్టరు గారి సమక్షంలో నిరాడంబరంగా వారిద్దరికి వివాహమయింది. ఎందరెందరో ఎన్నో విధాలుగా మెచ్చుకున్నారు. మీ ఆదర్శ దంపతులకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని ప్రభుత్వం తరఫున కలక్టరు హామీ యిచ్చారు. నగదు బహుమతి ప్రకటించారు. ఎందరెన్ని విధాలుగా హామీలిచ్చినా – క్రౌర్యం గూడు కట్టుకొన్న ఆ గ్రామస్థులందరూ వారి మీద కత్తి కట్టి సాధించడం మొదలు పెట్టారు. అక్కడే ఉంటూ వారి బాధలను తట్టుకోలేని పరిస్థితుల్లో ఆఊరినే విడిచి దూరంగా – చాలా

దూరంగా వెళ్ళిపోదామని బయలుదేరారు అనుకొని విధంగా షావుకారు రంగయ్యగారి చల్లని నీడ దొరికింది ఆయన మిల్లులోనే ఒక ఉద్యోగం యిచ్చి ఆదుకున్నారు కొన్ని వందల మైళ్ళ దూరంలో యిక్కడైనా ప్రశాంతంగా గడపవచ్చుని స్థిరపడిపోయారు ఇప్పటి వరకూ అంతా బాగానే జరిగిపోయింది కాని కాని ఇప్పుడిప్పుడే ఎదురౌతున్న యీ సమస్యలు, ఆ నాటి తండ్రి మాటలు వేదవాక్కుల్లా చెవిలో గింగిర్లు పెడుతున్నట్లనిపించింది

* * * *

నింపడం పూర్తయిందా? కంచుగంట లాంటి ఆయన గొంతు వినిపించేసరికి వర్తమానం గుర్తుకొచ్చింది 'ఏఁవిటాలోచిస్తున్నావ్?' కళ్ళజోడు సవరిస్తూ ప్రశ్నించాడు

అబ్బె ఏఁ లేదు సార్ తనకు తెలియకుండానే ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు ప్రక్కనే కూర్చున్న రవి, పొట్లాంలోని బిస్కట్స్ లెక్కపెడుతూ తండ్రి వైపు బిక్క మొగంతో చూశాడు

మరేఁవిటి?

ఈ రెండు కొలమ్స్ ఖచ్చితంగా నింపాలా సార్? కులం – మతం కొలమ్స్ చూపిస్తూ అడిగాడు

ఊఁ తప్పకుండా గుర్తించాలి అవి లేకపోతే అసలు జాయిన్ చేయటానికే వీల్లేదు అయినా ఆ వివరాలు రాయడానికి సంశయమెందుకూ? ఆశ్చర్యంగా అడిగాడు

నాకు తెలియకడుగుతాను చదువుకు వీటితో సంబంధం ఏమిటి సార్?

అయ్యో పిచ్చివాడా! అవి మాకు ప్రభుత్వం యిచ్చిన నిబంధనల్లో అతిముఖ్యమైనవి నీకు తెలుసా?

సమసమాజ స్థాపనే మా ధ్యేయం – అంటూన్నాయి గదా మన ప్రభుత్వాలు!

అయితే నీకు రాజకీయాలను గూర్చి పూర్తిగా తెలియదన్నమాట! చూడూ? మనది ప్రజాస్వామ్య దేశం ఎన్నో రాజకీయ పార్టీలు – వాటికి మరెన్నో సిద్ధాంతాలు ఏ పార్టీ ప్రభుత్వం ..సినా, సిద్ధాంతాల దారి సిద్ధాంతాలదే – పరిపాలన ..రి పరిపాలనదే! దానికి దీనికి పొత్తు ఏ మాత్రం కుదరదు అదెలాగంటావా? ఉదాహరణకు ఒక్కటి చెబుతాను 'మద్యపాన నిషేదం' మన జాతీయ సిద్ధాంతం కాని – అమల్లో మాత్రం వీదికో ప్రభుత్వ సారాయి దుకాణం నీవూ చూస్తున్నావు కదా! మా బడి ప్రక్కనే ఒకటి అలా సందు తిరిగితే ఆంజనేయస్వామి వారి గుడి ప్రక్కనే మరొకటి చెప్పుకుపోతూ ఉంటే ఇలాంటివెన్నో! భారతదేశ చరిత్రలో ఓ పాఠం చెప్తున్నట్లు వివరంగా చెప్పుకుపోతున్నారు ఏ విషయం చెప్పినా సోదాహరణంగా చెప్పందే ఆయనకు నచ్చదు అసలాయన పద్ధతే అంతే

దాని వల్ల ప్రభుత్వానికి ఆర్థిక లాభాలుండవచ్చు కాని కులం – మతం, వీటి వల్ల ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటి సార్!

అక్కడే ఉంది అసలైన లాభం! కులం పేరుతో – మతం పేరుతో వర్గాలుగా విభజించి, వాళ్ళకేవో రెండు మంచి మాటలు చెప్పి వెనుకబడిన వర్గాలనో, మైనారిటీ వర్గాలనో వారిని వేరుపరచి ఏదో ఉపకారం చేస్తామని ఉద్ధరిస్తామని రిజర్వేషన్ల పేరుతో వారిని బుజ్జగించి ఓట్లను గుంజుకోవటంలో రాజకీయ పార్టీలకున్న తెలివి అమోఘం! ఇది లాభం కాదని ఎవరనగలరు? కళ్ళజోడును తీసి టేబుల్ మీద ఉంచుతూ, నుదుటికి పట్టిన చెమటను రెండు చేతులతోనూ తుడుచుకున్నారు

ఇది ఒక విధంగా వర్గ విభేదానికి దారి తీస్తుంది కదా? అటువంటపుడు జాతీయ సమైక్యత ఎలా సాధ్యమవుతుందో నాకర్థం కావటం లేదు సార్!

అదా నీ సందేహం? నీకో విషయం చెప్పనా? పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం' – అని హెచ్చరిస్తూనే, 'ఉత్తేజం కోసం మా కంపెనీ సిగరెట్లనే కాల్చండి' అంటూ ప్రతి కంపెనీ ప్రచారం చేస్తున్నట్లే యిదీనూ ఇంతలో ఇంటర్వెల్ గంట కొట్టారు పిల్లలంతా బిలబిలా బయటకు పోతున్నారు పాంచజన్యం మాష్టారు వాచిని చూసుకున్నారు సమయం సరిగ్గా పదిన్నర అయింది 'అవన్నీ అలా వదిలేయ్ రాజకీయాలు మనకనవసరం అప్లికేషన్ నింపేసి త్వరగా యివ్వు చాలా పనులున్నాయి' తొందరపెట్టారు

కులం – మతం, వీటి ప్రసక్తి లేని పాఠశాలలుండవా – మాష్టారూ? సందేహిస్తూనే అమాయకంగా అడిగాడు 'ఏమో నాకు తెలిసినంత మట్టుకు ఎక్కడా లేవు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రతి పాఠశాలలోనూ యిదే పద్ధతి ఇంతకూ అవి గుర్తించటం వల్ల నీకు వచ్చే నష్టమేమిటి?' నిలదీసి మరీ అడిగినట్లనిపించింది

చెప్పక తప్పదనుకున్నాడు బిడియంగానే, తన పరిస్థితిని సూక్ష్మంగా చెప్పాడు విషయాన్ని అర్థం చేసుకున్న పాంచజన్యంగారు కొద్ది సేపు మౌనంగా ఉండిపోయారు కొద్ది క్షణాల తర్వాత నిట్టూరుస్తూ 'సోమయాజులూ! ఇలాంటి కేసులు నేను చాలా చూశాను మీలాంటి వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొనే, యీ మధ్యనే ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన విద్యాసదుస్సుల్లో మా ఉపాధ్యాయ సంఘాలన్నీ, పాఠశాల ప్రవేశ దరఖాస్తుల్లో కులం– మతాలను ఎత్తి చూపే యీ కాలమ్స్‌ను తీసివేయాలని ప్రభుత్వానికి సూచించాయి అవి ఎంత వరకు అమలుకు వస్తాయో వేచి చూడాలి! అయితే అంతవరకూ నాకు తోచిన సలహా ఏమిటంటే కుటుంబానికి పెద్దవు నీవే కాబట్టి నీకు అభ్యంతరం లేకపోతే నీ కులాన్ని – నీ మతాన్ని గుర్తిస్తే ప్రస్తుతానికి సరిపోతుంది '

'ఏమంటావ్? సరే ఓ పని చెయ్ ఇంటికి వెళ్ళి నీ భార్యతో కూడా ఒకమారు సంప్రతించు ఆమె అభిప్రాయాన్ని కూడా తీసుకోవటం ఏంతైనా మంచిది '

'అలాగే సార్ ఇంటికి వెళ్ళి పూర్తి చేసి మధ్యాహ్నం తెస్తాను సార్ ' అన్నాడు ఏమి తోచక


సరే అలాగే చేయ్ అధైర్యపడకు భవిష్యత్తులో దీనికి పరిష్కారం కుదురుతుందనే ఆశిద్దాం ' ధైర్యం చెప్పాడు

నమస్కారం సార్! '


ఆఁ నమస్తే '

'రవీ! రా మళ్ళా వద్దాం ' అంటూ బాధగా చేయి పట్టుకుని బయటకు నడిపించాడు రవికి యిదంతా ఏమి అర్థం కాదు బిక్కమొగంతో నడుస్తున్నాడు

'ఏం నాన్నాలూ బడయిపోయిందా? ' అమాయకంగా అడిగేసరికి సోమయాజులు కళ్ళల్లో నీటి పొరలు అలముకొని – గమ్యం అంధకారంగా కనిపించింది □



గెలవండి! రూ. 20,000/-ల విలువైన బహుమతులు!



కలువబాల

చందాదారులకు లక్కీడిప్: ఆగష్టు 1 నుండి నవంబరు 1 వరకు.

రు. 60లు చందా కట్టగానే అందమైన 'కలువబాల' పత్రిక నెలకి రెండుసార్లు మీ యింటికి అందుతుంది. అదిగాక మీరీ క్రింది బహుమతులు గెలుచుకోవచ్చు. "చిరుకానుక" తప్పకుండా అందరికీ వుంటుంది.

మీరేం చెయ్యాలి? చేయవలసిందల్లా "కలువబాల"కు ఏడాది "చందాదారులుగా" చేరడమే! కాకపోతే మీ 'చందా' సైకంతో పాటు యిక్కడ యిచ్చిన కూపన్ పూర్తి చేసి పంపాలి!

అంతేకాదు ఈ బహుమతి పథకంలో పాల్గొన్న చందాదారులందరికి కలువబాల నుంచి ఒక "చిరుకానుక" కాలక్రమంలో అందుతుంది.

మొదటి బహుమతి
★ ఒక కలర్ టి.వి.

రెండవ బహుమతులు
★★ రెండు బ్లాక్ అండ్ వైట్ టి.వి.ల

మూడవ బహుమతులు
★★★ మూడు "కిచెన్ మెషిన్"లు (మిక్సర్‌లు)

నాలుగవ బహుమతులు
★★★★ నాలుగు "లేడీస్ రిస్ట్ వాచీ"లు

కలువబాల
నవ వనితా పక్షపత్రిక

కలువబాల లక్కీడిప్ చందాదారులకు నిబంధనలు సూచనలు.

1 చందా పైకము రు 60లు మనియార్డరు ద్వారా గాని, డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని పంపవచ్చును

2. ఎమ్ ఒ లు పంపేవారు వారి కూపన్‌తో పాటు, ఎమ్ ఒ పంపిన తేదీ తెలుపుతూ, దాని రశీదు జతచేసి మరీ కూపన్ పంపాలి లేదా డి డి ని కూపన్‌తో జతచేయాలి

3 చందా భారత దేశంలో వున్న వారెవరైనా కట్టవచ్చును

4 చందా పైకము నేరుగా విజయవాడ, ఆంధ్రపత్రిక కార్యాలయంలో కూడా కట్టవచ్చును

5 ఎమ్ ఒ లు, డి డి లు వ్యక్తుల పేర పంపించకూడదు

6 కూపన్‌లు రిజిష్టర్డు పోస్టులో పంపరాదు లక్కీడిప్ గడువు పూర్తి అయిన తర్వాత యిందులో పాల్గొన్న చందాదారులకు చీట్లుతీసి, పైన తెలిపిన బహుమతులను ప్రకటించుతాము ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు

7 కూపన్‌మీద, మనియార్డరు కూపన్ మీదా కూడా పంపేవారి పేరు, చిరునామా స్పష్టంగా, పూర్తిగా వ్రాయాలి వారు ఇదివరకే చందాదారులైతే కూడా, వారి స్నేహితులెవరికైనా, ‌‌…లువబాల" చందాను బహుమతిగా కట్టవచ్చును డి డి లు "ఆంధ్రపత్రిక- విజయవాడ-3" పేర తీసుకొని పంపించాలి

కత్తిరించాలి



నిజమయితే ✓
కాకపోతే x
అని గుర్తు పెట్టాలి

ఆంధ్రపత్రిక బొంబాయి నుంచి వెలువడుతూ వుండేది ( )

దినపత్రిక కన్నా వారపత్రిక ముందే పుట్టింది ( )

"భారతి" సాహితీప్రియుల పక్ష పత్రిక ( )

బాలరంజని పిల్లల పత్రిక ఆంధ్రపత్రిక ప్రచురణ ( )

కలువబాల చందాదారుల 'లక్కీడిప్' చందా కట్టిన వారి పూర్తి పేరు :..............................

....

చిరునామా :..

....

....

ఎమ్ ఒ పంపిన తేదీ ....

లేదా

డి డి జత చేయడమైనది

---

8. "లక్కీడిప్" 1-11-1986 లేదా ఆ లోపల కట్టే చందాలకి మాత్రమే వర్తిస్తుంది.
కూపన్‌లు, చందాలు పంపవలసిన చిరునామా :
కలువబాల, కేరాఫ్; ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి పంపాలి.

9. ఈ పథకంలో పాల్గొనే వారికి స్థానిక ఏజెంట్ ద్వారా పత్రిక సప్లయి చేస్తాము గనుక ఏజెంట్ లేనిచోట పోస్టులో పంపిస్తాము

0. ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు, వారి బంధువులు ఈ లక్కీ డిప్‌లో పాల్గొనరాదు

అవీ ఇవీ అన్నీ

శ్రీ రావు గోపాలరావుకు 'కళాసాగర్' సన్మానం

రాజ్యసభ సభ్యులైన సుప్రసిద్ధ నటుడు శ్రీ రావు గోపాలరావును జూలై 15 న మద్రాసులోని 'రాణీ సీతై' హాలులో 'కళాసాగర్' అపూర్వంగా సత్కరించింది.

శ్రీమతి సి. హెచ్. అనసూయాదేవి ప్రార్థనతో సభ ప్రారంభంకాగా, సభాధ్యక్షులు ప్రసిద్ధ నిర్మాత, కవి శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి స్వాగతం పలికారు.

అనంతరం ప్రసిద్ధ నటులుశ్రీసత్యనారాయణ, శ్రీ మురళీ మోహన్ ప్రసంగించారు. సభాధ్యక్షులు శ్రీ ఎమ్ ఎస్ రెడ్డి శ్రీ రావు గోపాలరావు నుదుట తిలకం దిద్ది పట్టుశాలువా కప్పి జ్ఞాపికను బహూకరించి ఘనంగా సత్కరించారు చలన చిత్ర ప్రముఖులు చిరంజీవి చంద్రమోహన్ డా మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి అల్లు అరవింద్ మున్నగువారు శ్రీ రావు గోపాలరావును పూలమాలలతో సత్కరించారు


ఆ తర్వాత ప్రజ్వల పబ్లికేషన్స్ వారి సుప్రసిద్ధ రచయిత డా లత ఆత్మకథ ఇదే నా జీవితం ను శ్రీ రావు గోపాలరావు ఆవిష్కరించారు


ఆ సందర్భంగా ప్రముఖ రచయిత్రి శ్రీమతి కె రామలక్ష్మి వర్తమాన రచయిత్రి శ్రీమతి జలంధరా చంద్రమోహన్ ప్రజ్వల పబ్లికేషన్స్ అధినేత శ్రీ ఎ హెచ్ మదన్‌మోహన్ డా లతను అభినందించారు

అనంతరం సన్మానితులు శ్రీ రావు గోపాలరావు తమకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలిపారు

శ్రీ ఎ హెచ్ మదన్ మోహన్ వందన సమర్పణానంతరం డ్రామా (ఎడ్యుకేటివ్) స్టడీ సర్కిల్ మద్రాసువారు సంక్షిప్త రామాయణం ను రసవత్తరంగా ప్రదర్శించారు (ఎ వి)

సన్మానితులు శ్రీ రావు గోపాలరావుకి జ్ఞాపికను అందచేస్తున్న కళాసాగర (మద్రాసు) అధ్యక్షుడు శ్రీ ఎం ఎస్ రెడ్డి





ప్రముఖ రచయితలు శ్రీ మందా వెంకటరమణారావు శ్రీ శే మంధా లలితగార్ల మూడవ కుమార్తె చి సౌ భారతికి, బెల్గాం వాస్తవ్యులు శ్రీ ఎం బి కన్‌బర్గి గారి కుమారుడు చి సుదీర్‌కి మే 29న బెంగుళూరులో వైభవంగా వివాహం జరిగింది ఇది కులాంతర, భాషాంతర వివాహం వధువు బ్రాహ్మణ, వరుడు దేవాంగ కులాలకి చెందినవారు వీరు తెలుగువారైతే వారు కన్నడిగులు, ఇద్దరూ శాకాహారులు

చిన్న నవలలు రాసే వారికి మనవి!

భారతిలో వేసేందుకు చిన్న నవలలు పంపవలిసిందిగా రచయిత్రులనీ రచయితలనీ కోరుతున్నాము!

ఒక్కొక నవలా సుమారు 50 అర ఠావు కాగితాలు ఉండవచ్చు!

ఒక అర ఠావు పేజి ఇంచు మించు 20 × 30 సెంటీ మీటర్లు ఉంటుంది!

సంపాదకుడు

భారతి
ఆంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగరం
విజయవాడ - 520 003

జిల్లెళ్ళమూడిలో అమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ప్రభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి *8-4-1987* అమ్మ జన్మదినోత్సవం నాడు అనసూయేశ్వరాలయంలో అమ్మ విగ్రహం ప్రతిష్ఠించుటకు నిర్ణయమయినది.

అమ్మ విగ్రహ నిర్మాణమునకు ప్రతిష్ఠానమునకు జిల్లెళ్ళమూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ఆఫీసులో ప్రత్యేకంగా ఎకౌంటు తెరువబడినది.

విరాళములు పంపదలచినవారు చెక్కులు, డ్రాఫ్టులు "అమ్మ విగ్రహ ప్రతిష్ఠాన నిధి" అని వ్రాసి,

కార్యదర్శి,
శ్రీ విశ్వజననీ పరిషత్,
జిల్లెళ్ళమూడి-522 114కి పంపగలరు.

జిల్లెళ్ళమూడి,
31 7 86.

— శ్రీ విశ్వజననీ పరిషత్.

హైదరాబాద్ నోట్‌బుక్

డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తికి సన్మానం:–

భాషా శాస్త్రంలో అంతర్జాతీయ ఖ్యాతి నార్జించి తెలుగుజాతి కిరీటంలో మరొక తురాయి పెట్టిన ఉస్మానియా విశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు, ప్రొఫెసర్ డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన సందర్భంగా, ఆయనను జంట నగరాలలోని పలు సాహిత్య, సాంస్కృతిక సంస్థలు జులై 22న ప్రెస్ క్లబ్బులోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఘనంగా సన్మానించాయి. (డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తిని హైదరాబాద్ నోట్‌బుక్ ఇది వరకే పరిచయం చేసింది.) సన్మాన సంఘాల అధ్యక్షులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అమంచెర్ల గంగాధరరావు స్వాగతం చెబుతూ, డాక్టర్ కృష్ణమూర్తి ప్రతిభావిశేషాలను, పరిపాలన దక్షతను వివరించారు. అధ్యక్షత వహించిన రాష్ట్ర లోక అయుక్త శ్రీ ఆవులసాంబశివరావు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలరుగా తమ అనుభవాలు వివరించి, వైస్ చాన్సలర్ పదవి పూల పాన్పు కాదని, అంపశయ్య వంటిదని, కనుక డాక్టర్ కృష్ణమూర్తి మెలకువతో, అసిధారావ్రతంగా పదవి నిర్వహించ వలసి వుంటుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ నాయని కృష్ణకుమారి ప్రసంగిస్తూ, డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి తమకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో రెండు సంవత్సరాలు సీనియరని, పిదప తమకు ఉపాధ్యాయులుగా వచ్చారని, తనకు తెలిసినదంతా విద్యార్థులకు చెప్పాలనే తపనతో నోట్సు కట్ట వ్రాసుకొని వచ్చి చెప్పే వారని, ఆ సమయంలోనే ఆయనకు వివాహం కావడం వల్ల విద్యార్థులంతా అన్నయ్య పెళ్లి అనే పేర వివాహ శుభా కాంక్షల పత్రం బహూకరించారని అన్నారు. ఆనాటి తపన, దీక్ష, జిజ్ఞాసా నిరంతరం పెరుగుతూ ఆయనను నేడు ఇంత వాడిని చేసిందని ఆమె ప్రశంసించారు. కేంద్ర ఇంగ్లీషు, విదేశ భాషల అధ్యయన సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. కె. వర్మ ప్రసంగిస్తూ, డాక్టర్ కృష్ణమూర్తి పైకి అప్రధృష్యులుగా కనిపించినా, అభిగమ్యులని, నారికేళ పాకం వంటి వారని అన్నారు. కేంద్ర హిందీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి. ఆర్. జగన్నాథన్ ప్రసంగిస్తూ భాషా శాస్త్రంలో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన భారతీయ విద్వాంసులు ఇద్దరు ముగ్గురిలో డాక్టర్ కృష్ణమూర్తి ఒక్కరని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. కె. కుమార్ ప్రసంగిస్తూ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాలుగా డీన్‌గా, భాషా శాస్త్రాచార్యుడుగా డాక్టర్ కృష్ణమూర్తి సమర్థతను వివరిస్తూ, ఆయనను డాక్టర్ సునీతికుమార్ చటర్జీతో పోల్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖామంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు ప్రసంగిస్తూ, "మనదేశంలో వందకు పైగా విశ్వ విద్యాలయాలున్నాయి. రాష్ట్రంలో దాదాపు పది విశ్వ విద్యాలయాలున్నాయి. హైదరాబాదు విశ్వవిద్యాలయం అన్ని విశ్వ విద్యాలయాలలాగే కాక విశిష్టతను సంపాదించాలి. కొత్త పనులు సాధించాలి. తెలుగు విద్వాంసులు నేడు చాల విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్లు అవుతున్నారు. ఇది చాల సంతోషకర మయిన విషయం. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ దక్షిణాది రాష్ట్రాలకు అందు బాటులో లేదు. కనుక దాని శాఖ ఒకటి హైదరాబాదులో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూంది. డాక్టర్ కృష్ణమూర్తి ఆ శాఖ హైదరాబాదులో నెలకొల్పేట్టు ప్రయత్నించాలి. కేంద్రంలో శ్రీ పి. వి. నరసింహారావు పలుకుబడి గల మంత్రి వర్యులు. ఆయన తోడ్పాటుతో యు. జి. సి. శాఖ నెలకొనేట్టు చూడాలి. తెలుగు అధికార భాష అయింది. వివిధ శాఖల వ్యవహారానికి తగిన టెర్మినాలజీ లేదు. కనుక పరిపాలన కార్యక్రమం కుంటుపడుతున్నది. డాక్టర్ కృష్ణమూర్తి తెలుగులో టెర్మినాలజీ నిర్మాణానికి ప్రయత్నించాలి. మనం సి. ఆర్. రెడ్డి, రాధాకృష్ణన్ వంటి కొందరు వైస్ ఛాన్సలర్లనే జ్ఞాపకం పెట్టుకున్నాము. డాక్టర్ కృష్ణమూర్తి అలాటి వారు కావాలి"– అని, మరికొన్ని సూచనలు చేశారు. పి. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. ఎ. పద్మనాభరావు సన్మాన పత్రం చదువగా, దానిని డాక్టర్ కృష్ణమూర్తికి విద్యాశాఖామంత్రి అందజేశారు. వివిధ సంస్థలు డాక్టర్ కృష్ణమూర్తిని పూలదండలతో ముంచెత్తాయి. ఆ సంస్థలలో కొన్ని ఇవి:– ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్ మెంట్ స్టడీస్, ప్రైవేటు అనుబంధకళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం, పొట్టి శ్రీరాములు స్మారక సమితి, యువభారతి, విశ్వసాహితి, మయూర కల్చరల్ అసోసియేషన్, రేలంగి ఆర్ట్స్ అకాడెమి, శ్రీనివాస సాహితీ సమితి, ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య పరిషద్, రసమయి, జయస్వాల్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయమ్, వంశీ ఆర్ట్స్ థియేటర్, నవ్య సాహితి, కిన్నెర ఆర్ట్స్, ఆంధ్రప్రదేశ్ మ్యాజిక్ అకాడెమి, ఆంధ్రరచయితల సంఘం, స్వామి వివేకానంద ఎడుకేషనల్ సొసైటీ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, సెంట్రల్ హిందీ ఇన్‌స్టిట్యూట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ శాఖ, ఆల్‌ఇండియా ఉర్దూ ఎడుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, ప్రగతి అసోసియేషన్, అభినందన మున్నగు సంస్థలు. ప్రాకృత అకాడెమి పక్షాన తిరుమల రామచంద్ర డాక్టర్ కృష్ణమూర్తిని అభినందించారు. డాక్టర్ కృష్ణమూర్తి కృతజ్ఞత తెలుపుతూ, తన ఉన్నతికి కారకులైన తన తలితండ్రులను, ఆచార్య జోగిసోమయాజి, శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, డాక్టర్ డి. ఎస్. రెడ్డి మున్నగు వారిని, తమ విదేశ గురువులను గౌరవంతో స్మరించారు. "నన్ను హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా నియమించి నట్టు నేను అమెరికాలో వుండగా నాకు వార్త అందింది. నా విదేశ మిత్రులు వైస్ చాన్సలర్ పదవి ఏమిగొప్ప, పని చేయడానికి అవకాశం వుండదు. ఒప్పుకోవద్దు అన్నారు. వారికి – అక్కడివారందరికి ప్రొఫెసర్ పదవి చాల గొప్ప. కాని, భారతీయమిత్రులు తప్పక అంగీకరించండి అన్నారు. నేను ఒప్పుకున్నాను. నేను భగవద్గీతలోని కొన్ని సిద్ధాంతాలను, భారతంలోని కొన్ని సూక్తులను నమ్మినవాడిని. ఉద్ధరేదాత్మా నాత్మానం అంటాడు గీతలో కృష్ణుడు. మన ఉన్నతికి మనమే ప్రయత్నించాలి. మన ఉన్నతికైనా, పతనానికైనా మనమే కారణం. కృష్ణుడు ఆ వాక్యాన్ని ఆధ్యాత్మికంగా చెప్పినా, లౌకికంగాను ఎంతో ఉపకరిస్తున్నది. అట్లే యథాగ్నిః పవనోద్ధూతః అంటాడు వ్యాసుడు. ప్రతిభ ఉన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. దానికి ఎన్నో తోడుపడాలి– అగ్నికి గాలితోడయినట్టు. అప్పుడే అది బాగా జ్వలిస్తుంది. పరిసరాలు దోహదం చేయాలి". అన్నారు. తనను అభినందించిన సంఘాలకు, అభినందించిన వ్యక్తులకు ఆయన కృతజ్ఞత తెలిపారు. ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్ మెంట్ స్టడీస్ డైరెక్టర్ శ్రీ టి. సూర్య నారాయణరావు కృతజ్ఞతతో సన్మానసభ సమాప్తమైంది.

ఉపశ్రుతి:–


మన చిన్నతనంలో నటులు, గాయకులు, కవులు వన్స్‌మోర్ అని ప్రేక్షకులో, శ్రోతలో అడిగితే గాని మరొకసారి మళ్ళీ పాట పాడేవాళ్ళు కాదు, కవిత చదివే వాళ్ళుకాదు. ఇప్పుడు కవులు, నటులు అడక్కుండానే చదువుతారే. ఎందుకూ?– అనడిగారు నా మిత్రులొకరు. వాళ్లకు శ్రోతలపై, ప్రేక్షకుల తెలివి తేటలపైన నమ్మకం లేక కాబోలునండీ!– అన్నారు పక్కన వున్నవారు అంటే?– అన్నారు మళ్లీ ఆయన. అంటే, మీరు సారస్యం గ్రహించారో లేదో అని పరీక్షిస్తున్నారన్న మాట– అని వివరించారు ఆ పెద్దమనిషి.

–తిరుమల రామచంద్ర

*Printed and Published for Nageswara Rao Estates Private Ltd.,
by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3,
Editor: S. Radhakrishna; Phones :- Business : 61247, 61248, Editorial: 75667*

గ్లూకోన్-డి సూపర్‌హీరో.





అలుపు తెచ్చే వేసవి రోజున మీ అబ్బాయికి కావలసింది గ్లూకోన్–డి: గ్లూకోజు, విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్లు గల తక్షణ శక్తినిచ్చే పానీయం.

గ్లూకోన్–డిని పళ్లరసం, పాలు, టీ, కాఫీ, లేదా నీళ్లలో కలిపారంటే కుటుంబం మొత్తానికి ఒక ఉల్లాస పానీయంగా తయారై పోతుంది. 100, 200, 500 గ్రాముల ప్యాకులలో లభిస్తుంది. గ్లాక్సో వారి గ్లూకోన్–డి.

గ్లూకోన్-డి Ⓣ

సూపర్‌హీరో అమితంగా ఇష్టపడే శక్తినిచ్చే పానీయం.

GLL-2389

టెక్నాలజీలో అత్యున్నత శిఖరాల నధిరోహిస్తూ...



తోషిబా
డిజియానా

207 R3E
రిమోట్ కంట్రోల్ మోడల్



ఎలక్ట్రానిక్ యుగాన్ని సృష్టించి
మౌంట్‌ఫ్యూజీ శిఖరాన్ని అధిష్టించిన
జపాన్‌వారి వినూత్న అధునాతన తోషిబా
టెక్నాలజీ అపూర్వసృష్టి డిజియానా టి.వి.
డిజియానా 207 R3E కార్డ్‌లెస్
రిమోట్ కంట్రోల్ మిమ్ములను
సమ్మోహితం చేస్తుంది. ఒక్క
బటన్ నొక్కితే చాలు ప్రపంచాన్ని మీ కళ్ల
ముందుంచుతుంది. బొమ్మలో సజీవ
స్పష్టత శబ్దంలో సహజ విశిష్టత
కలబోసుకున్నది డిజియానా టి.వి.

మీ కంటికి ఎటువంటి హాని, అలసట,
ఆటంకం - కలిగించని స్క్రీన్ ఉంది. దీని
సున్నితమూ, సుందరమూ అయిన రూపం
మీ ఇంటికి, కంటికి హుందాగా కొత్త
వెలుగు లిచ్చే దీపం. మీ ఇంటికి
తరిగిపోని టీవి. డిజియానా టి.వి.
ఈ రోజే మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని
చేసే డిజియానా వినోద
ప్రపంచంలో అడుగుపెట్టి
చూడండి!

on/ai/86